
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

రాజమహేంద్రవరం : fb.com/vaartha

PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM

5-11-2022 శనివారం సంపుటి : 28 సంచిక : 275, పేజీలు : 10+4 వెల : 6.50



జీతాలివ్వలేదని రష్యా సైనికుల తిరుగుబాటు 5లో

పదమూడున్నరేళ్ల తర్వాత ఇస్రో రిశాట్-2 ఉపగ్రహం


# రైతు ప్రయోజనాలే లక్ష్యం


శుక్రవారం గుమ్మళ్లదొడ్డిలో బయో ఇథనాల్ యూనిట్‌కు శంకుస్థాపన చేస్తున్న సీఎం జగన్, తదితరులు

## ఇథనాల్ ప్లాంటుతో రైతులకు ఆర్థిక లబ్ధి

## రూ.270 కోట్లతో మహీంద్రా గ్రూప్ ఇథనాల్ ప్లాంట్‌కు శంకుస్థాపన

## 500మందికి ఉపాధి అవకాశాలు: సీఎం జగన్

**రాజమహేంద్రవరం, నవంబరు 4 ప్రభాతవార్త బ్యూరో:** ప్రతికూల వాతావరణ పరిస్థితుల వల్ల వర్షాలకు తడిచిన పంటలతో నష్టపోతున్న రైతులకు సరైన ధర అందించాలన్న లక్ష్యంతో రాష్ట్రంలో ఇథనాల్ ప్లాంట్ ఏర్పాటు జరుగుతోందని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. వాతావరణ పరిస్థితుల కారణంగా బియ్యం విరిగిపోయినా, చెడిపోయినా కూడా రైతు నష్టపోకుండా చూడడమే ప్రభుత్వ అంతిమ ధ్యేయమన్నారు. తూర్పుగోదావరి జిల్లాలోని గోకవరం మండలం గుమ్మళ్లదొడ్డి వద్ద రూ.270 కోట్లతో టెక్ మహీంద్ర గ్రూప్‌కు చెందిన అసాగో ఇండస్ట్రీస్ ఏర్పాటు చేస్తున్న బయో ఇథనాల్ యూనిట్ నిర్మాణ పనులకు ముఖ్యమంత్రి జగన్ శుక్రకవారం శంకుస్థాపన చేశారు. భూమి పూజ అనంతరం టెక్ మహీంద్ర సీఈవో సీపీ గుర్నానీతో కలిసి బహిరంగ సభలో ముఖ్యమంత్రి మాట్లాడారు. దేవుడి దయతో రైతులు, పర్యావరణ సమతుల్యత సాధించే ఓ మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. రూ.270 కోట్లతో టెక్ మహీంద్ర గ్రూపు ఇథనాల్ ప్లాంట్‌తో రైతులు, నిరుద్యోగులకు లబ్ధి చేకూరుతుందని, రెండు లక్షల లీటర్ల సామర్థ్యంతో ఏర్పాటయ్యే ఈ ఫ్లాంట్‌లో బ్రోకెన్‌రైస్‌తో ఇథనాల్ తయారీచేస్తారన్నారు. పాడైపోయిన అహార ధాన్యాలు, నూకలు, వ్యవసాయ ఉత్పత్తుల అవశేషాలు విని యోగించి ఇథనాల్‌ను తయారు చేయడంతో రైతులకు ఆర్థికంగా ప్రయోజనం చేకూరుతుందని సీఎం స్పష్టం చేశారు. ఇథనాల్‌తోపాటు పశువుల దాణా, చేపలమేతకు ఉపయోగపడే ప్రొటీన్ ఫీడ్‌ను బై ప్రొడక్ట్స్ కింద ఉత్పత్తి చేస్తారని తెలిపారు. దీంతో వర్షాల కారణంగా రంగు మారిన ధాన్యానికి కూడా మంచి ధర లభిస్తుందని సీఎం జగన్ తెలిపారు.

**రూ.50కోట్లతో ఏలేరు కుడికాలువ నిర్మాణంకు నిధులు:** స్థానిక ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు విజ్ఞప్తి మేరకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఏలేరు కుడి కాలువ నిర్మాణం కోసం రూ. 50 కోట్లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. ఏలేరు కుడికాలువ పనులతో 15 వేలఎకరాల ఆయకట్టుకు నీళ్లంది రైతులకు మంచి జరుగుతుందన్నారు.

**రోజుకు 200 కిలో లీటర్లు ఇథనాల్ ఉత్పత్తి:** రాజమహేంద్రవరానికి సమీపంలోని ఏపీఐఐసీ ఇండస్ట్రియల్ పార్క్‌లోని 20 ఎకరాల్లో ఏర్పాటుచేస్తున్న గ్రీన్ ఫీల్డ్ ప్లాంట్ ద్వారా రోజుకు 200 కిలోలీటర్లు బయో ఇథనాల్ ఉత్పత్తి జరుగుతుందని సీఎం జగన్ వివరించారు. ఈ యూనిట్ ద్వారా ప్రత్యక్షంగా పరోక్షంగా 500 మందికి ఉపాధి లభించనుందని, ఈ ఫ్లాంట్‌ను జీరో లిక్విడ్ డిశ్చార్జ్ పద్ధతిలో కట్టడం వల్ల కాలుష్యానికి కూడా అవకాశాలు చాలా తక్కువ ఉంటుందన్నారు. దేశంలో ముడిచమురు దిగుమతుల బిల్లును తగ్గించుకోవడంతోపాటు హరితఇంధన వినియోగాన్ని పెంచడం ద్వారా కర్బన ఉ ≫2



# అమరావతి పిటిషన్లపై విచారణ 14కు వాయిదా

**విజయవాడ,నవంబరు4,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతిని కొనసాగించే విషయంపై దాఖలైన పిటిషన్లపై సుప్రీం కోర్టు శుక్రవారం విచారణ జరిగింది. రాష్ట్ర ప్రభుత ్వం, రైతులు తరపున వాదనలు విన్న సుప్రీం కోర్టు ధర్మాసనం విచారణను ఈ నెల 14వ తేదికి వాయిదా వేసింది. ఏపీ హైకోర్టు అమరావతి రాజధానిపై ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ ఏపీ ప్రభుత్వం సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. రైతులు సుప్రీం కోర్టులో కెవియట్ పిటిషన్‌ను వేసారు. నేడు ధర్మాసనం కార్యకలపాలు ముగియనుండంతో పిటిషన్లపై విచారణ చేపట్టే విషయాన్ని రైతుల తరపు న్యాయవాదులు ప్రస్తావించారు. అయితే ఈ పిటిషన్లు పరిశీలించకుండా, కేసు వివరాలు తెలుసుకోకుండా విచారణచేపట్టలేమని జస్టిస్ కేఎం జోసెప్, జస్టిస్ హృషీకేష్‌రాయ్‌లు ధర్మాసనం పేర్కొంది. తమ వద్దకు వచ్చిన పిటిషన్లు పరిశీలించిన తరువాతే వాదనలు వింటామని అప్పటి వరకు వేచి ఉండాలని ధర్మాసనం సూచించింది. ఈ పిటిషన్‌పై అత్యవసరంగా విచారణ చేపట్టాల్సిన అవసరం ఉందని, వాయిదా వేయకుండా కొనసాగించాలని ప్రభుత్వం తరపు న్యాయవాది కోరారు. ఈ కేసులో ఉన్న అత్యవసరంఏమిటో చెప్పాలని రాష్ట్ర ప్రభుత్వ న్యాయవాదిని ధర్మాసనం ప్రశ్నించింది. ఈ కేసులో హైకోర్టు తీర్పును అమలు చేయడం లేదని, ప్రభుత్వంపై ఉల్లంఘన పిటిషన్ దాఖలు చేసారని న్యాయస్థానానికి వివరించారు. ఈ వ్యవహారంలో రాష్ట్రహైకోర్టు మార్చిలోతీర్పును ఇస్తే సెప్టెంబరులో సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసారని రైతుల తరపు న్యాయవాదులు ధర్మాసనం దృష్టికి తీసుకుని వెళ్ళారు. తమకు కొంత సమయం ఇస్తే పిటిషనులపై అధ ్యయనం చేస్తామని తదుపరి విచారణను ఈ నెల 7వ తేదిన చేపడతామని జస్టిస్ కేఎం జోసెప్, జస్టిస్ హృషీకేష్‌రాయ్ తెలిపారు. ఈ క్రమంలో తమకు వారం రోజులు సమయం ఇవ్వాలని రైతుల తరుపున సీనియర్ న్యాయవాది ఫాలీ నారీమన్ ధర్మాసనాన్ని కోరారు. అంత సమయం కాకుండా 7వతేదీననే విచారణ జరపాలని ప్రభుత్వం తరపు న్యాయవాది ధర్మాసనాన్ని కోరారు. ఇరు పక్షాల వాదనలు విన్న ధర్మాసనం కేసు విచారణను ఈ నెల 14వ తేదీకి వాయిదా వేసారు.

# జగనన్న కాలనీల్లో ఇళ్లకు ఉచిత విద్యుత్

## ఇంటింటికి మంచినీటి కుళాయి

## అన్నిచోట్ల మురుగునీటి పారుదల వ్యవస్థ: సీఎం జగన్



**విజయవాడ,నవంబరు 4,ప్రభాతవార్త ప్రతినిధి:** జగనన్న కాలనీల్లో ప్రతి ఇంటికి ఉచిత విద్యుత్తు అంది స్తున్నట్లు ఏపీ సీఎం జగన్ స్పష్టం చేసారు. ఈ విషయంలో అధికారులు అత్యంత శ్రద్ధ పెట్టాలన్నారు. ఇంటింటికి మంచి నీటి కుళాయిలు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర సమాచార. పౌరసంబంధాల శాఖ అందించిన సమాచారాన్ని అనుసరించి నిర్దేశిత వ్యవధిలోనే జగనన్న కాలనీల మొదటి విడుతలో 15లక్షలకుపైగా ఇళ్ళను లబ్దిదారులకు అప్పగించాలని సీఎం జగన్ అధికారులకు ఆదేశించారు. కాలనీల్లో నివాశితులకు మౌలిక సదుపాయాల కల్పనతో పాటుగా రోడ్లు.డ్రైనేజీ వ్యవస్థ.వీధి లైట్ల వ్యవస్థ తక్షణ ప్రతిపాదికన అందుబాటులోకి రాఇవాలన్నారు. మనం అనుకున్నట్లుగానే ఇళ్ళను నిర్మిస్తున్న ఆవాశిత ప్రాంతాలైన జగనన్న కాలనీలను ఊళ్ళు మాదిరిగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఇళ్ళ నిర్మాణానికి సంబంధించి తొలి విడుతగా 8900 లేఅవుట్లుల్లో 11.26 లక్షల ఇళ్ళ నిర్మాణాలకు మొత్తం 17,005 వైఎస్సాఆర్ జగనన్న కాలనీల్లో రూ.4,128కోట్లు వ్యయంతో మంచినీరు, రూ.22,587కోట్ల వ్యయంతో సిమెంటు రోడ్లు, కాలనీ సైజును బట్టి భూగర్భమురుగునీటి సదుపాయం కల్పిసా_మన్నారు. రూ.4,986కోట్లు వ్యయంతో అండర్ గ్రౌండ్ విద్యుత్తు సౌకర్యం కల్పిస్తామన్న మన కార్యచరణ ప్రణాళికకు అనుగుణంగా పనులు సత్వరం జరగాలన్నారు..రూ.627కోట్ల వ్యయంతో ఇంటర్నెట్ సదుపాయం కల్పిస్తామన్నారు. ఇతర సదుపాయాల కోసం రూ.567కోట్లు వ్యయం చేస్తామనా న్నరు. ఇంటి స్థలం విలువ ప్రాంతాన్ని బట్టి సగటున కనీసం రూ.రెండులక్షలనుండి రూ.7లక్షలుదాకా ఉంటుందన్నారు. ఇంటినిర్మాణం విలువ రూ.1,80,000, ఇంటి మౌలిక వసతుల విలువ రూ.1,50,00 ప్రతి అక్కచెల్లెమ్మకు కనీస లబ్ది చేకూరుతుందన్నారు. జగనన్న కాలనీల్లో ప్రత్యేక విద్యుత్ లైన్ల ఏర్పాటుకు రూ.6,475.41 కోట్లు ఖర్చు కానుందని అంచనా వేశారు. 500 ఇళ్లకన్నా ఎక్కువ ప్లాట్లు ఉంటే లే అవుట్లలో మినమా పెద్దగా విద్యుత్ పోల్స్ అవసరం ఉండదు. భూగర్భ విద్యుత్ వ్యవస్థ వల్ల ప్రకృతి వైపరీత్యాల సమయాల్లోను అంతరాయాలు చోటు చేసుకునే అవకాశం ఉండదని ఉన్నతాధికారులు తెలిపారు. తక్కువ ఇళ్లు ఉండే లే అవుట్లలో మాత్రం విద్యుత్ లైన్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కోర్టు వివాదాల్లో ఉన్నవి, వ్యక్తిగతంగా ఇంటి స్థలం ఉన్నవారిని మినహాయిస్తే ఇప్పటివరకు 17,005 లేఅవుట్లకు సంబంధించి 17,77,263ఇళ్ల విద్యుదీకరణపై అధికారులు దృష్టి పెట్టారు. 17,92,225ఇళ్లకు సంబంధించి 14,734 లే అవుట్ల పరిధిలో విద్యుదీకరణకు సమగ్ర నివేదికలు ≫2

# చంద్రబాబు కాన్వాయ్‌పై దాడి

## చీఫ్ సెక్యూరిటీ అధికారి తలకు గాయాలు

## నందిగామలో చంద్రబాబు రోడ్డు షోలో ఘటన

## రౌడీయిజానికి, బెదిరింపులకు భయపడేది లేదన్న చంద్రబాబు

## ఘటనకు బాధ్యుల అంతు చూస్తానని హెచ్చరిక



నందిగామలో చంద్రబాబు రోడ్ షో, (ఇన్‌సెట్)గుర్తు తెలియని వ్యక్తి రాయి విసరడంతో గాయపడిన భద్రతాధికారి

**నందిగామ(విజయవాడ),నవంబరు4,ప్రభాతవార్తప్రతినిధి:** బాదుడే, బాదుడు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఎన్టీఆర్ జిల్లా నందిగామ వచ్చిన టీడీపీ అధినేత, విపక్షనేత నారా చంద్రబాబు కాన్వాయ్‌పై గుర్తు తెలియని వ్యక్తి రాయి విసిరాడు. చంద్రబాబుకు గురిచూసి వేసినట్లుగా చెప్పబడుతున్న రాయి అదుపు తప్పి చీఫ్ సెక్యూరిటీ అధికారి మధుకు తలకు తగిలింది. రాయి ఎటునుంచి వచ్చింది ఎవ్వరు స్పష్టంగా చెప్పలేని పరిస్థితి జడ్ ప్లస్ కేటగిరి భద్రత ఉన్న చంద్రబాబుపై కాన్వాయ్‌పై ఈ దాడి జరగడంతో అప్రమత్తమైన సెక్యూరిటీ సిబ ్బంది చంద్రబాబుకు అడ్డుగా నిలిచారు. మధు తలకు తగిలిన గాయంతో రక్త స్రావమవుతుండటంతో వెంటనే అక్కడ వున్న వైద్యసహాయక సిబ్బంది ఆయనకు వైద్యచికిత్సను అందించారు. చంద్రబాబుపై రాయి విసిరారని తెలియడంతో టీడీపీ కార్యకర్తలు తీవ్ర ఆవేశంతో ఊగిపోయారు. క్షణాల్లో ఆప్రాంతాల్లో ఉద్రిక్తత చోటు చేసుకుంది. టీడీపీ కార్యకర్తలు ప్రభుత్వం, సీఎం జగన్‌కు, పోలీసులకు, స్థానిక వైకాంగ్రెస్ నాయకులకు వ్యతిరేకంగా నినాదాలు చేసారు. నందిగామలో బాదుడే, బాదుడు కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన చంద్రబాబుకు స్థానిక రైతుపేట సెంటరులో భారీగా తరలివచ్చిన టీడీపీ శ్రేణులు స్వాగతం పలికారు. అక్కడ నుంచి చంద్రబాబు, విజయవాడ ఎంపీ కేశినేని నానితో కలిసి, ప్రత్యేక వాహనంపై రోడ్ షో ప్రారంభించారు. చంద్రబాబుకు టీడీపీ కార్యకర్తలు ఈ దారిలో ఉన్న ఎత్తయిన కట్టడాలపై నుంచి పూలవర్షం కురిపించారు. చంద్రబాబు వాహనాన్ని అనుసరించి కార్యకర్తలు భారీగా తోసుకుని వచ్చారు. పోలీసులు వారిని అదుపు చేసేందుకు ఇరువైపుల రోప్‌లు పట్టుకుని ముందుకు సాగారు, ఈ దశలో కాన్వాయ్ నడుస్తున్న దారిలో కరెంటు సరఫరాను నిలిపివేసారు. కార్యకర్తలు సెల్‌ఫోను లైటు ్లపోకస్ చేసారు. పోలీసులతో టీడీపీ కార్యకర్తలు వాగ్వాదానికి దిగారు. విద్యుత్తు సరఫరా తిరిగి రావడంతో గొడవ సద్దుమణిగిందనుకుంటున్న నేపథ్యంలో కాన్వాయ్‌పై రాయి విసిరిన ఘటన చోటు చేసుకుంది. సెక్యూరిటీ అధికారి మధు గాయం తగిలిన విషయం తెలుసుకున్న చం ద్రబాబు కేశినేని నాని వద్ద మైక్ తీసుకుని తీవ్ర స్వరంతో రాయి విసిరిన బాధ్యుడి అంతుచూస్తానని హెచ్చరించారు. భద్రతా చర్యల విషయంలో పోలీసుల అలసత్వాన్ని ఆయన తీవ్రంగా ఆక్షేపించారు, రౌడీయిజాని, బెదిరింపులకు భయపడేది లేదన్నారు. పులివెందుల రాజకీయాలు ఇక్కడ చేయవద్దని జగన్‌కు విజ్ఞప్తి చేస్తున్నానన్నారు. జగన్‌ను నమ్ముకుంటే మీ పిల్లలకు భవిష్యత్తు ఉండదన్నారు, యువతకు మంచి భవిష్యత్తును ఇచ్చేది తమ పార్టీనే అన్నారు. జగన్ అరాచకాలకు కాలం చెల్లిందన్నారు. తమ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. జగన్ పాలనలో నిత్యావసర వస్తువులు బాగా పెరిగాయన్నారు. మద్యం, ఇసుక మాఫియాలను ప్రభుత్వమే ప్రోత్సహిస్తుందన్నారు. పేదవారికి తిండి పెట్టే అన్న క్యాంటీన్‌లను మూసివేసిన ఘనత జగన్‌దన్నారు. సాగునీటి మోటార్లుకు మీటర్లు అంటే రైతుల మెడలకు ఉరి తాళ్ళువేయడ మేన్నారు. విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలను ప్రభుత్వ నిర్వీర్యం చేసిందన్నారు. రాష్ట్రాన్ని అన్ని విధాలుగా భ్రష్టు పట్టించిందన్నారు. టీడీపీ నేతలపై దాడులు చేస్తూ, అవినీతి అక్రమాలను ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెడుతున్నారన్నారు. ఈ ప్రభుత్వాన్ని వచ్చే ఎన్నికల్లో ఇంటికి సాగనం పడంటూ చంద్రబాబు పిలుపు నిచ్చారు. రైతుభరోసా ≫2

# భోగాపురం ఎయిర్‌పోర్టు నిర్మాణానికి లైన్ క్లియర్

## హైకోర్టు స్టే ఎత్తివేత, పిటిషన్లు కొట్టివేత

**విజయవాడ,నవంబరు4,ప్రభాతవార్తప్రతినిధి:** భోగాపురం ఎయిర్‌పోర్టు నిర్మాణానికి లన్ క్లియర్ అయింది. గతంలో ఎయిర్‌పోర్టు నిర్మాణంపై ఏపీ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. ఎయిర్‌పోర్టు నోటిఫికేషన్ చెల్లదంటూ రైతులు గతంలో హైకోర్టును ఆశ్రయించారు. తమకు తగిన నష్ట పరిహారం ఇవ్వలేదని పిటిషన్‌లో ఆరోపించారు. దాంతో హైకోర్టు విమానాశ్రయం నిర్మాణ పనులను నిలిపివేస్తూ మధ్యంతర ఉత్తర్వులుఇచ్చింది. ఈ పరిణామాల నడుమ రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించింది. ఈ క్రమంలో పలువురు రైతులు తమ కేసు ఉపసంహరించుకున్నారు. మిగిలిన రైతుల పిటిషన్‌ను ఏపీ హైకోర్టు కొట్టివేసింది. దీంతో భోగాపురం విమానాశ్రయం నిర్మాణానికి ఇప్పటివరకు న్యాయస్థానం పరంగా ఉన్న చిక్కులు తొలిగిపోయాయి. భోగాపురం ఎయిర్‌పోర్టు నిర్మాణం కోసం ఇప్పటికే జీఎంఆర్‌తో ఒప్పందం కుదిరింది. హైకోర్టు తీర్పుతో పనులు ప్రారంభానికి అడ్డంకులు తొలిగిపోవడంతోను, హైకోర్టు స్టేను ఎత్తివేయడంతో ఎయిర్‌పోర్టు పనులు త్వరలో ప్రారంభం అయ్యే అవకాశాలు మెరుగయ్యాయి.

# జగన్ సర్కార్ త్వరలోనే కూలిపోతుంది..

## -జనసేన అధినేత పవన్



**విజయవాడ,నవంబరు4,ప్రభాతవార్త ప్రతినిధి:** పేదల ఇళ్లను నిర్దాక్షిణ్యంగా కూల్చివేతలతో పరిపాలన ప్రారంభించిన సీఎం జగన్ ప్రభుత్వం త్వరలో కూలిపోతుందని జనసేన అధినేత పవన్ కల్యాణ్ శుక్రవారం విడుదల చేసిన ప్రకటనల్లో హెచ్చరించారు. గుంటూరుజిల్లా తాడేపల్లి మండలం ఇప్పటం గ్రామంలో రోడ్ల విస్తరణ పేరుతో పేదల ఇళ్ళు కూల్చివేయడంపై పవన్ కల్యాణ్ తీవ్ర అసహనం వ్యక్తం చేసారు. జనసేన ఆవిర్భావ సభకు స్థలం ఇచ్చినందుక గ్రామస్తులపై ప్రభుత్వ కక్షకట్టిందని అభియోగించారు. తమకు ఓటు వేయని వారు శత్రువులన్నట్లుగా ప్రభుత్వం వ్యవహారిస్తోందన్నారు. వైకాంగ్రెస్ పార్టీకి ఓట్లేసిరన 49,95 శాతం మందికి మాత్రమే పాలకులమన్నట్లుగా ప్రభుత్వం తీరుందన్నారు, ఇప్పటంలో ఇప్పటికే 70 అడుగుల రోడ్డు ఉందన్నారు. ఆర్టీసీ బస్సులు కూడా రాని గ్రామంలో 120అడుగులమేర రోడ్లు వేస్తామని స్థానిక శాసనసభ్యుడు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. కూల్చివేత నోటీసులపై గ్రామస్తులు ఇప్పటికే కోర్టుకు వెళ్ళారన్నారు. విషయం న్యాయస్థానం పరిధిలో ఉన్నా అధికారులు ఇళ్ళ కూల్చివేత పనులు చేపట్టారన్నారు. ఉదయం నుంచి పోలీసుబలగాల సాయంతో జేసీబీలతో ఇళ్ళను కూల్చి వేస్తున్నారని అభియోగించారు. అక్కడ ≫2



# ప్రధాని, సీఎం పర్యటనపై సమీక్ష

**విశాఖపట్నం, నవంబరు 4, ప్రభాతవార్త:** నగరంలో ఈ నెల 11, 12 తేదీల్లో ప్రధాని నరేంద్రమోదీ, ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పర్యటన, బహిరంగ సభ ఏర్పాట్లపై పార్టీ నాయకులతో వైఎస్సార్‌సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు వి.విజయసాయిరెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ నెల 12న ఏయూ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో జరగనున్న ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి సభను విజయవంతం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై విజయసాయిరెడ్డి దిశానిర్దేశం చేశారు. శుక్రవారం మద్దిలపాలెంలోని వైఎస్సార్‌సీపీ నగర కార్యాలయంలో జరిగిన సమీక్షా సమావేశంలో ఎంపీ విజయసాయిరెడ్డితో పాటు ఉమ్మడి విశాఖ జిల్లా ప్రాంతీయ ≫2

# వాతావరణ సమాచార సేకరణకై 'బెలూన్ ఫ్లైట్లు'

## 1959 నుంచి నిర్వహిస్తున్న హైదరాబాద్ సంస్థ

## నవంబర్-ఏప్రిల్ మధ్య పలు బెలూన్ల ప్రయోగం

## 21-26 తేదీల మధ్య తొలి బెలూన్ విడుదల

**సచివాలయం, నవంబరు 4 ప్రభాతవార్త:** వాతావరణ సమాచారం సేకరణకై కేంద్ర ప్రభుత్వ ఆటమిక్ ఎనర్జీశాఖ మరియు ఇండియన్ స్పేస్ రీసెర్చి ఆర్గనైజేషన్, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో టాటా ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చి ఆధ్వర్యంలో నవంబర్ నెల నుంచి వచ్చే ఏడాది ఏప్రిల్ నెలాఖరు మధ్య బెలూన్ ఫ్లైట్స్ కార్య క్రమాన్ని నిర్వహిస్తున్నట్లు హైదరాబాదు టాటా ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చి ఇనిస్టిట్యూట్ సైనిటిస్ట్ బి.సునీల్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. 1959వ సంవత్సరంనుండి ఈ సంస్థ హైదరాబాదు నుండి బెలూన్ ఫ్లైట్లను విడుదల చేసే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఈ నెల 21-26 తేదీల మధ్య 800 కిలోల బరువు కలిగిన టెలిస్కోఫ్‌తో కూడిన మొదటి బెలూన్ అంతరిక్షంలోకి పంపండం జరుగుతుందన్నారు. 50 నుండి 85 మీటర్ల వ్యాసంతో కూడిన ఒక్కొక్క బెలూన్ పాలిధిన్‌తో కూడిన ఫ్లాస్టిక్ ఫిలిమ్‌తో తయారు చేయబడి హైడ్రోజన్ వాయువుతో నింపబడి రాత్రి 8 గంటల నుండి ఉ.6.30 గం.ల మధ్య సమయంలో ఈ బెలూన్ ఫ్లైట్లను ప్రయోగించడం జరుగుతుందన్నారు. టిఐఎఫ్ఆర్ సైనిటి పరిశోదనల నిమిత_ం చేపట్టే ఈ బెలూన్ ఫ్లైట్ల ప్రయోగంలో కొన్ని సైంటిఫిక్ పరికరాలను భూ ఉపరితలం నుండి 30 నుండి 42 కిలో మీటర్ల ఎత్తు వరకూ తీసుకువెళ్లిన తర్వాత అక్కడ నుండి విడుదల చేస్తాయని, అలా విడుదలైన సాంకేతిక పరికరాలు పారాచూట్ల ద్వారా హైదరాబాదుకు 200 నుండి 350 కి.లో మీటర్ల పరిధిలో భూమిపైకి వస్తాయన్నారు. ఈ బెలూన్ల గమనం ముఖ్యంగా విశాఖపట్నం-హైదరాబాదు- షోలాపూర్ లైన్‌లోని ఆంధ్రప్రదేశ్, ఉత్తరకర్ణాటక, మహారాష్ట్ర, తెలంగాణా రాష్ట్రాల పరిధిలో ఉంటుందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఈ బెలూన్లు వదిలిన పేలోడ్ ప్రభావం ప్రధానంగా శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు, కర్నూలు, వైయస్సార్ కడప, అనంతపురం జిల్లాల్లో ఉంటుందని సైనిటిస్ట్ ఇన్చార్జి సునీల్ కుమార్ తెలిపారు. ఈ పారాచూట్ ఆయా ప్రాంతాల్లో దిగినపుడువాటి ఆగమన సమాచారాన్ని స్థానిక పోలీస్‌స్టేషన్‌కు లేదాపోస్టాఫీస్ లేదా గ్రామపరిపాలనాధికారులకుగాని జిల్లా అధికారయంత్రాంగాలకు గాని ప్రజలు తెలియజేయా ≫2

# బస్సు కారు ఢీ: 11 మంది మృతి

5లో



కార్యకర్తల కుటుంబాలకు బీమా చెక్కులు అందజేస్తున్న నాదెండ్ల మనోహార్

## స్పందించే హృదయం లేని వారు అధికారంలో ఉండే అర్హత లేదు

### జనసేన పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహార్

**కాకినాడ, నవంబరు 4,ప్రభాతవార్త బ్యూరో:** ప్రజల సమస్యల పట్ల స్పందించే హృదయం లేని వ్యక్తులు అధికారంలో కొనసాగే అర్హత లేదని జనసేన పార్టీ పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహార్ వ్యాఖ్యానించారు. కాకినాడ జిల్లా పర్యటనలో భాగంగా ఇటీవల మృతి చెందిన జనసేన క్రియాశీలక కార్యకర్తల కుటుంబ సభ్యులకు ప్రమాద బీమా చెక్కులు కాకినాడ హెలికాన్ టైమ్స్ క్లబ్‌లో అందించారు. కార్యకర్తలు కత్తిపూడి గ్రామం జీలకర్ర శ్రీను తరఫున జీలకర్ర స్వామి, అమలాపురం నియోజకవర్గం పిల్లా శ్రీనివాస్ తరఫున పిల్లా రాజామణిలకు ఒక్కొక్కరికి రూ.5లక్షలు, ప్రమాదంలో గాయాలపాలైన అనపర్తికి చెందిన దొల్లకి వీరబాబు, దేగల సాయిబాబు, గంధం వీర వెంకటరమణ, మోటుపల్లి రామారావు, కొక్కిరి మెట్ల సాయి మనోజ్‌లకు రూ.50 వేలు చొప్పున నాదెండ్ల మనోహార్ చెక్కులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలను ఆదుకునే కార్యక్రమంలో భాగంగా ప్రమాద బీమా ఒక్కొక్కరికి రూ.5లక్షల రూపాయల బీమా చెక్కులు అందించామన్నారు. సీఎం కార్యాలయం ప్రజా సమస్యలపై స్పందించడం లేదన్నారు. వైద్య చికిత్సలు కొరకు సామాన్యులు సీఎం ను ఆశ్రయించడం సర్వ సాధారణమని, సీఎంవో కార్యాలయం మహిళ పట్ల ఏమాత్రం పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహించారన్నారు. సీఎం స్పందిస్తారని ఆశించి భంగపాటు చెంది మహిళ ఆత్మహత్య యత్నం చేశారన్నారు. ఇది గమనించి పవన్ కళ్యాణ్ జనవాణి కార్యక్రమం ప్రారంభిస్తే అడుగడుగునా అవరోధాలు సృష్టించారన్నారు. సమస్యలు పట్ల స్పందించని ప్రభుత్వం ఎందుకు అని ప్రశ్నించారు. జనవాణి ద్వారా బాధితులకు పవన్ అందించి ఆదుకుంటున్నారన్నారు. ఈనెల 12, 13, 14 తేదీల్లో రాష్ట్ర వ్యాప్తంగా జగనన్న కాలనీల్లో లోపాలు, అక్రమాలు, అవినీతి బయటపెట్టేందుకు సందర్శించి సోషల్ ఆడిట్ చేస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు కందుల దుర్గేష్, పంతం నానాజీ, ముత్తా శశిధర్, పితాని బాలకృష్ణ, శెట్టిబత్తుల రాజ బాబు, తుమ్మల బాబు, జనసేన కార్యకర్తలు, వీరమహిళలు పాల్గొన్నారు.

# రైతు ప్రయోజనాలే లక్ష్యం

ద్వారాలను తగ్గించాలని కేంద్రం ఉత్తర్వులు జారీ చేసిందని గుర్తు చేశారు. ప్రస్తుతం లీటరు పెట్రోల్ 8.41 శాతం ఇథనాల్ మిశ్రమం ఉంటుందని, కోటి లీటర్ల ఇథనాల్‌ను వినియోగించడం ద్వారా ౦20 వేల టన్నుల కర్బన ఉద్గారాలు తగ్గుతున్నట్లు పలు పరిశీలనల్లో వెల్లడైన కారణంతో ఇథనాల్ ఉత్పత్తి రంగంలో ఒక్కసారిగా కేంద్ర ప్రభుత్వం భారీ లక్ష్యాలను నిర్దేశించినట్లు తెలిపారు. దీంతో అనేక సంస్థలు ఈ రంగంలో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ముందుకొస్తున్నట్లు ముఖ్య మంత్రి జగన్ వివరించారు.

**ఒక్క ఫోన్ కాల్ దూరంలో అందుబాటులో ఉంటాం:** ఆదేశించగా పారిశ్రామిక అనుమతులు మంజూరు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని, అసాగో పరిశ్రమ 6 నెల కాలంలోనే అనుమతుల నుంచి భూమి పూజ వరకు చేరుకుందని సీఎం జగన్ తెలిపారు. రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు మంచి వాతావరణం, అవకాశాలు ఉన్నాయని, అసాగో సీఈవో గుర్నానీకు విజ్ఞప్తి చేస్తూ ప్రతీ అంశంలో తాము మీకు తోడుగా ఉంటామని, ఏ రకమైన ఇబ్బందులు వచ్చినా కేవలం ఒక్క ఫోన్ కాల్ దూరంలోనే ఉంటామన్న విషయాన్ని మనసులో ఉంచుకోవాలని సూచించారు.

**హరిత ఇంధన రంగంలో ఏపీ అగ్రగామి: సీఈవో గుర్నానీ:** పరిశ్రమలకు భూ కేటాయింపుల నుంచి అన్ని అనుమతుల విషయంలోనూ త్వరితగతిన మంజూరు చేయడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపించదని అస్సాగో ఇండస్ట్రీస్ మేనేజింగ్ డైరెక్టర్ ఆశీష్ గుర్నానీ అన్నారు. ఈ పెట్టుబడుల ద్వారా హరిత పునరుత్పాదక ఇంధన రంగంలో ఆంధ్రప్రదేశ్ అగ్రగామిగా నిలుస్తుందన్నారు. భవిష్యత్తులో ప్రత్యామ్నాయ ఇంధన కేంద్రంగా ఏపీ నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్లాంట్‌లో స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని సీఈవో ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు గుడివాడ అమర్ నాథ్, తానేటి వనిత, దాడిశెట్టి రాజా, చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, ఎంపీలు మార్గాని భరత్‌రామ్, వంగా గీత, చింతా అనురాధ, స్థానిక ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు, ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి, జిల్లా కలెక్టర్ మాధవీలత, ఎస్పీ సుధీర్‌కుమార్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# చంద్రబాబు కాన్వాయ్‌పై దాడి

కేంద్రాల పేరుతో ప్రభుత్వం రైతులను మోసగిస్తుందన్నారు. విద్యారంగంలోను ప్రభుత్వం అసమర్ధ విధానాలు పాటిస్తుందన్నారు. అధికార పార్టీ నేతలు దోచుకుని, దాచుకోవడానికి ప్రాధాన్యతను ఇస్తున్నారన్నారు. జగన్ ప్రభుత్వం సాగిస్తున్న అరాచకాలన్నింటికి తగిన రీతిలో తమ ప్రభు త్వం అధికారంలోకి వచ్చిన తరువాత బదులిస్తోందన్నారు. నంది గామలో ప్రజా ప్రతినిధులు చేస్తున్న అరాచకాలు అందరికి తెలుసు నన్నారు, జగన్‌ను నమ్ముకుంటే అంతా శూన్యమేనన్నారు. జగన్‌ను అనుసరిస్తే యువత చెడిపోతుందన్నారు, యువతకు మంచి భవిష్య త్తును ఇచ్చేది తెలుగుదేశం పార్టీ మాత్రమేనన్నారు, రోడ్‌షోలో పోలీ సులు చంద్ర బాబు వాహనానికి ముందు, వెనుకా పెద్ద ఎత్తున రోప్ పార్టీలు ఏర్పాటు చేసారు. చంద్రబా బుతో పాటుగాకాన్వాయ్‌లో మాజీ మంత్రి దేవినేని ఉమా, మాజీ ఎంఎల్‌ఏ తంగిరాల సౌమ్య ఉన్నారు. చంద్ర బాబు రోడ్‌షోకు ముందు తన వాహనం పూట్‌ప్లేట్‌పై నిలబడి ప్రజలకు అభివాదం చేసారు. ఒక కార్యకర్తకు చెందిన పసిపాపను ఎత్తుకుని ముద్దాడారు. సార్వత్రిక ఎన్నికల తరువాత చంద్రబాబు నందిగామకు రావడంతో అభిమానులు కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. ఆయనకు కంచికచర్ల మండలం పరిటాల నుంచి కార్యకర్తలు భారీగా మోటారు సైకిళ్లపై వెళ్లి స్వాగతం పలికారు. అక్కడ నుంచి కంచికచర్ల, కీసర, ఐతవరం, అంబారుపేటల మీదుగా 65వ జాతీయ రహదారిపై నందిగామ శివారులకు వచ్చిన ఆయనను కార్యకర్తలు ఘన స్వాగతం పలికి పట్టణంలోకి తీసుకుని వచ్చారు. రోడ్‌షో ముగింపు సందర్భంగా స్థానిక గాంధీసెంటర్‌లో జరిగిన సభలో చంద్రబాబు మాట్లాడారు. పార్టీ అజేయమైన శక్తిగా రూపొందుతున్నదని దళిత్ కార్యకర్తలంతా సంఘటితంగా పనిచేయాలన్నారు. చంద్రబాబు రాకతో ఒకప్పుడు టీడీపీకి కంచుకోటగా ఉన్న నందిగామలోని ఆ పార్టీ క్యాడర్‌లో జోష్ నెలకొంది.

## తెలంగాణ టిడిపి అధ్యక్షుడిగా కాసాని జ్ఞానేశ్వర్ నియామకం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధిహైదరాబాద్,నవంబరు 4:** తెలుగుదేశం పార్టీ తెలంగాణ శాఖ అధ్యక్షుడిగా సీనియర్ నేత కాసాని జ్ఞానేశ్వర్ నియమితులయ్యారు. ఈ మేరకు టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు శుక్రవారం కీలక ప్రకటన చేశారు. ప్రస్తుతం తెలంగాణ టిడిపి అధ్యక్షుడిగా కొనసాగుతున్న బక్కని నర్సింహులును టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శిగా నియమించిన చంద్రబాబు ఆయనకు పార్టీ అత్యున్నత నిర్ణాయక విభాగం పొలిట్‌బ్యూరో స్థానం కల్పించారు. తెలుగునేల ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న సమయంలో టిడిపిలోనే కొనసాగిన కాసాని రంగారెడ్డి జిల్లా పరిషత్ ఛైర్మన్‌గా కొనసాగారు. తర్వాత ఆయన ఎమ్మెల్సీగా కొనసాగారు.

# ప్రధాని, సిఎం పర్యటనపై సమీక్ష

సమన్వయకర్త వైవీ సుబ్బారెడ్డి, ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు, ఎంపీ మాధవి, మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు, ఎమ్మెల్యేలు భాగ్యలక్ష్మీ, అదీప్‌రాజ్, శెట్టి పాల్గుణ, తిప్పల నాగిరెడ్డి, ఎమ్మెల్సీలు వరుదు కళ్యాణి, వంశీకృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# జగన్ సర్కార్ త్వరలోనే కూలిపోతుంది..

ఆందోళనకు దిగిన జనసైనికులు, వీర మహిళలను పోలీసులు అరెస్ట్ చేయడం దుర్మార్గమన్నారు. ఇప్పటం వాసుల పోరా టానికి జనసేన అండగా నిలబడుతుందన్నారు. రెండు రోజుల కితం నాదెండ్ల మనోహార్ ఇప్పటం వెళ్ళినప్పుడు గ్రామంలో విద్యుత్తు సరఫరాను నిలిపివేసిన ప్రభుత్వం తన కుసంస్కారాన్ని ప్రదర్శించిందన్నారు, జగన్ ప్రభుత్వం కూలిపోయే రోజు ఎంతో దూరం లేదన్నారు.

**SINGAM KUIL ORANGE FRIDAY**
DrawDate on:04/11/22

| DAY - SINGAM SERIES Dr No:159 | DAY - KUIL SERIES Dr No:159 |
|---|---|
| 1st Prize Rs.100000/- 746176 | 1st Prize Rs.100000/- 938964 |
| 2nd Prize Rs.7000/- 50229 | 2nd Prize Rs.7000/- 28818 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 15180 22472 39827 49617 52626 | 08470 18308 22826 31428 42015 |
| 64704 74079 80147 80596 80829 | 65687 66455 78420 82313 94658 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0053 0287 0418 3754 5534 6604 6698 | 0022 1013 1748 4434 5201 5293 6671 |
| 8346 8539 9978 | 7197 9151 9442 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0305 2427 2836 4870 5595 6751 8257 | 0490 4423 5169 6619 7091 7629 8035 |
| 8765 9088 9485 | 8429 9261 9584 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0125 1186 2883 4680 5614 8117 9340 | 0042 1466 2802 3675 5055 7073 8922 |
| 0211 1276 2966 4728 5763 8175 9355 | 0060 1589 2897 3777 5061 7152 9071 |
| 0300 1387 3088 4778 5873 8218 9559 | 0076 1641 3013 3884 5077 7213 9178 |
| 0347 1413 3300 4786 5893 8294 9647 | 0083 1678 3084 3973 5106 7220 9391 |
| 0350 1457 3388 5050 6305 8441 9664 | 0293 1983 3147 3994 5131 7318 9448 |
| 0496 1776 3426 5075 6569 8586 9728 | 0326 2001 3193 4096 5436 7565 9475 |
| 0539 2042 3446 5133 6731 8606 9733 | 0431 2253 3304 4134 5648 7822 9634 |
| 0542 2192 3495 5249 6750 8679 9878 | 0725 2353 3329 4203 5742 8022 9663 |
| 0600 2265 3517 5262 7201 8699 9925 | 0731 2417 3515 4301 5996 8033 9687 |
| 0669 2705 3554 5280 7206 8755 9984 | 0774 2449 3523 4556 6097 8217 9981 |
| 0699 2726 3782 5357 7221 9036 | 0828 2568 3542 4647 6366 8231 |
| 1080 2769 4025 5401 7242 9092 | 1055 2690 3546 4689 6670 8264 |
| 1114 2770 4204 5556 7518 9167 | 1068 2772 3562 4794 6803 8469 |
| 1137 2806 4365 5562 7684 9256 | 1087 2795 3589 4803 6837 8533 |
| 1170 2878 4416 5596 7723 9286 | 1107 2796 3628 4967 6909 8642 |

**ROSA DEER GOLD FRIDAY**
DrawDate on:04/11/22

| DAY - ROSA SERIES Dr No:159 | DAY - DEER SERIES Dr No:159 |
|---|---|
| 1st Prize Rs.100000/- 582198 | 1st Prize Rs.100000/- 879652 |
| 2nd Prize Rs.7000/- 07564 | 2nd Prize Rs.7000/- 06157 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 11958 12791 15601 32234 39315 | 04129 18033 31996 36581 40984 |
| 56327 57537 61454 67800 88584 | 51215 52916 55592 59478 99894 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0318 3126 3954 5426 5476 5660 6143 | 0027 0036 2158 2793 3615 6943 7554 |
| 7793 8507 9587 | 7608 8805 9157 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1120 3365 3440 4776 5364 7460 7829 | 3479 4185 5410 5944 6025 6753 8390 |
| 8045 8185 9194 | 8631 9276 9366 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0025 0841 2687 3817 5953 7409 9191 | 0007 1203 2399 4200 5638 8024 8846 |
| 0055 0915 2740 3948 6194 7626 9249 | 0061 1218 2533 4228 5659 8101 8963 |
| 0131 1002 2784 3971 6721 8165 9262 | 0212 1297 2641 4462 5990 8196 9033 |
| 0177 1060 2807 3988 6761 8236 9287 | 0213 1526 2784 4520 6253 8255 9050 |
| 0189 1195 2836 4052 6765 8321 9476 | 0319 1571 2952 4728 6510 8423 9127 |
| 0215 1198 2875 4100 6862 8457 9663 | 0363 1681 3019 4879 6633 8430 9212 |
| 0216 1256 3218 4191 6889 8592 9674 | 0415 1691 3052 4922 6773 8488 9233 |
| 0359 1366 3282 4217 6935 8619 9743 | 0503 1740 3217 5189 6876 8538 9458 |
| 0565 1510 3315 4303 6936 8627 9903 | 0523 1913 3411 5242 6910 8561 9566 |
| 0645 1657 3353 4310 6952 8751 9970 | 0614 1961 3590 5292 6924 8620 9791 |
| 0746 1711 3394 4898 6997 8786 | 0655 2017 3595 5329 6994 8647 |
| 0748 1757 3568 5462 7075 8840 | 0821 2164 3909 5431 7031 8652 |
| 0774 2124 3628 5780 7155 8869 | 0868 2182 3935 5477 7424 8762 |
| 0801 2356 3741 5789 7182 9073 | 1071 2186 4066 5568 7431 8772 |
| 0811 2499 3809 5931 7291 9112 | 1073 2320 4158 5571 7473 8796 |

**THANGAM VAIRAM CHARM FRIDAY**
DrawDate on:04/11/22

| DAY - THANGAM SERIES Dr No:159 | DAY - VAIRAM SERIES Dr No:18 |
|---|---|
| 1st Prize Rs.100000/- 151327 | 1st Prize Rs.50000/- 697583 |
| 2nd Prize Rs.7000/- 19131 | 2nd Prize Rs.7000/- 12969 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 06614 14155 17856 21945 25425 | 17217 27724 32105 38362 50297 |
| 41188 56759 82816 90691 92509 | 53566 58911 62458 68752 98275 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0971 2269 3898 4825 5477 6228 6566 | 0131 0620 1102 3013 4182 4679 4781 |
| 6845 7030 9797 | 4972 6246 8941 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0024 2790 2956 4395 5364 6499 6540 | 0004 1166 1676 2623 2953 5784 6692 |
| 7422 8231 9872 | 6910 7412 8160 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0011 1439 2876 4603 6089 7697 9309 | 0176 1563 2837 4149 5958 7835 9296 |
| 0043 1445 2978 4618 6168 7719 9349 | 0311 1590 2857 4160 5975 8041 9504 |
| 0100 1456 2999 4651 6468 7809 9361 | 0455 1621 3153 4195 6009 8049 9685 |
| 0109 1502 3293 4745 6485 7951 9425 | 0527 1632 3192 4224 6412 8252 9722 |
| 0254 1532 3324 5001 6501 7972 9589 | 0693 1674 3208 4429 6498 8272 9802 |
| 0449 1624 3356 5087 6808 8010 9654 | 0975 1879 3340 4558 6530 8541 9899 |
| 0494 1631 3508 5336 6947 8058 9682 | 0990 1970 3397 4635 6664 8557 9921 |
| 0676 1672 3748 5526 6981 8147 9701 | 0994 2034 3503 4667 6684 8643 9950 |
| 0752 1906 3769 5624 7007 8346 9704 | 1142 2145 3678 4683 6741 8813 9975 |
| 0949 1966 3804 5629 7311 8434 9811 | 1198 2202 3836 4921 6842 8874 9985 |
| 1041 2187 3985 5678 7396 8614 | 1206 2353 3970 5186 6957 9107 |
| 1108 2268 4007 5760 7399 8703 | 1260 2522 3997 5268 7084 9146 |
| 1149 2293 4052 5898 7412 8991 | 1383 2547 4001 5652 7144 9161 |
| 1332 2533 4277 6004 7440 9012 | 1390 2636 4049 5675 7297 9202 |
| 1436 2852 4484 6075 7594 9197 | 1530 2833 4097 5722 7630 9228 |

**NALLANERAM MANI CHARM FRIDAY**
DrawDate on:04/11/22

| DAY - NALLANERAM SERIES Dr No:159 | DAY - MANI SERIES Dr No:18 |
|---|---|
| 1st Prize Rs.50000/- 587922 | 1st Prize Rs.50000/- 788673 |
| 2nd Prize Rs.7000/- 44467 | 2nd Prize Rs.7000/- 37304 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 06197 15187 39476 47199 58119 | 03304 34306 39496 44522 47013 |
| 68694 76863 77569 88066 91803 | 47707 64699 69337 82447 89487 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0316 1208 1440 1848 2636 4474 5765 | 1175 2090 2105 2141 2969 4246 5817 |
| 8473 9467 9855 | 8835 8940 9469 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0456 1064 2823 3060 5565 6382 7482 | 0871 2742 3644 3971 5178 5505 6165 |
| 7651 7998 8675 | 6992 9060 9739 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0218 1392 3030 4871 6041 7208 8671 | 0020 1675 3101 4782 5984 7481 9407 |
| 0387 1451 3092 4956 6073 7423 8807 | 0098 1704 3130 4975 5998 7499 9472 |
| 0457 1694 3195 5000 6107 7442 8930 | 0271 1707 3255 5125 6104 7779 9513 |
| 0493 1771 3682 5024 6114 7515 9205 | 0315 1750 3290 5190 6216 8199 9599 |
| 0523 1794 3786 5078 6260 7660 9328 | 0700 1771 3312 5281 6256 8203 9604 |
| 0530 1906 3872 5259 6297 7677 9441 | 0725 1966 3321 5336 6293 8246 9696 |
| 0661 2176 4013 5285 6451 7718 9690 | 0759 2052 3332 5346 6297 8543 9757 |
| 0915 2233 4054 5351 6484 7825 9716 | 0768 2189 3391 5415 6512 8552 9792 |
| 1012 2234 4089 5414 6508 7940 9915 | 0850 2471 3564 5499 6836 8678 9827 |
| 1020 2273 4103 5612 6643 8003 9984 | 0897 2605 3786 5584 6841 8763 9859 |
| 1069 2328 4234 5644 6672 8011 | 0955 2895 3856 5689 7045 8796 |
| 1071 2540 4327 5675 6701 8063 | 1035 2937 3964 5723 7117 8800 |
| 1105 2614 4376 5715 6824 8064 | 1131 2968 3977 5768 7149 8866 |
| 1297 2658 4518 5821 7017 8069 | 1159 3021 4284 5832 7271 9203 |
| 1300 2955 4712 5917 7147 8552 | 1546 3092 4348 5927 7385 9297 |

**KUMARAN VISHNU STORM FRIDAY**
DrawDate on:04/11/22

| DAY - KUMARAN SERIES Dr No:159 | DAY - VISHNU SERIES Dr No:159 |
|---|---|
| 1st Prize Rs.50000/- 333852 | 1st Prize Rs.50000/- 642342 |
| 2nd Prize Rs.7000/- 54241 | 2nd Prize Rs.7000/- 72694 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 03998 05955 24773 37320 65059 | 09016 24919 30325 34892 63987 |
| 66187 82489 83540 86410 87356 | 86886 87183 91639 94262 96303 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0222 1032 3846 5900 5971 6816 7042 | 0083 1871 2197 2351 2984 3392 3685 |
| 7303 7912 8517 | 7021 9116 9995 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0437 0970 1250 3295 5005 5132 5834 | 0861 1422 3649 4074 4248 5638 6163 |
| 6544 9019 9129 | 7264 7996 9076 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0087 1720 2710 4858 6478 7312 8509 | 0193 1013 2665 4649 6530 7853 9214 |
| 0292 1829 2918 5058 6545 7548 8642 | 0208 1076 2698 4821 6603 7881 9373 |
| 0548 1848 2922 5100 6704 7550 8812 | 0217 1243 3231 5160 6648 8091 9546 |
| 0566 1887 3236 5174 6729 7684 8918 | 0304 1301 3234 5212 6674 8094 9588 |
| 0728 1900 3331 5408 6737 7893 9023 | 0308 1671 3395 5241 6750 8323 9676 |
| 0953 1939 3412 5439 6749 7909 9084 | 0477 1730 3444 5607 6813 8486 9878 |
| 0979 1942 3635 5536 6756 7982 9411 | 0515 1843 3739 5842 6823 8732 9885 |
| 1209 1970 3768 5701 6986 8015 9743 | 0557 2019 3746 5854 6928 8758 9902 |
| 1247 2051 3872 5722 7055 8034 9827 | 0778 2115 4010 5864 7052 8761 9945 |
| 1265 2104 4023 5754 7119 8133 9878 | 0787 2163 4055 5903 7138 8976 9969 |
| 1319 2377 4071 5773 7142 8252 | 0852 2469 4076 6265 7292 9017 |
| 1416 2444 4605 5788 7175 8405 | 0922 2490 4197 6302 7362 9030 |
| 1552 2591 4687 5881 7234 8411 | 0936 2568 4305 6405 7427 9040 |
| 1703 2664 4728 6419 7255 8438 | 0986 2592 4475 6509 7577 9081 |
| 1711 2709 4783 6437 7278 8493 | 0989 2651 4548 6517 7747 9147 |

**SWARNALAXMI LION DIAMOND FRIDAY**
DrawDate on:04/11/22

| SWARNALAXMI SERIES Dr No:159 | DAY - LION SERIES Dr No:18 |
|---|---|
| 1st Prize Rs.50000/- 351232 | 1st Prize Rs.50000/- 237693 |
| 2nd Prize Rs.7000/- 27347 | 2nd Prize Rs.7000/- 61994 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 16735 27608 38459 49228 51309 | 15450 15983 26673 37560 48137 |
| 62118 62918 73801 84434 95560 | 59472 61270 72579 83437 94647 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0599 1894 3483 4293 5042 5242 6072 | 0059 0609 0863 3384 3423 5410 7798 |
| 8606 8794 9559 | 8539 8950 9657 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1540 2470 2479 2628 4444 4661 5610 | 1323 1343 2493 4912 5170 5862 6873 |
| 7003 9006 9474 | 7710 8281 8677 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0011 1414 2930 4067 5402 7208 9156 | 0185 1287 2303 3861 5056 6510 8685 |
| 0036 1527 3096 4197 5426 7210 9384 | 0191 1397 2322 4064 5085 6558 8801 |
| 0163 1617 3106 4202 5597 7663 9416 | 0193 1684 2399 4212 5106 6624 8946 |
| 0175 1744 3286 4244 5812 7723 9580 | 0269 1691 2421 4231 5194 6680 9049 |
| 0294 1788 3384 4345 6017 7817 9630 | 0278 1723 2445 4289 5223 6922 9214 |
| 0310 1936 3452 4365 6080 8155 9715 | 0296 1744 2489 4379 5334 6987 9265 |
| 0468 2051 3569 4436 6237 8171 9763 | 0370 1848 2979 4462 5361 7580 9268 |
| 0569 2126 3705 4437 6276 8293 9815 | 0425 2007 3027 4485 5451 7591 9382 |
| 0634 2165 3724 4492 6299 8400 9834 | 0661 2039 3035 4546 5656 7629 9497 |
| 0833 2217 3764 4505 6319 8458 9883 | 0671 2047 3184 4608 5660 7633 9597 |
| 0847 2231 3785 4787 6584 8481 | 0761 2111 3200 4741 5690 8001 |
| 1094 2245 3853 4871 6699 8716 | 0833 2145 3340 4793 5691 8197 |
| 1111 2711 3865 5041 6725 8762 | 0843 2157 3467 4859 5728 8399 |
| 1204 2742 3917 5102 6770 8943 | 0905 2245 3539 4970 5930 8411 |
| 1302 2911 3997 5339 7183 9033 | 0996 2269 3785 5047 6108 8626 |



శుక్రవారం న్యూఢిల్లీలో 'గంగా ఉత్సవ్' కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

# జగనన్న కాలనీల్లో ఇళ్లకు ఉచిత విద్యుత్

(డిఐఆర్) రూపొందించారు. ఇందులో భాగస్వ విద్యుత్ సరఫరా చేసే లేఅవుట్లు 432, ఇళ్లు 8,36,705 ఉన్నాయి. మరో 2,271లే అవుట్లకు సంబంధించి 85,038 ఇళ్లకు విద్యుదీకరణ. జగనన్న కాలనీల్లో రూ. 34వేల కోట్లతో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ సీఎం జగన్ వెల్లడించారు. ఇళ్ళ స్థలాలు ఉచితంగా అందించడం, ఇళ్లు నిర్మించడం ఒక నిరంతర ప్రక్రియగా జరుగుతుందన్నారు. ప్రజా సంకల్ప పాదయాత్ర సందర్భంలో ప్రజలకు అనేక వాగ్ధానాలను చేసామన్నారు. అవన్ని వారి కష్టనష్టాలను నేరుగా చూసి ఇచ్చిన హామీలన్నారు. అధికారంలోకి వచ్చిన తరువాత గృహ నిర్మాణం, జగనన్న కాలనీల్లో పటిష్టంగా విద్యుత్ పంపిణీకి అని చర్యలు చేపట్టారు. లే అవుట్లలో ఇళ్ల సంఖ్య, వినియోగించే విద్యుత్ ఆధారంగా ముందే లోడ్‌ను అంచనా వేశారు. భవిష్యత్‌లో లోడ్ పెరిగినా తట్టుకునేలా ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేయనున్నారు. అత్యాధునిక సాంకేతికతకు ఇందులో ప్రాధాన్యమివ్వనున్నారు. ప్రతి వీధిలో రాత్రివేళ అధిక వెలుగులు విరజిమ్మేలా వీధి దీపాలను అమరుస్తారు. ఎట్టి పరిస్థితుల్లోను విద్యుత్ అంతరాయాలు లేకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. పేదవారం దరికి ఆయా సంక్షేమ పథకాల ఆర్ధిక చేయూతను అందించడంతో పాటుగా ఉచిత నివేశన స్థలాన్నిచ్చి, ఇంటిని నిర్మించి ఇస్తున్నామన్నారు. ఆర్ధికంగా తన కంటూ తన సొంత ఇల్లు ఉందనే ధైర్యం వారిలో కలిగిస్తున్నామన్నారు. మొదటి దశలో నిర్మిస్తున్న ఇళ్ళకు 69.70లక్షల టన్నుల సిమెంటు అందిస్తామన్నారు. 7.44లక్ష మెట్రిక్ టన్నుల స్టీలును, 310లక్షల మెట్రిక్ టన్నుల ఇసుకను ఉచితంగా అందిస్తామన్నారు. 232.50కోట్ల సిమెంటు, ఫాల్ జి బ్లాక్ స్ లను, 223.10లక్షల మెట్రిక్ టన్నుల మెటల్‌ను వినియోగిస్తామన్నారు. ఇళ్ళ నిర్మాణం వలన సొంత ఊళ్ళలోనే21.70కోట్ల పని దినాలను ఉపాధి కూలీలకు కల్పిస్తున్నట్లు వివరించారు. మొదటి విడుతలో నిర్దేశిత లక్ష్యానికి అనుగుణంగా రూ.28.084 కోట్లు వ్యయంతో 15,60,227 లక్షల ఇళ్ళను నిర్మించి ఇస్తామన్నారు, అదే విధంగా రెండవ దశలో 2023 జూన్ నాటికిరూ.50.940 కోట్లు వ్యయంతో 28.30,227 ఇళ్ళు నిర్మించి ఇస్తామన్నారు. కేవలం ఇళ్ళు నిర్మించడమే కాకుండా వాటిలో అనేక వసతులను కల్పిస్తామన్నారు. లబ్దిదారులు సౌకర్యవంతంగా నివసించే విధంగా విలువగా 340 చదరపు అడుగుల ఇంటి నిర్మాణంలో బెడ్‌రూమ్, హాల్, వంటగది, స్నానాలగది, టాయిలెట్, వరండాతో పాటుగా ప్రతి ఇంటికి రెండు ఫ్యాన్లు, రెండు ట్యూబ్‌లైట్లు, నాలుగు బల్బులు, ఒక సింటెక్స్ ట్యాంక్ ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేయాలన్నారు.

# 'బెలూన్ ఫ్లైట్లు'

యాలని ఆయన సూచించారు. అవి నేలకు చేరిన ప్రాంతం నుంచి ఏ మాత్రం కదపకూడదని, అలా చేస్తే అందులో సునిశితమైన, విలువైన సాంకేతిక సమాచారాన్ని కోల్పోయే అవకాశం ఉందనా ్నరు. బెలూన్ ప్యాకేజీపై నున ్న చిరునామాకి సమాచారం ఇచ్చిన వారికి తగిన పారితోషికంతో పాటు టెలిగ్రామ్, టెలిఫోన్, రవాణా చార్జీలను చెల్లించడం జరుగుతుందని టాటా ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చి ఇనిస్టిట్యూట్ సైనిటిస్ట్ బి.సునీల్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

## వారం - వర్జ్యం

**5-11-2022 శనివారం**
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
కార్తిక మాసం, శుక్ల పక్షం, కార్తి స్వాతి
ద్వాదశి సా.05-02; ఉత్తరాభాద్ర రా.12-37
వర్జ్యం ఉ.10-37 ల 12-10
రా.కా.ఉ.9-00-10.30 వ
యమగండం మ.1-30 ల 3-00 వ
దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ



'స్వాతంత్ర్య స్ఫూర్తి- తెలుగు దీప్తి' సంకలనాన్ని ఆవిష్కరిస్తున్న గవర్నర్ హరిచందన్

# స్వాతంత్ర్య ఉద్యమ చరిత్రలో తెలుగువారి తెగువ, ప్రతిభ మరువలేనిది

## గవర్నర్ హరిచందన్

**నందిగామ,డిసెంబరు4,ప్రభాతవార్త ప్రతినిధి:** స్వాతంత్ర్య ఉద్యమ చరిత్రలో తెలుగువారు చూపిన తెగువ.ప్రతిమ మరువలేనిదని ఏపీ గవర్నర్ బిశ్వ భూషణ్ హరిచందన్ వ్యాఖ్యానించారు. స్వాతంత్ర్య సమరయోధుల రూప చిత్రాల సమాహారంగా "స్వాతంత్ర్య స్ఫూర్తి- తెలుగు దీప్తి" పేరిట పుస్తకం రూపుదిద్దుకోవడం ముదావహమని అన్నారు. ఆజాదీ కా అమృత్ మహెత్సవ్ వేడుకల నేపథ్యంలో శుక్రవారం రాజ్‌భవన్ వేదికగా ఈ సంకలనాన్ని గవర్నర్ ఆ విష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు రాష్ట్రాలకు చెందిన 133 మంది పోరాట యోధుల చిత్రపటాలు, సంక్షిప్త సమాచారంతో ఈ పుస్తకాన్ని తీసుకుని రావడం అభినందనీయులన్నారు. ఆర్ట్స్ అసోషియేషన్ గిల్డ్ నేతృత్వంలో ఈ కార్యక్రమం జరగగా గిల్డ్ అధ్యక్షుడు డాక్టర్ బిఎ రెడ్డిని గవర్నర్ అభినందించారు. కార్యక్రమంలో జరగగా గిల్డ్ డాక్టర్ బిఎ రెడ్డిని గవర్నర్ అభినందించారు.



శుక్రవారం చండీఘర్‌లోని పంజాబ్ విశ్వవిద్యాలయంలో ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్‌ను సన్మానిస్తున్న దృశ్యం

# తెలంగాణలో కొత్తగా 69 పాజిటివ్ కేసులు

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,నవంబర్4:రాష్ట్రంలో కరోనా పాజిటీవ్ కేసులు మెల్లగా తగ్గుతున్నాయి. శుక్రవారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 69 కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,40,480పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు. రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది. ఒక్క రోజులో 7265 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,79,57,743మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు కరోనా నుంచి 8,35,883మంది కోలుకోగా (99.45శాతం) శుక్రవారం 77 మంది కోలుకున్నారు.

## వార్తాఫలం

**మేషం:** విద్యార్థులు అధిక శ్రమ చేయాల్సి ఉంటుంది. చర్చలు వాయిదా.

**వృషభం:** ఉద్యోగంలో ఒడుదుడుకులుంటాయి. చిరు వ్యాపారులకు పోటీ.

**మిథునం:** ఉద్యోగులకు స్థానచలనం. క్రయ-విక్రయాలు యథాతథం.

**కర్కాటకం:** సామాన్యంగా ఉంటుంది. కళాకారులకు ఆర్థిక ప్రోత్సాహం లభిస్తుంది.

**సింహం:** పనివత్తిడి ఉంటుంది. సమన్వయంతో వ్యవహరించండి.

**కన్య:** ఉత్సాహంగా గడుస్తుంది. వృథా ఖర్చులను నియంత్రించడంలో విఫలం.

**తుల:** సాహితీ సమావేశాల్లో పాల్గొంటారు. శ్రమకు తగిన ప్రతిఫలం లభించకపోవచ్చు.

**వృశ్చికం:** ప్రయాణం లాభిస్తుంది. అన్ని వ్యవహారాల్లో మీదే పై చేయి.

**ధనుస్సు:** విదేశీ వస్తువులపై మక్కువ ఏర్పడుతుంది. వృథా ఖర్చులుంటాయి.

**మకరం:** తీర్థ యాత్రలు చేస్తారు. వ్యాపారులకు స్వల్ప ధన నష్ట సూచనలున్నాయి.

**కుంభం:** ముఖ్యమైన పనులు వాయిదా. కుటుంబంలో కలహాలకు అవకాశం.

**మీనం:** సాహస యాత్రలు చేస్తారు. అనుకున్న పనులు సకాలంలో పూర్తి చేస్తారు.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## కరోనా సమాచారం

**ప్రపంచంలో**
మొత్తం బాధితులు
63.69కోట్లు
మరణాలు-66.02 లక్షలు

**దేశంలో**
తాజా కేసులు - 1201
మరణాలు - 3

**తెలంగాణలో**
తాజా కేసులు- 69
మృతులు -0

# రైల్వే పనుల్లో అధికారులకు భారీ ముడుపులు!

**● సిబిఐకి అందిన ఫిర్యాదు ● టిడిపి నేత సవిత భర్త వెంకటేశ్వరరావు వద్ద సాక్ష్యాల కోసం సోదాలు ● పత్రాలు స్వాధీనం చేసుకున్న సిబిఐ అధికారులు ● అండగా ఉంటాం..భయం వద్దు : నారా లోకేష్ ● బిసిల ద్రోహి జగన్‌మోహాన్‌రెడ్డి : మాజీ ఎంపి నిమ్మల కిష్టప్ప**



పత్రాలను తనిఖీ చేస్తున్న సిబిఐ అధికారులు, సవిత ఇంటి వద్ద తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు

**అనంతపురం, నవంబరు 4 ప్రభాతవార్త బ్యూరో:** కర్ణాటకలో కేసు నమోదు చేసి ఆంధ్రాలో సిబిఐ సోదాలు చేపట్టారు. రైల్వే కాంట్రాక్టు పనులలో రైల్వే అధికారులకు కాంట్రాక్టర్ల నుంచి పెద్ద మొత్తంలో నగదు ముట్టచెప్పినట్లు సిబిఐకి ఫిర్యాదు అయింది. ఈ కేసు దర్యాప్తులో భాగంగా రైల్వే కాంట్రాక్టర్ల గృహాల్లో సిబిఐ సోదాలు చేపట్టారు. ఈ నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవిత భర్త వెంకటేశ్వరరావు రైల్వే కాంట్రాక్టర్ కావడంతో శుక్రవారం పెనుకొండలో వారి స్వగృహంలో సిబిఐ సోదాలు చేపట్టారు. ఉదయం 6:30 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు సోదాలు నిర్వహించారు. బ్యాంకు అధికారులను సైతం పిలిపించి వారి నుంచి వివరాలను సేకరించారు. పలు కీలక పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున సవిత ఇంటి వద్దకు చేరుకుని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రాజకీయ కుట్రతోనే సవిత భర్తపై కేసు నమోదు చేసి భయభ్రాంతులకు గురిచేయడమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని టిడిపినాయకులు, కార్యకర్తలు పేర్కొంటున్నారు.

**ఇంటిలో భర్త లేనిసమయంలో:** సవిత భర్త వెంకటేశ్వరరావు ఇంటిలో లేదని చెప్పినప్పటికీ అధికారులు ఇంటిలోపలికి చొచ్చుకు వచ్చి తమ సెల్ ఫోన్లను లాక్కున్నారని సవిత వాపోయింది. మేము అన్ని విధాలుగా విచారణకు సహకరిస్తామన్న వినకుండా ఇంటిలోకి చొచ్చుకు రావడం ఎంతవరకు సబబు అని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.

**అండగా ఉంటాం,భయపడొద్దు : నారా లోకేష్**

రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని దాడులు చేసిన భయభ్రాంతులకు గురిచేసినా భయపడొద్దని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సవితకు ఫోన్‌లో ధైర్యం చెప్పారు. పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని, అధైర్య పడొద్దని, ఇలాంటి తాటాకు చప్పుళ్లకు భయపడే ప్రసక్తే లేదని, ఎదురు తిరిగి పోరాటం చేయాలని ఆయన పేర్కొన్నట్లు తెలిసింది.

**రాజకీయ కుట్రతోనే సిబిఐ సోదాలు:సవిత:** వైఎస్ఆర్ సిపిపార్టీ నాయకులు తనపై రాజకీయ కుట్ర తోనే సిబిఐ సోదాలు చేయించారని తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవిత ఆరోపించారు. తన రాజకీయ ఎదుగుదలను ఓర్వలేక తనను ఆర్తికంగా దెబ్బ తీయాలని కుట్రలు పన్నుతున్నారని ఆమె విమర్శించారు. తన భర్త 30 ఏళ్లుగా రైల్వే కాంట్రాక్టర్‌గా ఎన్నో పనులు చేశారని ఎలాంటి అవినీతి అక్రమాలకు పాల్పడలేదని అలాంటి వ్యక్తిపై అక్రమ కేసులు బనాయించి సిబిఐతో సోదాలు చేయించడం దుర్మార్గమైన చర్య అని ఆమె ధ్వజమెత్తారు. తనపై కూడా లేనిపోని కేసులు నమోదు చేయించారని తన క్వారీపై విజిలెన్స్ దాడులు చేయించి తనను ఆర్థికంగా దెబ్బతీస్తున్నారని ఆమె విమర్శించారు. అధికార పార్టీ ఎన్ని కుతంత్రాలు పన్నినా తెలుగుదేశం పార్టీ విజయం కోసం శక్తివంచన లేకుండా పని చేస్తామన్నారు. ఇలాంటి అక్రమ కేసులు ఎన్ని బనాయించిన వెనక్కు తగ్గే ప్రసక్తే లేదని ఆమె పేర్కొన్నారు.

**బిసి నేతలపై దాడులు : బి.కె.పార్థసారథి:** బిసి నేతలపైనే దాడులు చేస్తున్న వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వం అని శ్రీ సత్యసాయిజిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బికె.పార్థసారథి పేర్కొన్నారు. బిసిలను అన్నివిధాలుగా అభివృద్ధి చేస్తామంటూ కపట ప్రేమ చూపిస్తున్న ముఖ్య మంత్రి జగన్‌కి ఇలాంటి కుట్రలు పని కేసులను నమోదు చేయించడం పద్ధతి కాదన్నారు. మొన్న అచ్చంనాయుడు, నిన్న అయ్యన్నపాత్రుడు,నేడు సవితలపై అక్రమకేసులు బనాయించి భయపెట్టడం జగన్ మోహాన్‌రెడ్డికి చెందుతుం దన్నారు. ఇలాంటికేసులు ఎన్నిపెట్టినా తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తగ్గే ప్రసక్తి లేదని ఆయన పేర్కొన్నారు.

**బిసిల ద్రోహి ముఖ్యమంత్రి జగన్‌మోహాన్‌రెడ్డి : నిమ్మల కిష్టప్ప:** బిసిలను అనగదొక్కడమే ముఖ్యమంత్రి జగన్‌మోహాన్‌రెడ్డి జయమని బిసిల ద్రోహి ముఖ్యమంత్రి అని మాజీ ఎంపి నిమ్మల కిష్టప్ప మండి పడ్డారు. సవిత భర్తపై కేసులు బనాయించి మానసికంగా భయపెట్టాలని ఉద్దేశ్యంతోనే ఇలాంటి అక్రమ కేసులు బనాయించారన్నారు. రాత్రి కేసు నమోదు చేసి ఉదయం ఆరు గంటలకి పెనుకొండకు వచ్చి సోదాలు నిర్వహించడం రాజకీయ కుట్రలో భాగమే అన్నారు. తెలుగుదేశం పార్టీకి చెందిన బిసినేతలనుటార్గెట్‌చేసి కేసులునమోదు చేస్తున్నారన్నారు.

**సవిత ఇంటి వద్ద ఉద్రిక్త వాతావరణం :** సిబిఐ అధికారుల సోదాల నేపథ్యంలో సవిత స్వగృహం వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది. సవిత గృహంలో సిబిఐ అధికారులు సోదాలు చేస్తున్నారని తెలుసుకున్న తెలుగుదేశ: పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున సవిత ఇంటి వద్దకు చేరుకున్నారు. ఏక్షణం ఏం జరుగుతుందోనని ఆత్రుతతో ఎదురు చూశారు. ఒక సమయంలో సిబిఐ అధికారులపై తిరగబడి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి డౌన్‌డౌన్ అంటూ నినాదాలు చేశారు. విషయం తెలుసుకున్న స్థానిక ఎస్సై రమేష్‌బాబు అక్కడికి చేరుకుని పరిస్థితిని చక్కదిద్దారు.

## బెజవాడ సిఐడి కోర్టు ఎపిపిగా 'బెల్లపు'

**విజయవాడ,నవంబరు 4,ప్రభాతవార్త:** బెజవాడ సిఐడి కోర్టు ఎపిపిగా బెల్లపు సత్యన్నారాయణను నియమిస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈయన 1993లో ఏలూరులోని సిఆర్ రెడ్డి కళాశాలలో న్యాయశాస్త్రంలో విద్యనభ్యసించారు. అనంతరం బెజవాడ బార్ సభ్యునిగా చేరి సీనియర్ న్యాయవాది వైవి హనుమంతరావు వద్ద జూనియర్‌గా పనిచేసి న్యాయశాస్త్రంలో మెళుకువలను ఆకళింపుచేసుకున్నారు. అనంతరం బెజవాడ లోని ఎస్‌సి,ఎస్‌టి అత్యాచార నిరోధక చట్టం కేసులను విచారించే కోర్టుకు ఎపిపిగా 2005 నుండి 2012 వరకు పనిచేశారు. ఈయనను బెజవాడ లోని సిఐడి కేసులను విచారించే కోర్టుకు ప్రత్యేక ఎపిపిగా నియామకం చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.ఉత్తర్వుల ప్రకారం ఆయన మూడవ అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టులో ఉన్న సిఐడి కేసులతో పాటు ఎసిబి కోర్టులో ఉన్న సిఐడి కేసులను,ప్రొటెక్షన్ ఆఫ్ డిపాజిటర్స్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్టాబ్లిష్‌మెంట్ చట్టం క్రింద నమోదై సిఐడి విభాగం దర్యాప్తు నిర్వహించిన కేసులతో పాటు ప్రివెన్షన్ ఆఫ్ కరప్షన్ చట్టం క్రింద నమోదైన కేసులకు సంబంధించి కూడ ఆయన ఎపిపిగా వ్యవహరిస్తారని సదరు ఉత్తర్వులలో పేర్కొన్నారు. ఉత్తర్వుల మేరకు ఈయన ఇప్పటికే 3వ అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్,మూడవ అదనపు జిల్లా సెషన్స్ కోర్టు(ఎసిబి) కోర్టులలో ఛార్జి తీసుకున్నట్లు సమాచారం. ఎపిపిగా నియామకం అయిన బెల్లపు సత్యన్నారాయణను పలువురు సీనియర్, జూనియర్ న్యాయవాదులు అభినందించారు.



నియామక పత్రాలను అందజేస్తున్న ఎస్కేయూ విసి, ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి, జాబ్‌మేళాకు హాజరైన అభ్యర్థులు

## ఎస్కేయులో నిర్వహించిన జాబ్ మేళాకు స్పందన

### 5000 మంది విద్యార్థులు రిజిష్ట్రేషన్, 2600 మంది హాజరు 530 మంది విద్యార్థులకు ఉద్యోగాలు

**అనంతపురం, నవంబరు 4 ప్రభాతవార్త బ్యూరో :** అనంతపురం జిల్లాలోని శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో రాష్ట్ర స్కిల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళాకు మంచి స్పందన లభించింది. 5వేల మంది రిజిస్ట్రేషన్ చేసుకోగా, 2600 మంది విద్యార్థులు హాజరయ్యారు. 530 మంది విద్యార్థులు ఉద్యోగాలు సాధించారు. ఇంకా 300 మంది విద్యార్థులు షార్ట్ లిస్ట్ అయినట్లు అధికారులు తెలిపారు. ఉదయం ఎస్కేయూలోని భువన విజయం ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రాప్తాడు ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థికి ఉద్యోగ కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. పెద్ద ఎత్తున ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. వైస్ ఛాన్సలర్ రామకృష్ణారెడ్డి, రిజిస్ట్రార్ లక్ష్మయ్య, కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బాల సుబ్రహ్మణ్యం, ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ రామచంద్ర పాల్గొన్నారు.

# ఇప్పటంలో ఇళ్ల తొలగింపు, ఉద్రిక్తత

**● నేడు పవన్ కల్యాణ్ పర్యటన ● రోడ్డు విస్తరణ పేరుతో అధికారులు పేదల ఇళ్లుకూల్చివేత ● అధికారులపై స్థానికుల ఆగ్రహం, 10మంది గ్రామస్తుల అరెస్టు**



ఇప్పటంలో ఇళ్ల కూల్చివేతను అడ్డుకుంటున్న స్థానికులు, ఇల్లు కూల్చివేసిన దృశ్యం

**మంగళగిరి, నవంబరు 4 ప్రభాతవార్త :** మంగళగిరి తాడేపల్లి నగరపాలకసంస్థ పరిధిలోని ఇప్పటం గ్రామంలో అక్రమంగా తమ ఇళ్ళను తొలగిస్తున్నారంటూ స్థానికుల ఆందోళనకు దిగిన పరిస్థితి చోటుచేసుకొంది.పోలీసులు రంగప్రవేశం,ఆందోళన చేస్తున్న పలువురిని అదుపులోనికి తీసుకోవడంతో స్థానికంగా ఉద్రిక్త చోటుచేసుకొంది.ఏపి ప్రభుత్వం రిటర్న్ గిఫ్ట్ ఇస్తోంది.గ్రామంలో 120అడుగుల రోడ్డు నిర్మిస్తామంటూ దారిలో ఉన్న ఇళ్ళనన్నింటిని కూల్చేసింది.కనీస సమయం ఇవ్వకుండా కొత్తగా కట్టిన ఇళ్ళను కూడా నిర్మోహమాటంగా బుల్‌డోజర్లతో కూల్చి వేయించారు.జనసేన ప్లీనరీకి స్థలాలు ఇచ్చినందుకే ఇలా చేస్తున్నారని గ్రామస్థులు మండిపడుతున్నారు.ఇటీవల ఇప్పటం గ్రామస్థులు పవన్ కళ్యాణ్‌ను కలిశారు. ప్రభుత్వానికి భయపడకుండా ప్లీనరీకి స్థలాలు ఇచ్చినందుకు పవన్ కల్యాణ్ గ్రామానికి యాభై లక్షల విరాళం ఇచ్చారు.దాంతో వారు ఓ కమ్యూనిటీ హాల్ నిర్మించుకు న్నారు.అయితే ఆ డబ్బులు సీఆర్డీఎకు జమ చేయాలని, ప్రభుత్వం ఒత్తిడి చేసింది.వారు వినిపించుకోలేదు,పవన్ కల్యాణ్ ఇచ్చిన వాటితోపాటు మరికొంత జమచేసి కమ్యూ నిటీ హాల్ నిర్మించుకున్నారు.అయితే దానికి బలవంతంగా వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పేరు పెట్టేశారు.దీంతో గ్రామ ప్రజలు ఇదేం దౌర్జన్యం అని ముక్కున వేలేసుకోవాల్సి వచ్చింది. సాధారణంగా గ్రామాల్లో 120అడుగుల రోడ్లు ఉండవు,ఆర్ అండ్ బిరోడ్లలో కూడి అతి తక్కువ రోడ్డు అంత స్థాయిలో ఉంటాయి.గ్రామంలో అంతర్గత రహదారులు కూడా 120అడుగులు చేస్తామని చెప్పి ఇలా ఇళ్ళు పగల గొట్టేస్తున్నారు.ఇదంతా రాజకీయ కక్షసాధింపుతప్ప మరోకటి కాదని,జనసేన మంగళగిరి నియోజకవర్గ ఇన్‌చార్జీ చిల్లపల్లి శ్రీనివాసరావు నాయకులు దాసరి శివ నాగేంద్రం, బేతపూడి విజయ్‌శేఖర్ ఆరోపిస్తున్నారు.ఈ అంశం రాజకీయ దుమారం రేపే అవకాశం కనిపిస్తుంది.ఇవాళ కూల్చివేతలు చేపట్టారు.దీన్ని గ్రామస్థులు తీవ్రంగా ప్రతిఘటించారు.తమకు అవసరం లేని 120 అడుగుల రోడ్డు కోసం ఇళ్ల స్థలాలు పోగోట్టుకోలేమని వారు అడ్డుకున్నారు.అయితే పోలీసుల సాయంతో అధికారులు కూల్చివేతలు సాగించారు.ఈ నేపథ్యంలో మంగళగిరి జనసేన నేత చిల్లపల్లి శ్రీనివాసరావు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.దీనిపై అత్యవసర విచారణ జరిపిన న్యాయస్థానం, కూల్చివేతలను ఆపాలని ఆదేశాలు ఇచ్చింది. తదుపరి ఆదేశాలు ఇచ్చేవరకు కూల్చివేతలు ఆపాల్సిందిగా హైకోర్టు శుక్రవారం ఉత్తర్వులుఇచ్చింది.దీంతో అధికారులు అక్కడి నుండి వెనుదిరిగినట్లు తెలుస్తుంది.కూల్చివేతల కారణంగా ఉదయం నుండి ఇప్పటం గ్రామంలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు కూడా కాస్త శాంతించాయి.గతంలో జనసేన పార్టీ ఆవిర్భావ సభకు ఇప్పటం గ్రామంలో ప్రజలు స్థలం ఇచ్చారు.దీంతో పవన్ కళ్యాణ్ సభ జరిగింది.ఈ సభలోనే పవన్ ఇప్పటం గ్రామానికి రూ.50లక్షల ఆర్థిక సాయం కూడా ప్రకటించారు.ఈ మొత్తం తమకు జమ చేయాలంటూ సీఆర్డీఏ అధికారులు వింత డిమాండ్ మొదలుపెట్టారు. దీనికి ఇటు జనసేన కానీ,అటు గ్రామస్తులు కానీ అంగీకరించలేదు.ఈ నేపథ్యంలో గ్రామంలో ప్రస్తుతం ఉన్న 70అడుగుల రోడ్డును 120అడుగులకు విస్తరిస్తామంటూ కొత్త ప్రతిపాదన తెరపైకి తెచ్చారు.ఇందుకోసం గ్రామంలో ఇళ్లను కూల్చివేయడం మొదలుపెట్టారు.దీనిపై హైకోర్టులో పిటిషన్ దాఖలు కావడంతో కూల్చివేతలు ఆగిపోయాయి.

## భార్యని నరికి చంపిన భర్త



**పొదలకూరు(నెల్లూరు) నవంబరు 4 ప్రభాతవార్త:** పట్టపగలు విద్యార్థులు చూస్తుం డగా భార్యను భర్తే దారుణంగా నరికి చంపిన ఘటన శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా పొదలకూరు మండలం విరువూరులో శుక్రవారం చోటు చేసుకుంది.పోలీసులు గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు విరువూరు గ్రామంలో నివశిస్తున్న కొట్టే వెంకటేశ్వర్లు ఆయన భార్య విజయలక్ష్మి వారికి ఇద్దరు పిల్లలు కాగా విజయలక్ష్మి విరు వూరు ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనం నిర్వాహణలో కార్మికురాలుగా పనిచేస్తుంది.భార్య భర్తల మధ్య కుటుంబసమస్యలు ఉండడంతో గత రెండు సంవత్సరాల నుండి భర్తకి,విజయలక్ష్మికి మనస్పర్ధలు చోటు చేసుకున్నాయి. ఈక్రమంలో శుక్రవారం మధ్యహ్నం విజయలక్ష్మి విద్యార్దులకు బోజనం వడ్డిస్తున్న సమయంలో హఠాత్తుగా భర్తపాఠశాలలోకి ప్రవేశించి విద్యార్దులందరు చూస్తుండగానే కత్తితో నరికాడని రక్తపు మడుగులో పడివున్న విజయలక్ష్మిని విద్యార్దులు చూస్తు భయపడి బయటకు పరుగులు తీశారు. సంఘటనా స్దలానికి చేరుకున్న గ్రామస్తులు పొదల కూరు ఆసుపత్రికి విజయలక్ష్మిని తరలించేలోపు మార్గమధ్యంలోనే ప్రాణాలు పోయా యని పొదలకూరు ఎస్ఐ కరిముల్లా తెలిపారు. చిన్న గ్రామంలో పట్టపగలే భర్తే భార్యను అందరు చూస్తుండగా నరికిచంపడం గ్రామంలో సంచలనం అయింది. ఈవిషయమై పొదలకూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# చంద్రబాబు ఇక ముఖ్యమంత్రి కాలేరు: ఎమ్మెల్యే ప్రసన్నకుమార్ రెడ్డి

**కోవూరు(నెల్లూరు), నవంబరు4 ప్రభాతవార్త :** మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికార దాహాన్ని మర్చిపోలేక రానున్న ఎన్నికల్లో తానేదో ముఖ్య మంత్రి అవుతానని, అధికారుల తాట తీస్తానని ఊహించుకోవడంతో సరిపోతుందే తప్ప ఇక జీవితంలో ఆయన ముఖ్యమంత్రి అయ్యే పరిస్థితి లేదని ఈ రాష్ట్రానికి శాశ్వత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని ప్రజలు ఇప్పటికే తీర్మానించుకున్నారని పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కోవూరు ఎమ్మెల్యే ప్రసన్న కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. కోవూరు మండలం పాటూరు గ్రామంలో శుక్రవారం జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు ప్రభుత్వ స్థలాన్ని దొంగ పత్రాలు సృష్టించి స్వాధీనం చేసుకుంటే దానిపై పోలీసులు కేసు నమోదు చేస్తే ఈ విషయంలో ముఖ్యమంత్రిజగన్‌మోహన్‌రెడ్డిని ఖబడ్దార్ అంటూ చంద్రబాబు వ్యాఖ్యానించడం సరైనది కాదన్నారు. వయస్సు మీద పడి మానసిక రోగి లాగా చంద్రబాబు మాట్లాడడం సరికదన్నారు. ముఖ్యమంత్రిపైనా, ప్రభుత్వం తీరుపైన చంద్రబాబునాయుడు అవాక్కులు చవాక్కులు మాట్లాడితే సహించేది లేదన్నారు. మీ దగ్గర 9సంవత్సరాలు ఎమ్మెల్యేగా నేను పనిచేశానని, నీ బాగోతం, నీ పిరికితనం నాకు పూర్తిగా తెలుసటన్నారు. ఈ నాడు నీకు వేలకోట్లు ఎక్కడి నుంచి వచ్చాయని ప్రశ్నించారు. ఇప్పటికే ఆంధ్రరాష్ట్ర ప్రజలు నిన్ను ఇంట్లో కూర్చోమని చెప్పి ఎన్నికల్లో తీర్పు ఇచ్చారన్నారు. ఈ రాష్ట్రానికి శాశ్వత ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి ఉంటారని ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను క్రమం తప్పకుండా నెరవేరుస్తూ ముందుకు సాగుతున్న ఘనత ముఖ్యమంత్రిదే అని కొనియాడారు. ఇప్పటికైనా చంద్రబాబు నాయుడు పగటి కలలు మాని బుద్ధిగా హైదరాబాద్‌లో కూర్చొని మనవడితో కాలక్షేపం చేసుకోవాలని హితవు చెప్పారు. తమ ప్రభుత్వం పారదర్శకతకు నిలువెత్తు అద్దమని, ఏ పనిచేసినా నేరుగా ప్రజల ఖాతాలోనే పథకాలు వేసేలా ముఖ్యమంత్రి రూపొందించారే తప్ప గత ప్రభుత్వం లాగా దోచుకొనితీనలేదని ఈ సందర్భంగా ఆయన వ్యాఖ్యానించారు. ఇప్పటికైనా చంద్రబాబు తన తీరుమార్చుకోవాలని లేనిపక్షంలో ప్రజలే బుద్ధి చెప్పే రోజు దగ్గరలో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ నిరంజన్‌బాబురెడ్డి, ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, పడుగుపాడు సొసైటీ చైర్మన్ మల్లికార్జున్‌రెడ్డి, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ప్రసాద్‌రెడ్డి, జెడ్పిటీసీ సభ్యురాలు శ్రీలత,ఎంపీపీ టి.పార్వతి, వైస్‌ఎంపీపీ నరసింహులురెడ్డితదితరులు ఉన్నారు.



శుక్రవారం గడపగడపకు కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రసన్నకుమార్‌రెడ్డి

## వెయిట్ లిఫ్టింగ్ పోటీలకు ఎంపికైన హారిక

**జగ్గయ్యపేట, నవంబర్ 4, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా స్కూల్ గేమ్స్ వెయిట్ లిఫ్టిం గ్ పోటీలకు ఎంపికైన హారి కను శుక్రవారం ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను అభినం దించారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని ఏపిజె అబ్దుల్‌కలాం ఇండోర్ స్టేడియంలో జరిగిన సెలక్షన్స్‌లో జగ్గయ్యపేట నియో జకవర్గస్థాయి స్కూల్ గేమ్స్ వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో 44 కిలోల కేటగిరి అండర్-17 బాలికల విభాగంలో జగ్గయ్యపేట మండలం చిల్లకల్లు ఆల్‌సైన్స్ స్కూలుకు చెందిన హారిక ఎంపిక అయ్యింది. ఈసందర్భంగా ఉదయభాను అభినందిస్తూ భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయిలో కూడా ప్రతిభ ప్రదర్శించి ఖ్యాతి సమపార్జించాలని ఆకాంక్షించారు. శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయులను ప్రసంశించారు.



ఎన్‌టిఆర్ జిల్లా స్కూల్ గేమ్స్ వెయిట్ లిఫ్టింగ్ పోటీలకు ఎంపికైన హారికను అభినందిస్తున్న ప్రభుత్వవిప్, ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను

## గంజాయి సాగు నిర్మూలిస్తూ ప్రత్యామ్నాయ పంటలకు ప్రోత్సాహం

### విశాఖ డి.ఐ.జి. యస్.హారికృష్ణ



**రాజవొమ్మంగి, నవంబరు 4, ప్రభాతవార్త:** గంజాయి పంట సాగును పూర్తిగా నిర్మూలిస్తూ ప్రత్యామ్నాయ పంటలను పండించడానికి 90 శాతంన సబ్సిడీపై పసుపు, సపోటా, రాజమా, కాఫీతోటలతో బాటు వివిధ రకాల పంటసాగుకు తోడ్పాటును ప్రభుత్వం అందిస్తోందని విశాఖ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీసు యస్.హారికృష్ణ అన్నారు. శుక్రవారం అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గంలో గల దేవీపట్నం, అడ్డతీగల, రాజవొమ్మంగి పోలీస్‌స్టేషన్లను ఆయన తనిఖీలను నిర్వహించారు. రాజవొమ్మంగి పోలీ స్స్టేషన్‌లో ఎపియస్‌పి 5 బెటాలియన్ ఆర్.యస్.ఐ మురళీకృష్ణ ఆద్వర్యంలో గౌరవవందనం ఏర్పాటు చేసారు. రాజవొమ్మంగి సిఐ రవికుమార్ డి.ఐ.జి.కి పుష్పగుచ్చాలను ఇచ్చి ఆహ్వానించారు. పోలీస్‌స్టేషన్‌లో స్పందన పనితీరు రికార్డులను పరిశీలించారు. పాత్రికేయులు సమావేశంలో మాట్లాడుతూ 7,500 ఎకరాల్లో సాగు చేసిన గంజాయి తోటలను ధ్వంసం చేయడం జరిగిందన్నారు. గిరిజన యువత చెడు మార్గాలు వైపు వెళ్ళకుండా ప్రేరణ అనే కార్యక్రమంలో ఇటీవల 64 మందికి టాటా ట్రస్టు ఆద్వర్యంలో తమిళనాడులో ఉపాధి అవకా శాలను కల్పించడం జరిగిందన్నారు. యువతులకు నర్సింగ్ శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. మావోయిస్టులు ప్రాబల్యం తగ్గిందన్నారు. కానిస్టేబుల్స్ పోస్టుల నోటిఫికేషన్ వస్తుందన్నారు. జిల్లాల విభజన వల్ల ఈప్రాంతంలో యేళ్ళ తరబడి పనిచేసిన వారికి ఇతర జిల్లాలకు వెళ్ళే అవకాశం లేకుండా పోయిందని పాత్రికేయులు ఆయన దృష్టికి తీసుకుని వెళ్ళగా ప్రభుత్వం నుండి జిల్లాల బదిలీలకు అనుమతులు రావాల్సి ఉందన్నారు. ప్రత్యామ్నాయ పంటల సాగుకు రెవిన్యూ, అటవీశాఖ, ఉపాదిహామీ, ఉద్యానవనశాఖలు సంయుక్తంగా పనిచేస్తు న్నాయ న్నారు. కాకినాడ జిల్లా నుండి ఇటీవల రాజవొమ్మంగి పోలీస్‌స్టేషన్‌కు బదిలీపై వచ్చిన పి.మీనాకుమారి అనే మహిళా కానిస్టేబుల్ తనకు అదే ప్రాం తానికి బదిలీ అయ్యేలా సహకారం అందించాలని జిల్లా ఎస్పీ యస్. సతీష్‌కుమార్‌కు వినతిపత్రం ఇచ్చారు. ఒప్పందం ప్రకారం ఇదే ప్రాంతానికి మరొకరు వచ్చే అవ కాశం ఉంటే బదిలీ చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా ఎస్పీ యస్. సతీష్‌కుమార్, చింతూరు ఎఎస్పీ మహేశ్వరరెడ్డి, రాజవొమ్మంగి సిఐ ఆర్.రవికుమార్, ఎస్ఐ తొర్లపాటి గోపి నరేంద్రప్రసాద్, పోలీసులు పాల్గొన్నారు.



## వసంతమండపంలో ఆగమోక్తంగా విష్ణుసాలగ్రామపూజ

**తిరుమల,నవంబరు 4ప్రభాతవార్తప్రతినిధి:** లోకక్షేమాన్ని కాంక్షిస్తూ పవిత్రమైన కార్తీక మాసంలో టిటిడి తలపెట్టిన మొదటి కార్యక్రమం విష్ణుసాలగ్రామపూజ శుక్రవారం తిరుమల వసంతమండపంలో ఆగమోక్తంగా ప్రారంభమైంది. మధ్యాహ్నం 3గంటల నుంచి 4.30గంటల వరకు జరిగిన ఈపూజలో ముందుగా శ్రీదేవి భూదేవి సమేత మలయప్పస్వామివారిని,సాలగ్రామాలను వసంత మండపానికి వేంచేపు చేశారు. టిటిడి వైఖానస ఆగమసలహాదారు ఎన్‌వి మోహనరంగాచార్యులు ఈ పూజ చేయడం వల్ల కలిగే ఫలితాలను తెలియజేశారు. 100 అశ్వమేధ యాగాల ఫలితం లభిస్తుందని, జన్మరాహిత్యం కలిగి మోక్షం సిద్దిస్తుందని చెప్పారు. ముందుగా సంకల్పం,ప్రార్ధనా సూక్తంతో విష్ణుసాలగ్రామ పూజను ప్రారంభించారు. వేదపండితులు వేదమంత్రాలు పఠిస్తుండగా అర్చకులు సాలగ్రామాలకు పాలు, పెరుగు, చందనం, పసుపు తదితర సుగంధద్రవ్యాలతో విశేషంగా అభిషేకం, ఉత్సవ మూర్తులకు, సాలగ్రామాలకు పూజలు నిర్వహించి నైవేద్యం సమర్పించారు. ఈకార్యక్రమంలో శ్రీవారి ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాలదీక్షితులు, అర్చకులు, వేదపండితులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తీశ్వరాలయంలో సంప్రదాయాలకు పెద్దపీట

## 22న స్వర్ణముఖి హారతుల సంబరాలు

**శ్రీకాళహస్తి,నవంబరు 4 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో పురాతన సంప్రదాయ పద్దతులకు యువకులైన ప్రజాప్రతినిధులు ప్రాధాన్యత ఇస్తున్నారు.ఈ నేపథ్యంలో మూడు సంవత్సరాల క్రితం శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి స్వర్ణమ్మ నదీ హారతులకు శ్రీకారం చుట్టారు. అయితేరెండేళ్ళ పాటు కరోనా కారణంగా నిర్వహించలేకపోయారు.ఈ ఏడాది నిర్వహణకు ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు శాసనసభ్యుని ఆదేశాలతో నిర్వహించుటకు సన్నాహాలు చేస్తున్నారు.ఈ నెల 22న కార్తీక మాస శివరాత్రి' సందర్భంగా నిర్వహించుటకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ మేరకు ధర్మకర్తల మండలి చైర్మెన్ ఆలయ అర్చకులు, వేదపండితులతో చర్చించిన మీదట నిర్ణయించారు.

**సంప్రదాయాలకు పెద్దపీట:** పుణ్యక్షేత్రం దక్షిణ కైలాసంలో వెలసిన భోళాశంకరుని సన్నిధిలో ఎన్నో పురాతన సంప్రదాయాలకు స్వస్తి చెప్పారని అందులో పూర్వ విజయయాత్రలో భాగంగా రాయలసీమను రతనాల సీమగా పరిపాలించిన శ్రీకృష్ణదేవరాయలు విచ్చేసినపుడు ఇక్కడి స్వర్ణముః నదిలో కార్తీక మాసంలో గంగమ్మ తల్లికి హారతులిచ్చారని' ప్రస్తుతం ఆ మహోన్నత కార్యక్రమాన్ని చేపట్టారు. ఇదో మహా ఉత్సవంగా నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది స్వర్ణముః నదికి నీళ్ళు కూడా వచ్చాయి. అంతేకాక రెండేళ్ళ క్రితం శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి ప్రకటించిన మేరకు స్వర్ణముఖి ఆధునీకరణ పనులు చకచకా సాగుతున్నాయి.

**భక్తులు విశేష సంఖ్యలో కదలిరండి:** శ్రీకాళహస్తి ప్రజలు తనపై ఎంతో నమ్మకంతో శాసనసభ్యుడు ధర్మకర్తల మండలి పదవిని అప్పగించారని ఆయన మనోభావాలు ప్రణాళికలకు అనుగుణంగా పరిపాలించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అంజూరు తారక శ్రీనివాసులు అన్నారు.పట్టణంలోనూ ఆలయానికి వచ్చిన భక్తులు, విఐపిలు మొందట చూసేది స్వర్ణముః నదిని అని అయితే ఈ నదిని ఊర్లోని మురికి నీటితో మురికి ముఖి చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. రూ.150కోట్లతో ప్రాజెక్టు వద్ద ఆనకట్ట నదిలో చెక్‌డ్యాంలతో నదికి పూర్వ వైభవం కల్పించటమే కాకుండా హైదరాబాదును మరిపించే విధంగా తీర్చి దిద్దుటకు చర్యలు తీసుకుంటున్నారమన్నారు. శతాబ్దాల తరువాతో స్వర్ణమ్మ హారతులు' నిర్వహిస్తున్నాము కాబట్టి చుట్టుపక్కల గ్రామాల నుంచి కూడా భక్తులు ప్రజలు కదలివచ్చి విజయవంతం చేయాలన్నారు. దేవస్థానం నేతి దీపాలు ఉచితంగా ఇవ్వటానికి అనుమతించామన్నారు. అలాగే భక్తులు కూడా నేతి దీపాలు తెచ్చుకొని గంగమ్మకు సమర్పించవచ్చన్నారు.

**ఏర్పాట్లు పరిశీలన:** ఈ నెల 22న స్వర్ణముఖి నదిలో నిర్వహించే హారతులకు' సంబంధించిన ఏర్పాట్లు పనులకు సంబందించి ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఆలయ అర్చకుతోనూ,అధికారులతో సమీక్షించారు. నదిలోకి దిగే మెట్లు ఏర్పాటును ఆయనే స్వయంగా పరిశీలించారు. అలాగే నదిలో శుభ్రం చేయటం వల్ల అక్కడక్కడా ముళ్ళ కంపలుండటంతో వాటిని తొలగించాలని ఆదేశించారు. కట్టపై నుంచి దిగేందుకు ఏర్పాటు చేసిన తాత్కాలిక మెట్టపై నుంచి ఆయన పరిశీలించారు.



స్వర్ణమ్మకు హారతులిస్తున్న దృశ్యం: (ఫైల్ )

వార్త

అధికారానికి ఎదిగిన ఒక సామాన్యునిలో కన్పించే అహంకారం ప్రపంచంలో మరెక్కడా కన్పించదు.

-ఎసెన్‌బర్గ్

# నకిలీ మందుల చెలగాటం!


ఆరోగ్యమే మహాభాగ్యమన్నారు. ఆ ఆరోగ్యానికి సమతులాహారం, పరిశుభ్రమైన వాతావరణం, రక్షిత మంచినీరు అవసరం. కానీ ఇవి లోపిస్తుండడంతో ప్రజారోగ్యం ప్రశ్నార్థకంగా మారుతున్నది. మందుల వాడకం ఊహించని రీతిలో పెరిగిపోతున్నది. రకరకాల వ్యాధులు ప్రజారోగ్యంపై దాడి చేస్తున్నాయి. దీన్ని ఆసరాగా చేసుకొని నకిలీ, నాసిరకం మందులు తయారు చేసేవారు అంతకంతకు పెరిగిపోతున్నారు. దేశంలో వస్తున్న వ్యాధులకు వందల సంఖ్యలో మందులు సరిపోతాయని వైద్య నిపుణులే అంగీకరిస్తుంటే మరొకపక్క రోజురోజుకు కొత్త కొత్త పేర్లతో నాసిరకం మందులు మార్కెట్లో చెలామణి అవుతున్నాయి. భారతదేశంలో దాదాపు ఇరవైఐదువేల రకాల మందులు నమోదైతే అనధికారికంగా అరవై, డెబ్బై వేల వరకు చెలామణి అవుతున్నట్లు సమాచారం. ఔషధ నియంత్రణలో పటిష్టమైన విధానాలు నేటికీ రూపొందించకపోవడంతో నకిలీ, నాణ్యతలేని మందులు విస్తరించిపోతున్నాయి. స్వాతంత్ర్య అనంతరం దేశ ఆరోగ్య విధానాలకు దిశానిర్దేశనం చేసిన బోర్‌కమిటీ జనరిక్ మందులను ప్రోత్సహించాలని సిఫారు చేసింది. కానీ నేటికీ అవి పూర్తిగా అమలుకావడం లేదు. నకిలీ నాసిరకం మందులు నియంత్రణకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకుంటున్న చర్యలు నామమాత్రంగా మిగిలిపోతున్నాయి. చాలీచాలని సిబ్బంది, ఉన్న సిబ్బందితో కూడా సమర్థవంతంగా పని చేయించుకోలేకపోవడంతో ఈ పరిస్థితి దాపురిస్తున్నది. భారత పరిశ్రమల సమాఖ్య అంచనాల ప్రకారం దేశంలో నకిలీ, నాసిరకం మందుల వ్యాపారం, పది, పదిహేను వేల కోట్ల రూపాయలు ఉండవచ్చునని అంచనా. గతంలో సిబిఐ చేసిన దాడుల్లో కూడా దేశంలోని అనేకనగరాల్లో పెద్దఎత్తున నకిలీ మందులు పట్టుబడ్డాయి. భారత్‌తో సహా ఆర్థికంగా అభివృద్ధిచెందుతున్న దేశాల్లో విక్రయిస్తున్న మందుల్లో పదిశాతానికిపైగా నకిలీవేనని ప్రపంచ ఆరోగ్య సంస్థ ఏనాడో హెచ్చరించింది. అంతేకాదు గత యేడాది దేశవ్యాప్తంగా మార్కెట్లోకి వచ్చిన వాటిల్లో మూడుశాతం పైగా ఔషధాలు నాసిరకమని, 0.29 పూర్తిగా నకిలీవని సాక్ష్యాత్తు కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ ఇటీవలనే వెల్లడించింది. మందుల్లో నాణ్యత దెబ్బతినడం వల్ల ఎన్నో దారుణాలు జరుగుతున్నాయి. ఎందరో ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. మరెందరో రోగాలబారినపడి శాశ్వతంగా మంచానికే పరిమితమై కృంగికృశించి అసువులు బాస్తున్నారు. గతంలో ముంబయిలో ఒక ప్రముఖ ఆస్పత్రిలో 'మానిటాల్' అనే మెదడువాపుకు వాడే మందులో 'డైఇథిలిన్ గ్లైకాల్' అనే ద్రావకం కల్తీ జరిగింది. దాంతో ఏకంగా పధ్నాలుగు మంది మరణించారు. తయారీలో నిర్లక్ష్యమే ఈ కల్తీకి కారణమని దేశవ్యాప్తంగా అప్పట్లో నిరసనలు వెల్లుబుకాయి. ప్రభుత్వం జస్టిస్ లెంటిన్ కమిషన్ నియమించింది. మంత్రిత్వస్థాయి మొదలు దిగువస్థాయి వరకు ఆరోగ్య ఔషధ విభాగాల్లోని లొసుగులను, వైఫల్యాలను ఎత్తిచూపుతూ లెంటిన్ నివేదిక సమర్పిస్తూ ఆ మరణాలకు ప్రభుత్వానిదే బాధ్యత అని తేల్చారు. కానీ ఆనాటి పాలకులు దానిని అంతగా పట్టించుకోలేదు. ఫలితంగా అదే 'డైఇథిలిన్ గ్లైకాల్' కలిసిన పారాసిటమాల్ అనే జ్వరం సిరప్, మరో దగ్గు మందుతో కలిపి వాడటం వల్ల ఢిల్లీలో ముప్పైమూడు మంది పిల్లలు మరణించారు. అమెరికాలో ఆ మందును అంతకుముందు ఎప్పుడో ఎనిమిది దశాబ్దాల క్రితమే నిషేధించారు. కానీ మన దేశంలో కల్తీమందులపై చర్యలు తీసుకోవడానికి చట్టం ఉన్నా త్రికరణశుద్ధిగా అమలు చేయడం అధికారులకు సాధ్యం కావడం లేదు. నకిలీ మందుల వల్ల జరిగే దుష్పరిణామాలు అన్నీఇన్నీ కావు. జబ్బుతగ్గకపోతే వైద్యుడి వైఫల్యమా? ఉపయోగించిన మందుల వైఫల్యమా? అన్నది అర్థంకాదు. వైద్యుడు సరైన రోగనిర్ధారణ చేసినా, నాసిరకం మందులు వాడితే జబ్బుతగ్గక మరిన్ని పరీక్షలవైపు ఇతర మందులవైపు మొగ్గుచూపుతారు. దీంతో ఆర్థికభారంతోపాటు ఆరోగ్యం కూడా దెబ్బతింటుంది. జ్వరం, దగ్గు మందుల్లో కల్తీ జరిగి ప్రాణం మీదకు తెచ్చిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. వైద్యులు రోగుల నుంచి వచ్చిన ఫిర్యాదుల ఆధారంగా ఔషధనియంత్రణ అధికారులు తనిఖీలు చేసి నమూనాలు సేకరించి పరీక్షలకు పంపించినా చర్యలు మాత్రం నామమాత్రంగానే మిగిలిపోతున్నాయి. ఔషధాల తయారీ నుంచి మార్కెట్లోకి చేరే వరకు అన్ని దశల్లోనూ నిఘా పెట్టేందుకు పటిష్టమైన వ్యవస్థను అందుబాటులోకి తేవాలి. అన్నింటికంటే మించి నాణ్యతానిర్ధారణ పరీక్ష కేంద్రాలను మరింతగా పెంచాలి. ప్రస్తుతం దేశంలో కేవలం నలభైఏడు ఔషధ తనిఖీ కేంద్రాలు, ఆరు కేంద్ర స్థాయి ప్రయోగశాలలు ఉన్నాయి. వాటిలో యేటా ఎనిమిదివేల నమూనాలు మాత్రమే పరీక్షిస్తున్నారు. వాటికి అదనంగా మరో ముప్పై పరీక్షా కేంద్రాలున్నా అవి కేవలం ఔషధాలను నకిలీవని గుర్తించగలుగుతున్నాయి. దేశ అవసరాలకు అనుగుణంగా ఈపరీక్షా కేంద్రాలను పెంచాలి. నకిలీ, నాసిరకం ఔషధాలు తయారు చేసి, దిగుమతి చేసుకొని మనుషుల ప్రాణాలతో చెలగాటం ఆడేవారికి పదేళ్ల నుంచిగరిష్టంగా యావజ్జీవకారాగార శిక్ష విధించే ప్రతిపాదనకు చట్టబద్ధత కల్పించాలి. కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు సమన్వయంతో కలిసికట్టుగా యుద్ధ ప్రాతిపదికపై ఈనకిలీ, నాసిరకం మందుల వ్యాపారానికి అడ్డుకట్టవేయకపోతే ఎందరో అమాయకుల ప్రాణాలు గాలిలో కలిసిపోతాయి.

బహిరంగంగా కనిపించే మురికి గుంటలకన్నా, మనసులో మాలిన్యంగల వక్తుల వల్లే జాతికి ప్రమాదం.



డా॥రాధాకృష్ణన్

పువ్వును కాని, సీతాకోక చిలుకను గాని రూపాన్ని బట్టి నిర్ణయించు. కానీ మనిషి విషయంలో మాత్రం అలా చేయకు.



రవీంద్రనాథ్ ఠాగూర్

## ప్రజావాక్కు

### కొత్త పంచాయతీలకు గూడు కరవు

పాలన సౌలభ్యం క్షేత్రస్థాయిలో గ్రామాల అభివృద్ధి చేయాలనే ఉద్దేశ్యంతో 500 జనాభా ఉన్న తండాలు, గిరిజన ఆవాసాలను తెలంగాణ ప్రభుత్వం 2018లో కొత్త పంచాయతీలుగా ఏర్పాటుచేసింది. పంచాయతీల పునర్విభజనలో భాగంగా అన్ని జిల్లాల్లో పంచాయతీలుండగా వానికిగూడు లేదు. ఇందులో పంచాయతీలను కొత్తగా ఏర్పాటు చేసింది. కొత్తగా ఏర్పాటు చేసిన పంచాయతీలకు దేనికి పక్కా భవనం లేకపో వడంతో ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లోనే సర్పంచులకు మరో సీటుకేటాయించి పరిపాలన సాగిస్తున్నారు. ఇలా అంగన్‌వాడి సెంటర్‌లు, పాఠశాలల్లోనే పంచాయతీ నిర్వహించడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికీ అయినా కొత్త పంచాయతీలకు శాశ్వత భవనాలు నిర్మించాలి.

-కామిడి సతీష్, భూపాలపల్లిజిల్లా

### ఇథనాల్ తయారీపై భయాందోళనలు

ఇథనాల్ తయారు చేయడం ద్వారా పెట్రోల్ ధరలు తగ్గించవచ్చని పరిశ్రమలు ఏర్పాటుచేస్తున్నారు. ఇథనాల్‌కు అవసరమైన ముడిసరుకు ఏమిటి, ఏయే పదార్థాల ద్వారా తయారు చేస్తారనే అనుమానం ప్రజల్లో వెంటాడుతుంది. మొక్కజొన్న, బియ్యం, చెరకు, పంటల వ్యర్థాల నుండి తయారవుతుందని, ఇథనాల్ నుండి లిక్కర్ కూడా తయారు చేస్తారని పుకార్లు, షికార్లు చేస్తున్నాయి. వినియోగించిన వ్యర్థాలను భూమిలోకి పంపించడం ద్వారా భూగర్భజలాలు కలుషితమవుతాయని, అనారోగ్యం పాలౌతామని స్థానిక ప్రజలు ఆందోళన చెందుతున్నారు. పరిశ్రమలను ఏర్పాటుచేయడానికి చూపించిన ఉత్సాహం, ప్రజలలో రేకెత్తుతున్న అనుమానాలను తీర్చడంలో శ్రద్ధ చూపడంలేదు. ప్రజల్లో నెలకొన్న అయోమయాన్ని పాలకులు, అధికారులుతొలగించిన అనంతరం పరిశ్రమఏర్పాటు చేయాలి.

-యర్రమోతు ధర్మరాజు, ధవళేశ్వరం

### గడపగడపకు కార్యక్రమాలు రద్దు చేయాలి!

రాష్ట్రంలో పాలకపక్షం తలపెట్టిన గడపగడపకు కార్యక్రమంలో ప్రజలు తమసమస్యలు పరిష్కరించాలని వేడుకుంటుంటే నేతలు పరుష పదజాలంతో దూషిస్తున్నారు. స్త్రీలను హేళనగా మాట్లాడుతూ కించపరుస్తున్నారు. ఈ పరిణామాలతో రాష్ట్రంలో శాంతి భద్రతల సమస్య వచ్చే ప్రమాదం ఉంది. ఏదైనా జరగరానిది జరిగితే పోలీసులు బాధ్యతవహించవలసి ఉంటుంది. అందువలన క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ఆ కార్యక్రమాన్ని రద్దు చేయాలి. ఇందుకు పోలీసులు అవసరమైతే న్యాయస్థానం జోక్యం కోరాలి.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### బస్సుల్లేక విద్యార్థులు ఇబ్బందులు

గ్రామాల నుంచి మండల కేంద్రాలలోనికళాశాలలు, పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులు ఉదయం,సాయంత్రం వేళల్లో సమయానికి ఆర్టీసీ బస్సులు లేకపోవడంతో తీవ్రఇబ్బందులు పడుతున్నారు. ఫలితంగా గ్రామాల నుంచి విద్యార్థులు ఐదు నుంచి పది కిలోమీటర్లు ఆటోల్లో ప్రయాణం చేసి పాఠశాలకు హాజరు కావాల్సి వస్తుంది. ఆటోల్లో పరిమితికి మించి ఎక్కించుకోవడం, రహదారులన్నీ గుంతలమయంగా ఉండడంతో పాఠశాలకు సరైన సమయంలో హాజరు కాలేకపోతున్నారు. దీంతో మొదటి పీరియడ్ తరగతులను కోల్పోతున్నారు. ఆటో ఛార్జి కింద నెలకు రూ.800నుంచి రూ.1000 వరకు చెల్లిస్తున్నారు. ఆర్థిక భారంమోయలేని విద్యార్థులు పుస్తకాల సంచులను మోసుకుంటూ రోడ్ల వెంట నడిచివెళ్లే దృశ్యాలు నిత్యం కనిపిస్తున్నాయి. ఆర్టీసీ అధికారులు స్పందించి పాఠశాల సమయవేళల్లో బస్సులు నడపాలని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కోరుతున్నారు.

-చల్లాచంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### రోడ్ల మరమ్మతులు చేపట్టాలి

జూన్ రెండవ వారం నుంచి కురిసిన భారీ వర్షాల కారణంగా రాష్ట్రంలో అసలే అధ్వాన్నస్థితిలో ఉన్న రహదారులు శిథిలావస్థకు చేరుకొని ప్రజలకునరకాన్ని చూపిస్తున్నాయి. ముందస్తు మాట అటుంచితే గతమూడేళ్లలోరోడ్ల మరమ్మతులు చేపట్టకపోవడం వలన ప్రస్తుత వర్షాలకు మరమ్మతులు చేయలేని స్థితికి చేరుకున్నాయి. వాటిమీద మోస్తరు వర్షం నీరు పారినా నిల్వ ఉండి స్విమ్మింగ్‌పూల్స్‌ను తలపిస్తున్నాయి. అధికశాతం రోడ్లపై వాహనాలు నడపలేని స్థితి కారణంగా ప్రమాదాల సంఖ్య ఎక్కువ అవుతోంది. ప్రజలకు ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల వారికి రోడ్ల కడగండ్లు తప్పడం లేదు. నీరు నిల్వకారణంగా దోమలు, ఈగలు ఇతర క్రిమికీటకాదులు ప్రబలుతూ అనేక వ్యాధులు విజృంభించడానికి కారణమవుతోంది.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### జర భద్రం

నేడుకొందరు స్వామీజీల ముసుగులో అమాయక ప్రజలను మోసగిస్తున్నారు. ప్రజల బలహీనతలను ఆసరాగా చేసుకొని వాళ్లని భయపెట్టి ఏవో పూజలు, శాంతులు చేయాలంటూ కల్లబొల్లి మాటలు చెబుతూ, డబ్బులు గుంజుతున్నారు. ఇంకొందరు వాళ్లపైన ఆకృత్యాలకు పాల్పడుతున్నారు. కాబట్టి ప్రజలు అటువంటి వారు చెప్పే మాయ మాటల వలలో చిక్కుకోవద్దు.

-నిమ్మగడ్డ కృష్ణ, హైదరాబాద్

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఇవిఎంల చుట్టూ అంతరంగాలు!

**కౌంటింగ్ దగ్గరకు వచ్చేకొద్దీ టెన్షన్ మరింత పెరుగుతుంది. పోటీలో ఉన్న అభ్యర్థులే కాదు పార్టీ నేతలు,సహచరులు, కుటుంబ సభ్యులు, అభిమానులు పడుతున్న టెన్షన్ వర్ణనాతీతం. ఎక్కడికి వెళ్లినా, ఎవరిని కదలించినా మునుగోడు ఎన్నికల ముచ్చటే తప్ప మరో ప్రశ్నకు తావులేకుండాపోతున్నది. ఏ పార్టీ గెలుస్తుందనే ప్రశ్నలే. పలానా పార్టీ గెలిచే అవకాశం లేదని చెబితే అలాఎందుకని లెక్కలు వేసి, వాదనలు వినిపించి ఏదో ఒకటి, రెండు శాతం ఓట్ల మెజార్టీతోనైనా గెలవదా! గెలుస్తాడనే విధంగా మెప్పించి, ఒప్పించి సంతృప్తిచెందుతున్నారు; ఇక రాజకీయపరిశీలకులు, పత్రికా విలేకరులు, కేంద్ర,రాష్ట్ర నిఘా విభాగం అధికారులు ఎవరికి తోచిన అంచనాలు వారు వేసి జనం మీదకు వదులుతున్నారు.**

దామెర్ల సాయిబాబ

టెన్షన్..టెన్షన్. అందులోనూ మామూలు టెన్షన్ కాదు. కొందరు రాజకీయ నాయకులకు, బెట్టింగ్ రాయుళ్లకు నరాలు చిట్లిపోయే టెన్షన్. ఒకటి, రెండు గంటలు కాదు. ఏకంగా దాదాపు యాభై గంటలకుపైగా టెన్షన్ భరించడమనేది మామూలు విషయం కాదు. అది అనుభవించేవారికే తెలుస్తుంది. దేశమంతా ఒక ఎత్తు అయితే తెలంగాణలో మునుగోడుకు జరిగిన ఉప ఎన్నికల ఫలితాలపై పెరుగుతున్న టెన్షన్ అంతా ఇంతా కాదు. గురువారం రాత్రి పోలింగ్ ముగిసినప్పటి నుండి కొందరు రాజకీయ నాయకులు పడిన,పడుతున్న మానసిక సంఘర్షణ మాటల్లో వర్ణించలేం. టెన్షన్ తగ్గించుకునేందుకు ఎన్నెన్నో ప్రయత్నాలు చేస్తున్నా, పుణ్యతీర్థాలకు వెళ్తున్నా మనస్సును మరల్చేందుకు ఎంత ప్రయత్నించినా వారి అంతరంగాలు మాత్రం ఇవిఎంల చుట్టే తిరుగుతున్నాయి. గురువారం రాత్రి నుంచే లెక్కల మీద లెక్కలు, అంచనాలమీద అంచనాలు కాగితాలపై వేయడం, చించడం, అటూఇటూ తిప్పి తమకు అనుకూలంగా తయారు చేసుకోవడం, గెలుపు మనదే అన్నట్లు తాత్కాలికంగా తృప్తిచెందడం, మరుక్షణంలోనే అనుమానం, ఇతరులు వేసిన లెక్కలపైనే కాదు తాము రాత్రింబవళ్లు వేసుకున్న లెక్కలపైనే సందేహం. ఇక సెల్‌ఫోన్లకు విరామం లేకుండాపోతున్నది. అనుచరులకు, అభిమానులకు, కార్యకర్తలకు నిర్విరామంగా ఫోన్ చేయడం, బూత్‌ల వారిగా ఓట్ల వివరాలు సేకరించడం, తమ పార్టీకి ఎన్ని ఓట్లు పడిఉంటాయో వివరాలు తెలుసుకోవడం, అడిగిందే అడగడం, వారు చెప్పేమాటలతో సంతృప్తి చెందడం. మళ్లీ అంతలోనే అనుమానం. ప్రత్యర్థిపార్టీ లెక్కలు ఎలా ఉన్నాయో ఆరాతీయడం. ఆదివారం మధ్యాహ్నం వరకు ఈ టెన్షన్ భరించాల్సిందే. అంతేకాదు కౌంటింగ్ దగ్గరకు వచ్చేకొద్దీ టెన్షన్ మరింత పెరుగుతుంది. పోటీలో ఉన్న అభ్యర్థులే కాదు పార్టీ నేతలు, సహచరులు, కుటుంబ సభ్యులు, అభిమానులు పడుతున్న టెన్షన్ వర్ణనాతీతం. ఎక్కడికి వెళ్లినా, ఎవరిని కదలించినా మునుగోడు ఎన్నికల ముచ్చటే తప్ప మరో ప్రశ్నకు తావులేకుండాపోతున్నది. ఏ పార్టీ గెలుస్తుందనే ప్రశ్నలే. ఫలానా పార్టీ గెలిచే అవకాశం లేదని చెబితే అలా ఎందుకని లెక్కలు వేసి, వాదనలు వినిపించి ఏదో ఒకటి, రెండు శాతం ఓట్ల మెజార్టీతోనైనా గెలవదా! గెలుస్తాడనే విధంగా మెప్పించి, ఒప్పించి సంతృప్తి చెందుతున్నారు. ఇక రాజకీయ పరిశీలకులు, పత్రికా విలేకరులు, కేంద్ర,రాష్ట్ర నిఘా విభాగం అధికారులు ఎవరికి తోచిన అంచనాలు వారు వేసి జనంమీదకు వదులుతున్నారు. వాట్సాప్‌లు అందుబాటులో ఉండడంతో అంచనాలకు అదుపు లేకుండాపోతున్నది. ఇక ఇవి చాలదన్నట్లు ఎవరికి వారు సొంత సర్వేలు చేయించుకొని లెక్కలు వేసుకొని సంతృప్తిచెందుతున్నారు. మరికొన్ని ఏజెన్సీలు సర్వేలు చేసి అంచనాలు ప్రకటిస్తున్నాయి. ఆదివారం ఫలితాలు వెలువడనున్న దశలో సర్వేలతో, అంచనాలతో ఆడుకోవడం ఎంతవరకు సమంజసమో విజ్ఞతతో ఆలోచించాలి. ఈదశలో వారు ప్రకటించిన అంచనాల ఫలితాలు తారుమారు అయితే వారి పరిస్థితి ఏంటి? బాధ్యతగల పదవుల్లో ఉన్న నేతలు సైతం ఈ సర్వేలపై మాట్లాడడం దురదృష్టకరం. ఎవరెన్ని సర్వేలు చేసినా అవన్నీ వాస్తవానికి ఏమేరకు దగ్గరగా ఉంటాయో చెప్పలేం. సాంకేతికంగా ఎంతో అభివృద్ధిచెందిన అమెరికా లాంటి దేశంలో మొదటిసారి డొనాల్డ్‌ట్రంప్ పోటీ చేసినప్పుడు ఆయన అధ్యక్షపీఠం అధిష్టిస్తారని ఒక్క సర్వే కూడా అంచనా వేయలేకపోయింది. తెలుగు రాష్ట్రాలకు సంబంధించి ఒక రాజకీయ నాయకుడు ఒకటి,రెండు సర్వేలతో అంచనాలు దాదాపు ఫలితాలకు దగ్గరగా ఉండడంతో ఆయన సర్వేలకు ఎక్కడలేని ప్రాధాన్యత వచ్చింది. ఆ తర్వాత ఆయన జరిపిన సర్వేలు అన్నీ ఘోరంగా విఫలం కావడంతో జీవితంలో సర్వేలు చేయనని, రాజకీయాల నుంచే విరమించుకుంటున్నానని ప్రకటించిఅన్నమాట ప్రకారం నిష్క్రమించారు. గతంలో ఎన్నోసార్లు అంచనాలలో అపార అనుభవం ఉన్న కొమ్ములు తిరిగిన పండితులు సైతం బోర్లపడిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. అలాని అన్ని సర్వేలు

## ఒక్క మాట

తప్పని చెప్పడం లేదు. కొన్నిసార్లు కరెక్ట్ అయిఉండవచ్చు. రకరకాల సర్వేలు వెల్లడయినప్పుడు ఏదో ఒక సర్వే నిజంకాక తప్పదు. ప్రస్తుతం మునుగోడులో ప్రధానంగా మూడుపార్టీలే పోటీపడుతున్నాయి. మూడింటిలో ఏదో ఒక పార్టీ గెలవక తప్పదు. ముఖ్యంగా టిఆర్ఎస్, బిజెపి మధ్యనే ప్రధానపోటీ ఉందని చెబుతున్నారు. కొన్ని సర్వేలు టిఆర్ఎస్‌కు అనుకూలంగా ఉంటే మరికొన్ని బిజెపికి అనుకూలంగా ఉన్నాయి. ఏదో ఒకటి కచ్చితంగా నిజం కాకతప్పదు. కరెక్ట్ అయిన వారు తమ సర్వేనే వాస్తవమని, పెద్దఎత్తున ప్రచారం చేసుకుంటారు. అంచనాలు తప్పినవారు రకరకాల కారణాలు వెతికి సమర్థించుకునే ప్రయత్నం చేస్తారు. ప్రజలు కూడా పెద్దగా పట్టించుకోరు. గతరెండుమూడు దశాబ్దాలుగా జరుగుతున్న తంతు ఇదే. మొత్తం మీద కొందరి నేతలకు కలలో కూడా ఇవిఎంలే కన్పిస్తున్నాయి. మునుగోడు ఓటర్లు మాత్రం ఈసారి చాలా గుంభనంగా ఉన్నారు. ఎవరు మీటింగులు పెట్టినా తండోపతండాలుగా వెళ్లారు. ఎవరు అడిగినా నీకే మా ఓటు అన్నారు. ఎవరు ఎన్ని డబ్బులు ఇచ్చినా తీసుకున్నారు. మరికొందరు ఎందుకు ఇంత తక్కువ ఇస్తున్నారని నిలదీశారు. ఓటు మాత్రం ఎవరికి వేశారో ఆ పరమాత్ముడికే తెలియాలి. ఎన్ని నిబంధనలు ఉన్నా, మరెంత నిఘా ఉన్నా పెద్దఎత్తునే డబ్బు వెదజల్లారు. మద్యం పారించారు. కోట్లాది రూపాయలు గుమ్మరించినా, వేలాది లీటర్ల మద్యం పారించినా మరొకపక్క తమకు అంతో,ఇంతో ఓటుబ్యాంకు ఉందని చెప్పుకున్నా కచ్చితంగా గెలుస్తామనే నమ్మకం లేదు. ఇచ్చిన డబ్బు ఓటర్లకు చేరిందా? మధ్యలోవాళ్లు భోంచేశారా?. ఒకవేళ చేరినా డబ్బు తీసుకున్నవారు మనకే ఓటు వేశారా? ప్రత్యర్థుల దగ్గర కూడా డబ్బులు తీసుకున్నారనే వార్తలు అన్ని పార్టీలను కలవరపరుస్తున్నాయి. ఈసారి మునుగోడులో కులాల వారీగా ఓట్లు చీలిపోయినట్లు చెప్తున్నారు. ఇది అంతగా పైకి కన్పించకపోయినా ఓట్ల రూపంలో డబ్బాల్లో చేరుకున్నట్లు చెప్తున్నారు. గతంలో ఈ కులాభిమానాలు నేతల అంతరంగాల్లో ఉన్నా బయటకు అంతగా బయటపడనిచ్చేవారు కాదు. సమాజంలో నిర్లక్ష్యానికి గురవుతూ అణగదొక్కబడుతున్న వర్గాలన్నింటిని ఏకం చేయాలనే ప్రయత్నం ఈసారి కూడా సఫలీకృతం కాలేదనే చెప్పొచ్చు. పథకాలు,పాపాలు పక్కనపెట్టి కొన్ని ప్రాంతాల్లో కుల ప్రాతిపదికపైన ఓటు వేసినట్లు చెప్తున్నారు. ఈ పరిస్థితుల్లో ఏ ఓటు ఎటో చెప్పలేని స్థితి. పైకి ఎంత గంభీరంగా కన్పించినా పత్రికావిలేకరుల సమావేశం పెట్టి తమపార్టీకే విజయం అని ఎవరికివారు చెప్పుకుంటున్నా ప్రతి నాయకుడిలో అనుమానం, భయం రాజ్యమేలుతున్నది. దీనికి తోడు ఇవిఎంల మీద కూడా అనుమానాలు పెరుగుతున్నాయి. ఇక ఈ ఉపఎన్నికపై కోట్ల రూపాయిలలో పందాలు పెడుతున్నారు. పొరుగునున్న ఇటు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక నుంచి కూడా వచ్చి కోట్లాది రూపాయలు బెట్టింగ్ కాస్తున్నారు. ఏపిలోని వైఎస్సార్ జిల్లాకు చెందిన దాదాపు యాభై మంది యువకులు పది, పన్నెండు కార్లల్లో వచ్చి మునుగోడు నియోజకవర్గంలో పలుప్రాంతాలను పర్యటించి ప్రజలతో మాట్లాడి అభిప్రాయాలను సేకరించారు. హైదరాబాద్ నుంచేకాక అటు విజయవాడ, కర్నూల్, తిరుపతి, నెల్లూరు ప్రాంతాలకు చెందిన వారు కూడా బెట్టింగ్‌లలో పాలుపంచుకుంటున్నారు. కొందరు క్రికెట్ బుక్కీలు రంగంలోకి దిగినట్లు చెప్తున్నారు. వాస్తవంగా ఈ ఉప ఎన్నికకు ఇంతటి ప్రాధాన్యత రాజకీయ పార్టీలే కల్పించాయని చెప్పొచ్చు. వారికున్న కారణాలు వారికి ఉండవచ్చు. దేశంలో ఆరు రాష్ట్రాల్లో ఏడు ఉప ఎన్నికలు జరుగుతున్నాయి. ఏ ఉప ఎన్నికకు కూడా ఇంతటి ప్రాముఖ్యత లేదు. అందులోనూ ఈ ఎన్నికలో గెలిచిన అభ్యర్థి పదవీకాలం యేడాదిలోపే. కాంగ్రెస్ అభ్యర్థి తప్ప బిజెపి, టిఆర్ఎస్ అభ్యర్థులు ఇద్దరూ ఎమ్మెల్యే పదవులు అనుభవించిన వారే. ఎన్నికలు వారికి కొత్తేమీకాదు. ఈఎన్నికల్లో ప్రచారం కోసం బిజెపి తరపున కేంద్రమంత్రులు, బడానేతలు, టిఆర్ఎస్ తరపున ముఖ్యమంత్రితోసహా మంత్రులు, శాసనసభ్యులు, కార్పొరేషన్ చైర్మన్‌లు ఒక్కరేమిటి పెద్దలందరూ రోజులతరబడి అక్కడే మకాం వేసి ప్రచారంచేశారు. ఎన్నికలు జరిగిన తీరు చూస్తే ప్రజాస్వామ్యం ఎలా వర్ధిల్లుతున్నదో మునుగోడు ఎన్నికను ఉదహరించవచ్చు.

# గ్రహణం మొర్రికి అవగాహనే మందు

రావుశ్రీ

రెండువేల పంతొమ్మిదిలో గుర్‌గావ్ హర్యానాలో ఒక ఆస్పత్రిలో గ్రహణం మొర్రితో పుట్టిన శిశువును, కన్న తల్లిదండ్రులే ఆస్పత్రిలో వదిలివేసిన సంఘటన నేటికీ చాలా మంది మదిలో మెదులుతూనే ఉండవచ్చు. ఇటువంటి సమస్యలతో బాధపడుతున్న పిల్లలు,వారి తల్లిదండ్రులు అనుభవిస్తున్న బాధ వర్ణనాతీతం. తాజా గణాంకాల ప్రకారం మనదేశంలో ప్రతీ సంవత్సరం 35వేల మందికిపైగా గ్రహణం మొర్రి (చీలిక పెదాలు, చీలిక అంగటి)తో పుడుతున్నారు అని నివేదికలు చెబుతున్నాయి. గత నెల అక్టోబర్ 2022 తాజా రిపోర్ట్ ప్రకారం గ్రహణం మొర్రితో పుట్టిన ఐదు సంవత్సరాలలోపు పిల్లలు,అదే వయస్సులో ఉన్న ఇతర పిల్లలతో పోలిస్తే సుమారు ఒకటిన్నర శాతం పోషకాహారం లోపంతో బాధపడుతున్నారు అని తెలిపింది. తల్లిపాలు తాగడానికి, ఇతర ఆహారం తీసుకోవడానికి గ్రహణం మొర్రి వలన వచ్చిన చీలిక పెద్ద ఆటంకంగా ఉంటూ పిల్లల పట్ల శాపంగామారింది. తద్వారా సరైన ఆహారం లేక వయస్సుకు తగ్గట్టు బరువు లేక, వయస్సుకు తగ్గట్టు ఎత్తులేక బాధపడుతున్నారు అని ఇన్స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ మెట్రిక్స్ అండ్ ఎవాల్యూషన్ వాషింగ్టన్ స్కూల్ ఆఫ్ మెడిసిన్, స్మైల్ ట్రైన్ సంస్థలు వెల్లడించాయి. గ్రహణ మొర్రి సమస్యలతో బాధపడుతున్న వారికి ఐదు సంవత్సరాల వయస్సులోపు సరైన సమయంలో వైద్యసహాయం అందిస్తే 3వ వంతు మరణాలు అరికట్టవచ్చు. గత జన్మలో చేసిన పాపాలు ఫలితం అని,గ్రహణ సమయంలో బయట తిరుగుటచే గ్రహణమొర్రి వచ్చింది అని



నేటికీ దేశవ్యాప్తంగా అపోహాలతో ప్రజలు ఉండుట శోచనీయం. అయితే నేడు 21వ శతాబ్దంలో ప్రపంచం అనేక రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ ఉన్నా ప్రస్తుత సమయంలో మూఢనమ్మకాలు విడనాడాలి. శాస్త్రీయ పద్ధతిలో ఆలోచన చేయాలి. ఆధునిక మానవుడు సమస్యల పరిష్కారానికి శాస్త్రసాంకేతిక పరిజ్ఞానంతో ముందుకు సాగాలి. గ్రహణ మొర్రి చీలిక ఏర్పడటానికి ప్రధాన కారణం గర్భిణీ సమయంలో సరైన పోషకాహారం తీసుకోకపోవడం, జన్యుపరమైన లోపాలు అని వైద్యులు చెపు తున్నారు. ధూమపానం, మద్యపానం, మానసిక ఒత్తిడి, ట్రూమా వంటి వలన కూడా గ్రహణ మొర్రి చీలిక ఏర్పడటానికి కారణం అని డాక్టర్లు చెబుతున్నారు. బాల్యవివాహాలు కారణం. చిన్నతనంలో పెళ్లిళ్లు చేయడం వలన, ఇంకా ఆ బాలిక శరీరం గర్భం ధరించుటకు అనుకూలంగా లేకపోవడంతో పుట్టే పిల్లలు రకరకాల లోపాలతో జన్మిస్తున్నారు అని వైద్యనిపుణులు చెబుతున్నారు. కనీసం వివాహ వయస్సు వచ్చేవరకు వివాహాలు చేయకుండా తల్లిదండ్రులు ఇకనైనా మేల్కొనాలి. రైట్స్ ఆఫ్ పర్సెన్స్ విత్ డిజెబిలిటి చట్టం 2016 ప్రకారం వీరికి అన్నిరకాల హక్కులు, భద్రత ఇవ్వబడుతుంది. వివక్షత చూపరాదు. ఈవిధంగా ప్రస్తుతం ఉన్న శారీరక వైఫల్యాలు, గ్రహణ మొర్రి వంటి దోషాలు తొలగించాలంటే ముందుగా తల్లిదండ్రులు మూఢవిశ్వాసాలు, మూఢనమ్మకాలు విడనాడాలి. గర్భిణీ సమయంలో వైద్యుని సలహా సూచనలు పాటించాలి. పోషకాహారం తీసుకోవాలి. శారీరక మానసిక ఒత్తిడి లేకుండా ఉండాలి. ధూమపానం, మద్యపానం విడనాడాలి. మంచి ఆహారంతో మంచి ఆరోగ్యం అని గ్రహించి ఆరోగ్యవంతమైన శిశువులకు జన్మనిచ్చుట ద్వారా గ్రహణ మొర్రి, శారీరక మానసిక వైఫల్యాలకు స్వస్తి పలకాలి.

# పార్టీల భవిష్యత్తు ప్రతిబింబించే మండలి ఎన్నికలు

కైలసాని శివప్రసాద్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కడప-కర్నూలు - అనంతపురం, చిత్తూరు-నెల్లూరు, ప్రకాశం- విశాఖపట్నం- విజయనగరం- శ్రీకాకుళం జిల్లా గ్రాడ్యుయేట్, ఉపాధ్యాయ నియోజకవర్గాలకు చెందిన ఐదుమంది ప్రస్తుత శాసనమండలి సభ్యుల పదవీకాలం 2023వ సంవత్సరం మార్చి 29న ముగియనుంది. గ్రాడ్యుయేట్ నియోజకవర్గాల నుండి పశ్చిమరాయలసీమకుచెందిన వెన్నుపూస గోపాల్‌రెడ్డి, తూర్పురాయలసీమకు చెందిన యండపల్లి శ్రీనివాసరెడ్డి, ఉత్తరాంధ్ర నుంచి పి.వి.ఎన్. మాధవ్, ఉపాధ్యాయ నియోజకవర్గాల నుండి పశ్చిమరాయలసీమకు చెందిన కత్తి నరసింహా రెడ్డి, తూర్పు రాయలసీమకు చెందిన విఠపు బాలసుబ్రహ్మణ్యంలు పదవీ విరమణ చేయనున్నారు. వెన్నుపూస గోపల్ రెడ్డి వై.యస్.ఆర్ కాంగ్రెస్‌పార్టీ నుంచి,పి.వి.ఎస్ మాధవ్ బిజెపినుంచి, కత్తి నరసింహా రెడ్డి ఇండిపెండెంట్‌గా, యండవల్లి శ్రీనివాసరెడ్డి, విఠపు బాలసుబ్రహ్మణ్యంలు ప్రోగ్రెసివ్ డెమాక్రిటిక్ ఫ్రంట్‌లకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఈ శాసనమండలి నియోజకవర్గాలలో ఎన్నికలప్రక్రియను కేంద్ర ఎన్నికల సంఘం ఇప్పటికే చేపట్టింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభకు జరగబోయే సాధారణ ఎన్నికలకు కేవలం 18 నెలల సమయం మాత్రమే ఉంది. అందువల్ల రాష్ట్రంలోని అన్నిపార్టీలకు ప్రతిష్టాత్మకంగా మారాయి. ఎన్నికలకు తొమ్మిదినెలల సమయం ఉండగానే అధికార వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ, ప్రధాన ప్రతిపక్షమైనతెలుగుదేశం పార్టీలు ఇప్పటికే పట్టభద్రుల స్థానాలకు తమఅభ్యర్థులను ప్రకటించారు. ఈ ఎన్నికలలో అత్యధిక మెజారిటీతో గెలుపొందిప్రజలతో తమ ప్రాభవం ఇంకా పెరిగిందని నిరూపించుకోవాలని వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉవ్విళ్లూరుతుంది. అదేవిధంగా తెలుగుదేశం పార్టీ కూడా ఈ ఎన్నికలలో ఎలాగైనా గెలిచి పూర్వవైభవం పొందేందుకు సర్వశక్తులు ఉపయోగిస్తుండడం గమనార్హం. ఉపాధ్యాయ నియోజకవర్గాల నుంచి సహజంగా వామపక్ష పార్టీల మద్దతు ఉన్న ప్రోగ్రెసివ్ డెమొక్రటిక్ ఫ్రంట్ అభ్యర్థులు లేదా ఇండిపెండెంట్ అభ్యర్థులు విజయం సాధిస్తుంటారు. ఈ ఎన్నికలలో మాత్రం ఉపాధ్యాయ నియోజకవర్గాలలో తాము మద్దతు ఇచ్చే అభ్యర్థులను గెలిపించుకోవాలని ప్రధాన రాజకీయ పార్టీలు పావులు కదుపుతున్నాయి. పట్టభద్రుల నియోజకవర్గాలలో పశ్చిమ రాయలసీమ నియోజకవర్గం నుంచి వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ తరపున ప్రస్తుత శాసన మండలి సభ్యులైన వెన్నుపూస గోపాల్ రెడ్డి తనయుడు వెన్నుపూస రవీంద్రరెడ్డి, తెలుగుదేశం పార్టీ తరపున భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి,తూర్పు రాయలసీమ నియోజకవర్గంనుంచి వై.యస్.ఆర్‌సిపి తరపున గూడూరు పట్టణానికి చెందిన శ్యామ్ ప్రసాద్ రెడ్డి,తెలుగుదేశంపార్టీ తరపున కంచర్ల శ్రీకాంత్, ఉత్తరాంధ్రజిల్లాల నియోజకవర్గం నుంచి వై.యస్.ఆర్.సి.పి తరపున బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ యస్.సుధాకర్, తెలుగుదేశం పార్టీ తరపున గాదు చిన్నికుమారి లక్ష్మిలు ఎన్నికల బరిలో నిల్వనున్నారు. తమ అభ్యర్థులను త్వరలోప్రకటిస్తామని భారతీయ జనతాపార్టీ ఇటీవల ప్రకటించింది. జనసేనపార్టీ మాత్రం స్తబ్దుగా ఉంది. ప్రచారంలో అన్నిపార్టీలకన్నా తెలుగుదేశం పార్టీ ముందంజలో ఉంది. ఎన్నికల సంఘం ఓటర్లనమోదు ప్రకియ చేపట్టకమునుపే తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు వారివారి నియోజకవర్గాల్లో విస్తృతంగా పర్యటనలు చేశారు. పశ్చిమ రాయలసీమ టి.డి.పి అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి విన్నూతన ప్రచారానికి శ్రీకారంచుట్టారు. పశ్చిమ రాయలసీమ నియోజకవర్గంలో ఉన్న మూడు జిల్లాల్లోని టి.డి.పి ప్రజా ప్రతినిధులు, ఇంచార్జీల సహకారంతో అన్ని నియోజకవర్గాల్లో స్థానిక పట్టభద్రులతో సమావేశమైన నవంబర్ 7వ తేదీ లోపల ఓటర్లుగా నమోదు చేసుకొని తనను గెలిపించమని భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇదే పంథాను తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు కూడా అనుసరిస్తుండడం గమనార్హం. వై.యస్.జగన్‌మోహన్ రెడ్డి పాలనపై యువత, ఉద్యోగ, ఉపాధ్యాయుల్లో తీవ్రమైన అసంతృప్తి నెలకొన్నందువల్ల తమ విజయం నల్లేరు మీద నడకే అనే భావనతో టి.డి.పి అభ్యర్థులు ఉత్సాహంగా ప్రచారంలో పాల్గొంటున్నారు. అదేవిధంగా 2024లో తమదే అధికారం అనేభావనతో టి.డి.పి ప్రజాప్రతినిధులు ఇంచార్జీలు ఆ అభ్యర్థులకు ఎటువంటి అమరికలులేకుండా సహకరిస్తున్నారు. అదే సమయంలో యువతను ఆకర్షించే నాయకత్వం లేకపోవడం, అధికార పార్టీ అభ్యర్థులను ఢీకొనే అర్థబలం లేకపోవడం తెలుగుదేశం పార్టీ బలహీన అంశాలు అని కచ్చితంగా చెప్పవచ్చు. దీని ప్రకారం తెలుగుదేశం పార్టీ అభ్యర్థుల విజయం ప్రభుత్వ వ్యతిరేకత ఓటుపైనే ఆధారపడినట్లు సుస్పష్టంగా తెలుస్తుంది. భారతీయజనతాపార్టీ కూడా ఓటర్ల నమోదు ప్రక్రియ చేపట్టింది. ఎన్నికల్లో పోటీ చేసి అభ్యర్థులను ఇంతవరకు ప్రకటించలేదు. ప్రస్తుత పరిస్థితుల్లో రాష్ట్రంలో భారతీయ జనతాపార్టీ ప్రభావం నామమాత్రంగాకూడా ఉండదు అనేది నిర్వివాదాంశం. జనసేన పార్టీతో పోటీచేస్తే ఈ ఎన్నికల్లో బిజెపి కొద్దిగా ప్రభావం చూపే అవకాశం ఉంటుంది. ఈ శాసనమండలి ఎన్నికల్లో జనసేన పార్టీ వ్యూహం అంతుచిక్కని అంశంగా మారింది. ఓటర్ల నమోదు ప్రక్రియలు జనసేన పార్టీ చేపట్టిన దాఖలాలు ఇప్పటివరకు లేవు. అదే విధంగా జనసేన పార్టీ అధిష్టానం ఈ ఎన్నికల గురించి స్పూరించిన సందర్భం కూడా లేదు. జనసేన పార్టీ మూలస్తంభం యువతే అని నొక్కి ఒక్కాణించవచ్చు. సమర్థవంతమైన యువకులు జనసేన పార్టీలోఅనేక మంది ఉన్నారు అనేది జగమెరిగిన సత్యం. అయినా అటువంటి యువత ప్రాతినిధ్యం వహించే పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల పట్ల జనసేన పార్టీ అధిష్టానం నిర్లక్ష్య వైఖరి అవలంబించడం ఆశ్చర్యకరం. ఈ ఎన్నికల్లో జనసేన పార్టీ పోటీచేయకుంటే అది కచ్చితంగా రాజకీయ తప్పిదమే అవుతుంది. ఎన్నికల సమయంలో తమ ఓటు బ్యాంకు నిర్వీర్యంకాకుండా పటిష్టపరచుకోవలసిన బాధ్యత ప్రతి రాజకీయ పార్టీపై ఉంటుంది. అదే సమయంలో కొందరిని దూరం చేసుకోవాల్సిన పరిస్థితి జనసేన స్వయంగా కల్పించినట్లు అవుతుంది. కనుక ఈ ఎన్నికల్లో పోటీ చేయకుండా లేక ఏదో ఒక పార్టీకి మద్దతు తెలుపవలసిన బాధ్యత కచ్చితంగా జనసేనానిపై ఉంది. ఉమ్మడి 13 జిల్లాల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తొమ్మిది జిల్లాల్లో జరగబోయే ఈ శాసన మండలి ఎన్నికలు అధికార వైయస్.ఆర్.కాంగ్రెస్ పార్టీకి జీవన్మరణ సమస్యతో కూడిన ఎన్నికలని చెప్పడంలో ఎటువంటి సందేహంలేదు. మూడున్నర సంవత్సరాల పరిపాలనకు, ముఖ్యమంత్రి తీసుకుంటున్న మూడు రాజధానులు లాంటి నిర్ణయాలకు ఈ ఎన్నికలు ఒకరకంగా రెఫరెండంగా భావింపవచ్చు. అదే విధంగా పట్టభద్రులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు, మేధావులు ఈఎన్నికల్లో సూచించే విజయమే 2024లో జరగబోయే సాధారణ ఎన్నికల్లో పునరావృతం అవుతుంది అనడంలో ఎటువంటి సందేహం లేదు.

# ఉద్యోగుల పింఛన్ సవరణలకు సుప్రీం సమర్ధన




**న్యూఢిల్లీ, నవంబరు 4:** ఉద్యోగులు పింఛన్ సవరణ పథకం 2014ను చట్టపరంగాను చెల్లుబాటయ్యేదిగా సుప్రీంకోర్టు సమర్ధించింది. ప్రస్తుత సభ్యులకు సంబంధించిన పథకంలో కొన్ని నిబంధనలను కూడా వెల్లడించింది. పింఛన్‌జీతం నిర్ణయంపై 2014 సవరణలను రద్దుచేస్తూ కేరళ, రాజస్థాన్, ఢిల్లీ హైకోర్టులు తీసుకున్న నిర్ణయాలను సవాల్‌చేస్తూ ఇపిఎఫ్‌ఒ దాఖలుచేసిన అప్పీలుపై భారత ప్రధాన న్యాయమూర్తి యుయులలిత్‌నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం శుక్రవారం తరీఉ్పను వెలువరించింది. 1995నాటి ఉద్యోగుల పింఛన్‌పథకం అనుసరించి ఈ సవరణ స్కీం చెల్లుబాటయ్యేదేనని సమర్ధించింది. 2014 ఆగస్టు 22న ధృవీకరించిన ఈ పింఛన్‌స్కీమ్‌కు 1300 కంపెనీలు, సంస్థలతోకూడిన భవిష్యనిధిసంస్థ జాబితాలోనిమినహాయింపుపొందిన సంస్థల ఉద్యోగులకుసైతం వర్తిస్తాయని కోర్టు వెల్లడించింది. సాధారణసంస్థల సిబ్బందిక ఇసంబంధించిన పద్ధతిని కూడా అన్వయింపచేస్తామని వివరించింది. 1995 నవంబరు 16 నాటికి 1952 ఉద్యోగుల ప్రావిడెంట్‌ఫండ్ స్కీంలో సభ్యత్వం పొందిన ప్రతి ఉద్యోగి ఇపిఎస్‌ని పొందవచ్చని సూచించింది. ఇపిఎస్ 1995యొక్క ముందుగా సవరించిన సంస్కరణలో గరిష్ట పింఛన్‌జీతం గరిష్టంగా రూ.6500. ఏది ఏమయినా ఈపరిమితిన ఇమించి జీతాలున్న సభ్యులు తమ యజమానులతోపాటు వారి జీతాల్లో 8.33శాతంవరకూ ఇవ్వవచ్చని సూచించింది. ఆ తర్వాత సవరణలతో 6500 నుంచి 15వేలకు పెంచారు. ప్రస్తుత ఇపిఎస్ సభ్యులుగా ఉన్న ఉద్యోగులు మాత్రమే పింఛన్‌ఫండ్‌కు కొనసాగించవచ్చని కొత్తసవరణ తెచ్చారు. అలాగే కొత్తపింఛన్‌విధానం ఎంచుకోడానికి వారికి ఆరునెలలు వ్యవధినిచ్చారు. తర్వాత 15వేల పరిమితికి మించి జీతాలున్న సభ్యులకు వారు జీతంలో 1.16 శాతంచొప్పున విరాళంగా చెల్లించాల్సి వచ్చింది. ఉద్యోగి నిష్క్రమించే తేదీకి ముందు పింఛన్‌జీతం సగటున 12 నెలల జీతం. సవరణలు సగటు పింఛన్ గణన వ్యవధిని 12నెలలనుంచి 60నెలలకు పొడిగించాయి. పింఛన్ జీతం గణించడంలో ఎలాంటి తప్పులున్నాయని తాము భావించడంలేదని కోర్టు అభిప్రాయపడింది.

రాజ్యాంగంలోని 142వ అధికరనం ప్రకారం కోర్టు 2014 సెప్టెంబరు ఒకటవ తేదీ కటాఫ్‌తేదీని తొలగించింది. కోర్టు ఈ విషయంలో ఆర్‌సి గుప్తాకేసును సూచించింది.

ప్రయోజనకర పథకం ఇపిఎస్ 1995 వంటి దానిని కటాఫ్‌తేదీని ఉపయోగించి అనుమతించలేమని కూడా వ్యక్తంచేసింది. బెంచ్‌లో న్యాయమూర్తి జస్టిస్ అనిరుద్ధబోస్ తన తీర్పులో పింఛన్‌లోకి రావాల నుకునేవారు అదనంగా 1.16శాతం చెల్లింపులుచేయాల్సి ఉంటుందని వంఇ వరించారు. అంటే 15వేలకు జీతం మించి ఉన్నవారు మాత్రమే చేయాలని సూచించారు.

# శివసేన తక్సాలి నేత సుధీర్‌సూరి హత్య



## నిరసన ప్రదర్శనలో ఉన్న సూరిపై దుండగుడి కాల్పులు

**అమృత్‌సర్, నవంబరు 4:** పంజాబ్‌లోని హిందుత్వ అతివాద నాయకుడిని అత్యంత రద్దీ ప్రాంతంలోనే దుండగులు కాల్చి చంపేసారు. శుక్రవారంమధ్యాహ్నం జరిగిన ఈసంఘటన ప్రజల్లో భయాందోళనలను పెంచింది. సుధీర్‌సూరి చుట్టు డజనుమందికిపైగా పోలీసులు ఉన్నప్పటికీ సుధీర్ కాల్పులకు గురయ్యాడు. స్థానిక శివసేన తక్సాలి స్థానిక నేతగా ఉన్న సుధీర్ ఒక దేవాలయ నిర్వహణపై నిరసన వ్యక్తంచేస్తూ మందిరం ఎదుట ప్రదర్శన నిర్వహిస్తున్నారు. ఈకార్యక్రమంలో ఉన్నపుడే గుంపులోనుండి ఒక వ్యక్తి పిస్టల్‌తో ఐదుషాట్లు జరిపినట్లు తేలింది. సూరికి 12 మందిపోలీసుల రక్షణ కూడా ఉంది. దాడిచేసిన ఆగంతకుడిని సందీప్‌సింగ్‌గా గుర్తించారు. ఆసుపత్రికి చేర్చేలోగానే మృతిచెందాడు. దుండగుడినుంచి ఆయుధాన్ని కూడాస్వాధీనంచేసుకున్నారు. తదుపరి దర్యాప్తుకొనసాగిస్తున్నట్లు నగర పోలీస్ చీఫ్ కమిషనర్ అరున్‌పాల్‌సింగ్ తెలిపారు. ఆగంతకుడు మరో ముగ్గురుతోకలిసి ఒక ఎస్‌యువిలో ఈప్రాంతానికి వచ్చాడని, ఆతడు మినహా ఇతరులు తప్పించుకున్నట్లు కమిషనర్ తెలిపారు. సూరి రాజకీయనాయకుడు కాకపోయినా ఆతడి ఉద్రేకపూరితమైన ప్రసంగాలు, మతపరమైన సదస్సులు సోషల్ మీడియాలో కొన్ని సిక్ సంస్థలు, ఖలిస్తాన్ మద్దతుదారులకు వ్యతిరేకంగా ఉంటాయి. ఈ హత్యను మతపరమైన హత్యగా ముడిపెట్టవద్దని అందరూ శాంతియుతంగా ఉండాలని కమిషనర్ సూచించారు. మజిథారోడ్డులోని గోపాల్ మందిరం వద్ద సూరి కొందరితో వాగ్వాదానికి దిగారు. పవిత్ర విగ్రహాలను అపవిత్రంచేయడంపై ఆయన ఆగ్రహం వ్యక్తంచేసారు. దాడికి గంటముందే ఆయన ఫేస్‌బుక్‌లైవ్‌లో కనిపించారు. ప్రాచీన విగ్రహాలను సిగ్గులేకుండా చెత్తలోపడేసారని, ఇలాంటి అపవిత్ర పనులను ఎంతమాత్రం సహించబోమని హిందువులు ఈ ఘాతుకానికి పాల్పడినా ఉపేక్షించేదిలేదని ఆయన అన్నారు. ధర్నాలో ఆయన కూర్చున్న ప్రాంతంవైపునకే ఆగంతకుడు కాల్పులుజరిపాడు. గతమేనెలలోనే మరో ప్రముఖ వ్యక్తి పోలీస్ భద్రతలో ఉండగానే చనిపోయాడు. గాయకుడు సిద్ధుమూసేవాలా ను కూడా ఇదేపంథాలో హతమార్చారు. అతివాత మతనాయకులే సుధిసూరిని హతమార్చారని ఆయన సన్నిహితులు చెపుతున్నాఉ. 2016నుంచి 2017 మధ్యకాలంలో అకాలిదళ్ బిజెపి, కాంగ్రెస్ పాలనలో ఉన్న కాలంలో ఈ హత్యలు మరింతపెరిగాయని ఆరోపించారు. 2017లో లూథియానాకు చెందిన ఆరెస్సెస్ నేత రవీందర్ గోసైన్‌ను కాల్చింపారు. 2017 జూన్‌లోక్రిస్టియన్‌పాస్టర్ సుల్తాన్ మాసీని కూడా కాల్పులు జరిపి హత్యచేసారు. లూథియానా ఆర్‌ఎస్‌ఎస్ నేడ బ్రిగేడియర్ జగదీష్ గాగ్నేజాను కూడా జలంధర్‌లో కాల్చిచంపారు. కాగా హతుడు సుధీర్‌సూరిపై ఐదు విద్వేషపూరిత ప్రసంగాలుచేసారని కేసులునమోదయి ఉన్నాయి.

# గుజరాత్ ఆప్ సిఎం అభ్యర్ధి ఇసుదాస్ గాధ్వి



**అహ్మదాబాద్, నవంబరు 4:** గుజరాత్ అసెంబ్లీ ఎన్నికలకోసం ఆమ్ ఆద్మీపార్టీ తన దూకుడును పెంచింది. పంజాబ్‌తరహాలోనే ప్రజల నుంచే అభిప్రాయసేకరణ జరిపి ముఖ్యమంత్రి అభ్యర్ధిని ప్రకటించింది. టివి జర్నలిస్టుగా జీవి తంప్రారంభించి రాజకీయా ల్లోకి వచ్చిన జర్నలిస్టు ఇసుదాస్ గాధ్విని ఎంపికచేసింది. ఆప్ జాతీయ జాయింట్ జనరల్ సెక్ర టరీగా పనిచేస్తున్నారు. రాష్ట్రంలో ఆప్‌కు ప్రధాన ప్రతి నిధిగా ఉన్నారు. ఢిల్లీముఖ్య మం త్రి ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్‌కేజ్రీవాల్ గధావి పేరును ప్రకటించారు. గుజరాత్ అసెంబ్లీఎన్నికల్లో ముఖ్యమంత్రి అభ్యర్ధిగా ఆయనే అవుతారని ప్రకటించారు. బిజెపికి అత్యంత పటిష్టమైన పట్టు ఉన్న రాష్ట్రం కావడం, ప్రధానిమోడీ, హోంమంత్రి అమిత్ షాల స్వరాష్ట్రం కావడంతో ఇపుడు గుజరాత్‌పైనే ఫోకస్‌పెంచి ఒక విధంగా కేజ్రీవాల్ బిజెపికి సవాల్ విసురుగుతున్నారు. గాధ్వి ఆప్‌లో గత ఏడాదే చేరారు. స్థానిక గుజరాత్ న్యూస్ ఛానల్ విటివి ఎడిటర్‌గా పనిచేసారు. మహామంతన్ అనే సాయంకాలపు షోద్వారా ఆయన బహుళ ప్రాచుర్యంలోకి వచ్చారు.

# ఐకెపి నాలెడ్జ్ పార్క్, ఫ్లూరల్ టెక్నాలజీతో వి.ఐ.టి, ఎపి ఒప్పందం

**చెన్నై, నవంబరు 4 ప్రభాతవార్త:** హెచ్ఐసిసిలో గురువారం జరిగిన ఇంటర్నేషనల్ నాలెడ్జ్ మిలీనియం కాన్ఫరెన్స్ (ఐకెఎంసి) 2022లో వి.ఐ.టి–ఏపి విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎస్.వి.కోటారెడ్డి మరియు ఐకెపి ప్రైమ్ చైర్మన్ దీపన్విత చటోపాధ్యాయ ఎంఒయుపై సంతకం చేశారు. ఈ అవగాహన ఒప్పందం స్టార్టప్ ప్రమోషన్, మేధో సంపత్తి వాణిజ్యీకరణ మరియు ఇంక్యుబేషన్ నిధులపై దృష్టి సారిస్తుంది. అదే విధంగా సంయుక్తంగా ఈవెంట్‌లు, సమావేశాలు మరియు శిక్షణా వర్క్‌షాప్‌లను నిర్వహించడానికి అంగీకరించాయి. వి.ఐ.టి–ఏపి విశ్వవిద్యాలయం మరియు ప్రొడక్ట్ లైఫ్‌సైకిల్ మేనేజ్‌మెంట్ మరియు ఎంటర్‌ప్రైజ్ సాఫ్ట్‌వేర్ సర్వీస్‌లో ఎమర్జింగ్ లీడర్ అయిన ఫ్లూరల్ టెక్నాలజీ ప్రైవేట్ లిమిటెడ్‌తో అవగాహనా ఒప్పందం కుదుర్చుకుంది. ఈ అవగాహనా ఒప్పందం ద్వారా మెకానికల్ స్కూల్ విద్యార్థులకు శిక్షణ మరియు ప్లేస్‌మెంట్ కల్పించడం, సాంకేతిక అభివృద్ధి, అధ్యాపకులు మరియు విద్యార్థుల కోసం ప్రాజెక్టులు మరియు ఆవిష్కరణ మరియు ఉత్పత్తి అభివృద్ధిని ప్రోత్సహించడానికి సంయుక్తంగా ఈవెంట్‌లను నిర్వహించడానికి దోహదపడుతుంది. ఈ సందర్భంగా డాక్టర్ ఎస్.వి.కోటారెడ్డి మాట్లాడుతూ ఐకెపికి బలమైన నెట్‌వర్క్‌తో, ఉత్పత్తి మరియు అభివృద్ధి మరియు ప్రచారంలో అపారమైన అనుభవం ఉన్నందున, విఐటి–ఏపి విశ్వవిదా ్యలయం యొక్క ఆవిష్కరణ మరియు ఇంక్యుబేషన్లకు సహకారం అందిస్తుందని పేర్కొన్నారు. ఫ్లూరల్ టెక్నాలజీ సీఈఓ సునీల్ వర్మ మాట్లాడుతూ పరిశ్రమ ప్రక్రియలపై విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం మరియు పరిశ్రమకు సిద్ధంగా ఉన్న శిక్షణ పొందిన సిబ్బందిని రూపొందించడం ఈ అవగాహనా ఒప్పంద లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సునీల్ సవరం, భానుప్రకాష్ వర్ల, డాక్టర్ అమీత్ చవాన్ పాల్గొన్నారు.

# నెతన్యాహూ విజయంతో ఇజ్రాయెల్‌పై రాకెట్ దాడులు

**జెరూసలేమ్, నవంబరు 4:** ప్రధానిగా బెంజిమన్ నెతన్యాహూ మరోసారి అధికారం చేపట్టడం ఖాయమైన వెంటనే ఇజ్రాయెల్‌పై రాకెట్ దాడులు మొదలయ్యాయి. గురువారం ఈ దాడులు జరిగినట్లు సమాచారం. గాజాపట్టీ నుంచి నాలుగు రాకెట్లను ఇజ్రాయెల్‌పైకి ప్రయోగించారు. వీటిల్లో ఒక్కదానిని ఐరన్‌డోమ్ వ్యవస్థ అడ్డుకొంది. ఈ దాడులకు ఇస్లామిక్ జిహాద్ సంస్థ బాధ్యతను తీసుకొంది. త్-బద్ర్ గ్రూప్ కమాండర్‌ను ఇజ్రాయెల్ దళాలు మట్టుబెట్టాయి. దీనికి ప్రతీకారంగా ఈ దాడి చేసినట్లు పేర్కొంది. ఈ దాడికి ఇజ్రాయెల్ కూడా గట్టిగానే జవాబిచ్చింది. శుక్రవారం తెల్లవారుజామున ఇజ్రాయెల్ దళాలు గాజాపట్టీలోని ఓ రాకెట్ ఫ్యాక్టరీపై దాడిచేశాయి. ఇజ్రాయెల్‌కు చెందిన యుద్ధ విమానాలు హమాస్ గ్రూప్ నిర్వహిస్తున్న అండర్‌గ్రౌండ్ రాకెట్ ఫ్యాక్టరీని ధ్వంసం చేశాయి. మధ్య గాజాలోని అల్ మఘాజీ శరణార్థి శిబిరం సమీపంలో ఈ దాడి జరిగింది. ఏప్రిల్ నుంచి ఇజ్రాయెల్ ధ్వంసం చేసిన మూడో ఆయుధ ఫ్యాక్టరీ ఇది. ఈ దాడిలో ఎంత ప్రాణనష్టం జరిగిందో సమాచారం తెలియలేదు. ఇజ్రాయెల్‌లో 2019 నుంచి కొనసాగుతున్న రాజకీయ ప్రతిష్టంభనకు ఎట్టకేలకు గురువారం తెరపడింది. సార్వత్రిక ఎన్నికల్లో మాజీ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహూకు చెందిన లికడ్ పార్టీ నేతృత్వంలోని మితవాద కూటమి స్పష్టమైన మెజార్టీ సాధించింది. గురువారం 99 శాతం ఓట్ల లెక్కింపు పూర్తయ్యేసరికి ఆ కూటమి 64సీట్లను తన ఖాతాలో వేసుకుంది. ఇజ్రాయెల్ పార్లమెంటులోని మొత్తం స్థానాల సంఖ్య 120. ఈ నేపథ్యలో నెతన్యాహూ మళ్లీ ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టడం ఇక లాంఛనప్రాయమే.



# మేఘాలయ ఉమైమ్‌సరస్సులో జాతీయ రెగెట్టాపోటీలు

**గువాహతి, నవంబరు 4:** మేఘాలయలోని పర్వతశ్రేణుల్లో ఉన్న సరస్సులో రెగెట్టాపోటీల్లో పాల్గొనేందుకు సుమారు మూడువేలకుపైగా పడవలు అక్కడకు చేరుకున్నాయి.దేశంలోని 22 రెగెట్టా క్లబ్‌లు మైసూరు, వైజాగ్ ఇతరప్రాంతాలనుంచి పక్షంరోజులపాటు రోడ్డుమార్గంలోప్రయాణించి మేఘాలయలోని ఉమైంమ్ సరస్సుకు చేరాయి. 1900 కిలోమీటర్లనుంచి 3100 కిలోమీటర్ల దూరం కూడాప్రయాణించి ఈప్రాంతానికి చేరడం ఈ క్రీడకు ఉన్న ప్రాచుర్యాన్ని స్పష్టంచేస్తోంది. ఉదయించే సూర్యుడు ఉన్న ప్రాంతంలో జలక్రీడల ఛాంపియన్‌షిప్‌పోటీల్లో పాల్గొంటున్నాయి. కోల్‌కత్తా కేంద్రంగా ఉన్న ఆర్మీ తూర్పు కమాండ్ సౌజన్యంతోను మేఘాలయ ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈనెల మూడునుంచి ఐదువరకూ ఉమయిమ్ సరస్సులో ఈ రెగెట్టాపోటీలునిర్వహిస్తున్నారు. అతిపెద్దట్రక్కుల్లో ఈ పడవలను మయిమ్ సరస్సుకు తీసుకువచ్చారు.

మోనోహల్ నావికా పడవలు పొడవు 30 అడుగులవరకూ ఉంటుంది. 25 అడుగుల లోతువరకూ ఉన్న నీటిలో ఈ పడవ తేలియాడుతుంది. ఈ పడవల్లో రాబోట్ పొడవు కనిష్టంగా 14 అడుగులు ఉంటుంది. దేశంలోని 22 ప్రైవేటు, ప్రభుత్వ క్లబ్బులు ఈ పోటీల్లో పాల్గొంటున్నాయి. మేఘాల జలమక్రీడల కేంద్రంగా మార్చేందుకు ఈ రెగెట్టా పోటీలు వీలుకల్పిస్తున్నాయని మేఘాలయ ముఖ్యమంత్రి కోన్రాడ్ సంగ్మా అన్నారు.



ఈ పోటీల రంగంలోని నిపుణుల అంచనాలప్రకారం మణిపూర్‌లోని లోక్‌తక్ సదరస్సు, దక్షిణ అస్సాంలోని సోన్‌బీల్ సరస్సులు కూడా రానున్న కాలంలో జలక్రీడలకు కేంద్రాలుగా మారే అవకాశం ఉందని వెల్లడించారు.



# బస్సు, కారు ఢీ 11 మంది మృతి

**భోపాల్, నవంబరు 4:** మధ్యప్రదేశ్‌లోని బేతుల్‌జిల్లాలోని ఝల్లార్ పోలీస్‌స్టేషన్‌పరిధిలో జరిగిన ఘోర రోడ్డుప్రమాదంలో 11 మంది మృతిచెందారు. మృతులంతా కారులో ప్రయాణిస్తున్న వారేకావడం గమనార్హం. వీరిలో ఆరు గురు పురుషులు, ముగ్గురు మహిళలు, ఇద్దరు చిన్నారులున్నారు. చనిపోయినవారంతాకూడా కూలీలేనని, వీరంతా మహారాష్ట్రనుంచి వస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ప్రమాదానికి గురైన బస్సు సిఎం శివరాజ్‌సింగ్‌కార్యక్రమానికి హాజరై తిరిగివస్తోంది. అందులోప్రయాణీకులు ఎవ్వరూ లేరు. బస్సును ఢీకొట్టిన తర్వాత కారు నుజ్జునుజ్జయింది. ముందుభాగం పూర్తిగా దెబ్బ తిన్నది. బస్సు మాత్రం స్వల్పంగా ధ్వంసమైంది. ప్రమాదసమయంలో కారులో 12 మంది ఉన్నట్లు స్థానికులు తెలిపారు. ఇందులో 11 మంది అక్కడికక్కడే మరణించారు. మరొకరికి తీవ్ర గాయాలు కావడంతో ఆతడిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. కారుడ్రైవర్ నిద్రమత్తులో ఉండటంవల్లే ప్రమాదం జరిగినట్లుగా ప్రాథమిక సమాచారం. ఘటనపై దర్యాప్తుచేస్తున్నట్లు బేతుల్ ఎస్పీ సిమ్లాప్రసాద్ తెలిపారు. గతనెలలోకూడా మధ్యప్రదేశ్‌లో ఘోరప్రమాదంజరిగింది. దీపావళికి రెండురోజుల ముందు అక్టోబరు 21వ తేదీ రాత్రి రేవాలో బస్సు ట్రక్కుఢీకొన్నాయి. రేవాజిల్లాలోని సోహగి పోలీస్‌స్టేషన్ పరిధిలో సోహగి పర్వతం సమీపంలో బస్సు ట్రక్కు ఢీకొనడంతో 15 మంది ప్రాణాలు కోల్పోయారు. పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. హైదరాబాద్‌నుంచి యూపి రాజధాని లక్నోకు వెళుతుండగా ఈప్రమాదం జరిగింది.

# 11యేళ్లకే తొమ్మిదో తరగతికి ప్రవేశం



**లక్నో, నవంబరు 4:** కాన్పూరుకు చెందిన 11 ఏళ్ల చిన్నారి యశ్వర్ధన్‌సింగ్ తొమ్మిదవ తరగతిలోప్రవేశానికి ఉత్తరప్రదేశ్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ శుక్రవారం ప్రత్యేక అనుమతి జారీచేసింది. యష్ ప్రస్తుతం ఏడో తరగతి చదువుతున్నాడు. ఆతని అధిక మేధోసంపత్తిని పరిగణనలోనికి తీసుకుంటే ప్రస్తుత విద్యాసంవత్సరంలో యశ్వర్ధన్‌కు తొమ్మిదవ తరగతికినేరుగాప్రవేశం కల్పించాలని యుపిబోర్డు నిర్ణయించింది. ఆతని తండ్రి తన కుమారుడిని తొమ్మిదోతరగతికి నేరుగా చేర్చాలని కోరుతూ యుపని ప్రాథమిక విద్యా అధికారులకు దరఖాస్తు అందచేసారు. యశ్వర్ధన్ తన ఐక్యూ స్కోరును అంచనావేయడానికి మేధోస్థాయిని పరిశీలించేందుకు అనేక పరీక్షలు ఎదుర్కొన్నాడు. అన్నింటిలోను ఆతడు ఉత్తీర్ణుడయ్యాడు. యశ్వర్ధన్ ఐక్యూ 129గా తేలింది. యుపిబోర్డు ఆతని మానసిక సామర్థ్యం, సాధారణ జ్ఞానం ఉన్నతస్థాయి జ్ఞాపకశక్తి సామర్థ్యాన్ని కూడా పరీక్షించింది. రాజనీతి, చరిత్ర తదితర అంశాల్లో మంచి ప్రావీణ్యం సాధించాడు. లండన్‌కు చెందిన హార్వర్డ్ రికార్డ్స్ సంస్థ ద్వారా యశ్వర్ధన్ ప్రపంచంలోనే అతిపిన్న వయస్కుడైన చరిత్రకారుడికగా స్థానం సాధించాడు. గత సెప్టెంబులోనే యుపి సిఎం యోగిని కలిసారు. చిన్నారికి తెలివితేటలు మెండుగా ఉన్నాయని సిఎం కొనియాడారు. చిన్నవయసులోనే సివిల్ సర్వీసెస్ పరీక్షలకు సిద్ధమవుతున్నవారికి కోచింగ్ తరగతులు అందిస్తున్నారని, ఇందుకు కనీస వయసు 21 సంవత్సరాలయితే తనకుమారుడు ఇప్పటి నుంచే కోచింగ్ ఇస్తున్నట్లు తండ్రి అన్ష్మాన్ షింగ్ సంతోషం వ్యక్తంచేసాడు. ఆతడిపేరిట ఒక పోస్టల్ స్టాంపును కూడా విడుదలచేసారు. అలాగే యశ్వర్ధన్2024 నాటికి 13 ఏళ్లవయసులో ఉంటాడు. కావాలనుకుంటే పదోతరగతి పరీక్షలకు కూడా హాజరుకావచ్చని అదికారులు చెప్పారు. అయితే యుపి బోర్డు నిబంధనలప్రకారం పదోతరగతిపరీక్షలకు కనీసం 14 ఏళ్ల వయసు ఉండాలి.

# ప్రపంచదేశాల్లో 63.69 కోట్లకుపెరిగిన వైరస్ బాధితులు

## 66.02 లక్షలకు చేరుకున్న కరోనా మృతులు

**జెనీవా, నవంబరు 4:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతూనే ఉన్నాయి. చిన్నదేశాల్లో పెరుగుతున్న కేసులు ప్రజలను మరింత కలవరపెడుతున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా 63.69 కోట్లకుపైగా కేసులు నమోదు కాగా 66.02 లక్షలమంది చనిపోయారు. మరో 36,202 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 61.63కోట్లకుపైగా ఉంటే మరో 1.40 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోపియన్ దేశాల్లో మొత్తం 23.48 కోట్లకుపైగా కరోనాబాధితులుంటే వారిలో 19.44 లక్షలమంది చనిపోయారు. మరో 7689 మంది పరిస్థితి సీరియస్‌గా ఉంది. రికవరీలు 22.81 కోట్లకుపైగా నమోదుకాగా మరో 47.70 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.80 కోట్లమందికికరోనా సోకి వారిలో 15.55 లక్షలమంది చనిపోయారు. మరో 7790 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.35 కోట్లకుపైగా నమోదుకాగా మరో 30.02 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 19.43కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 14.90 లక్షలమంది చనిపోయారు. మరో 9580 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 18.76 కోట్లకుపైగా నమోదుకాగా మరో 52.35 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.44 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 13.33 లక్షలమంది చనిపోయారు. మరో 10,152 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.28 కోట్లకుపైగా నమోదుకాగా మరో 3,20,288 మందిపరిస్థితి ఇప్పటికీ ఆందోళన గానే ఉంది. ఆఫ్రికా దేశాల్లో 1.27 కోట్లకుపైగా నమోదుకాగా 2,57,880 మంది చనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదు కాగా మరో 4,14,483 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. ఇక 19 ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.26 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 21,697 మందిచనిపోయారు. రిక వరీలు 1.23 కోట్లకుపైగా ఉన్నాయి. మరో 2,89, న912 మంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటంచేస్తున్నారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 1201, మృతులు 3 దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,58,365


**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,నవంబర్4:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 1201 కేసులు నమోదయ్యాయి. ముగ్గురు మరణించారు.ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,58,365కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,12,181మంది కోలుకోగా 15,705మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,479కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.78 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది.మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,32,724కి చేరగా,79,82,629మంది వరకు కోలుకున్నారు.1,48,390మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,22,649కి చేరింది.అందులో 67,48,185మంది కోలుకున్నారు.71,408మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,69,313కి చేరింది.అందులో 40,27,098మంది కోలుకున్నారు. 40,299మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,92,454కి చేరింది.అందులో 35,53,097మంది కోలుకున్నారు.38,048మంది మరణించారు.

# ఎస్ఆర్ఎస్ గ్రూప్ చైర్మన్‌పై ఇడి కేసు

**న్యూఢిల్లీ, నవంబరు 4:** పలు స్థిరాస్తి మోసాలకు పాల్పడిన కేసులో ఎస్ఎఆర్ఎస్ గ్రూప్ చైర్మన్ అనిల్ జిందాల్‌తోపాటు 19 మంది వ్యక్తులు, కంపెనీలపై ఇడి ఛార్జిషీట్ దాఖలు చేసింది. వీరిపై మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద కేసు నమోదైంది. గురుగామ్‌లోని న్యాయస్థానం ఇడి చార్జిసీట్‌ను పరిగణనలోకి తీసుకొంది. గతంలో ఈ నిందితులపై ఫరీదాబాద్, ఢిల్లీలో నమోదైన 81 ఎఫ్ఐఆర్‌ల ఆధారంగా ఇడి మనీలాం డరిం గ్‌పై దర్యాప్తు చేపట్టింది. బాధితులకు ఇళ్లు, ప్లాట్లు, వాణిజ్య సముదాయాలు కేటా యిసా ్తమని నిందితులు మోం చేసినట్లు ఇడి ఆరోపిం చింది. వారు ఆ రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులను బ్యాంకులు, ఫైనాన్సి ంగ్ సంస్థల్లో మార్టిగేజ్ చేసి రుణాలు తీసుకొన్నట్లు వెల్లడించింది. ఆ సొమ్మును సరైన మార్గంలో వినియోగించలేదని తెలిపింది. ఫలితంగా ప్రాజెక్టులు దివాలా తీసినట్లు వివరించింది. భారీ ఆదాయాన్ని ఎరగా వేసి పెట్టుబడిదారుల నుంచి ఎస్ఆర్ఎస్ సంస్థకు చెందిన వ్యక్తులు సొమ్మును సేకరించారు. ముఖ్యంగా భారీ మొత్తం సొమ్ము లేదా బంగారం ఇస్తామని ఈ సంస్థ ఆశచూపింది. కొన్నాళ్లు చెల్లింపులు కూడా చేసింది. ఆ తర్వాత పెట్టుబడిదారులకు పోస్ట్ డేటెడ్ చెక్కులు ఇచ్చింది. కానీ ఆ చెక్కులు బ్యాం కుల్లో చెల్లకపోవడంతో మోసపోయినట్లు బాధి తులు తెలుసుకొన్నారు. అప్పటికే ఎస్ఆర్ఎస్ గ్రూప్ పలు షెల్ కంపెనీలను ఏర్పాటు చేసి సొమ్మును వాటిల్లోకి మళ్లించినట్లు ఇడి వెల్లడించింది.


# జీతాలు చెల్లించలేదని రష్యా సైనికుల తిరుగుబాటు మరోవైపు కొత్త బడ్జెట్‌ను ఆమోదింపచేసుకున్న ఉక్రెయిన్

**క్వీవ్, నవంబరు 4:** ఉక్రెయిన్ రష్యా మధ్య గడచిన ఎనిమిదినెలలనుంచి భీకరపోరు కొనసాగుతున్న తరుణంలో రష్యాలో నియమితులైన సైనిక వలండీర్లు తమకు వేతనాలు చెల్లించాలని ఉన్నతాధికారులను డిమాండ్ చేస్తున్నారు. ఇందుకు సంబంధించిన విడియోలు సోషల్‌మీడియాలో వైరల్ అయ్యాయి. రష్యా మిలిటరీ హైకమాండ్ ఇచ్చిన హామీ మేరకు వారి కుటుంబాలకు ఇంకా వేతనాలు అందలేదని, వాటిని ఇచ్చేంతవరకూ ఉక్రెయిన్‌లో పోరాడేదిలేదని వారు చెపుతున్నారు. ఇంగ్లీష్ సబ్‌టైటిల్స్ ఉన్న ఈ విడియోను దిమిత్రి అనే నెటిజన్ తన ట్విట్టర్‌లోషేర్‌చేసారు. రష్య సైన్యంలో చేరేందుకు తమ కుటుంబాలకు మూడు లక్షల రూబుళ్లు అంటే ఐదువేల డాలర్లు నెలసరి ఇప్పటికీ ఇవ్వలేదని సైనికులు ధ్వజమెత్తుతున్నారు. ఇన్‌స్టిట్యూట్ ఫర్‌ది స్టడీ ఆఫ్ వార్‌ప్రకటనప్రకారం ఉక్రెయిన్‌యుద్ధంకోసం సైన్యంలోకి తీసుకున్న వలంటీర్లకు జాతీయ సగటుకంటే రెండురెట్ల ఎక్కువ వేతనం చెల్లిస్తామని రష్యా ఆర్మీ హామీ ఇచ్చారు. రష్యా ఆర్థిక ప్రోత్సాహాలు కూడా ప్రకటించింది. యుద్ధానికి పంపించిన యువతకు చెల్లింపులకోసం క్రెమ్లిన్ తదుపరి ఆరునెలల్లో 14.6 బిలియన్లనుంచి 32 బిలియన్ డాలర్లు వ్యయంచేయాల్సి ఉంటుంది. ఇదిలా ఉంటే ఉక్రెయిన్ పార్లమెంటు 2023 ముసాయిదా బడ్జెట్‌ను 38 బిలియన్ డాలర్ల లోటుతో ఆమోదించింది. రష్యాపై విజయానికి చేరువచేయడంలో సహాయపడేందుకు ఉద్దేశించిన ఒక వ్యయప్రణాళిక అని ప్రధాని డెనిష్ ష్మిహాల్ అన్నారు. చట్టసభలో సీనియర్లు మాట్లాడుతూ బడ్జెట్‌మెజార్టీ ఆమోదం పొందిందని, 295 మంది పార్లమెంటు సభ్యులు అనుకూలంగా ఓటువేసారని, ఎవరూ వ్యతిరేకించలేదన్నారు. 35 మంది మాత్రమే ఓటింగ్‌కు దూరంగా ఉన్నారని ఆయన చెప్పారు.



# పదమూడున్నరేళ్ల తర్వాత ఇస్రో రిశాట్-2 ఉపగ్రహం

**న్యూఢిల్లీ, నవంబరు 4:** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో 2009లో ప్రయోగించిన రిశాట్–2 ఉపగ్రహం భూవాతావరణంలోకి ప్రవేశించింది. ఇది నాలుగేళ్ల పాటు సేవలు అందించేలా దీన్ని ఇస్రో రూపొందించింది. అయితే కక్ష్యలో ప్రవేశించినప్పటి నుంచి సరైన ప్రణాళికతో వ్యవహరించడం, ఎప్పటికప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకుంటుండడం వల్ల రిశాట్–2 ఉపగ్రహం పదమూడున్నరేళ్ల పాటు నిరాటంకంగా పనిచేసింది. ఎంతో విలువైన డేటాను ఇస్రోకు పంపింది. దీని బరువు 300 కిలోలు కాగా, ప్రయోగించిన సమయంలో ఇందులో 30 కేజీల ఇంధనం ఉంది. కాగా దీనిలోని ఇంధనం పూర్తిగా అయిపోవడంతో గత నెల 30వ తేదీన భూవాతావరణంలోకి ప్రవేశించింది. ఇది హిందూ మహాసముద్రంలో జకార్తా వద్ద భూవాతావరణంలోకి అడుగుపెట్టి ఉంటుందని ఇస్రో అంచనా వేసింది. దీని శకలాలేవీ భూమిని తాకకపోవడంతో, భూ వాతావరణంలోకి ప్రవేశించగానే దగ్ధమైపోయి ఉంటుందని భావిస్తున్నారు. ఈ మేరకు ఇస్రో ఓ ప్రకటన చేసింది. అంతర్జాతీయ మార్గదర్శకాలకు అనుగుణంగా, ఎలాంటి శకలాలు భూమిని తాకని రీతిలో రిశాట్–2ను భూవాతావరణానికి మరలించామని వెల్లడించింది. ఇస్రో సామర్థ్యాలకు ఈ ప్రక్రియ గీటురాయిలా నిలుస్తుందని పేర్కొంది. అంతరిక్షంలో శకలాలు పేరుకు పోకుండా, ఇస్రో తన వంతు కృషి చేస్తోందన్నారు.



# ప్రకృతి వ్యవసాయంతో రాష్ట్రం అగ్రగామిగా నిలవాలి :టిటిడి ఇఒ ధర్మారెడ్డి

**తిరుమల,నవంబర్ 4ప్రభాతవార్తప్రతినిధి:** ఆరోగ్యకరమైన జీవనం కోసం ప్రకృతి వ్యవసాయం సాగించాల్సిన అవసరం ఉందని, ఆ దిశగా గోమూత్రం,గోమయంతో భూసారాన్ని పెంచాలని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి పిలుపునిచ్చారు. గో ఆధారిత ప్రకృతి వ్యవసాయంలో రాష్ట్రాన్ని అగ్రగామిగా తీర్చిదిద్దాలని కోరారు. టిటిడి ఉచితంగా అందిస్తున్న గోవులను పోషించుకుని



గోఆధారిత వ్యవసాయం సాగించాలన్నారు. భవిష్యత్తులో టిటిడి ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులతో భక్తులకు అన్నప్రసాదాలు అందించనుందని అన్నారు. శుక్రవారం శ్వేతలో రాష్ట్రవ్యాప్తంగా 24జిల్లాల నుంచి విచ్చేసిన ప్రకృతి వ్యవసాయ రైతులతో ఇఒ ధర్మారెడ్డి ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇఒ మాట్లాడుతూ గత ఏడాది అక్టోబర్‌లో తిరుమలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విచ్చేసిన సందర్భంగా రాష్ట్ర రైతుసాధికార సంస్థ ,మార్క్‌ఫెడ్‌తో టిటిడి ఒప్పందం కుదుర్చుకున్న మేరకు శ్రీవారి ప్రసాదాల తయారీకి గో ఆధారిత ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను వినియోగించుకునేందుకు రైతు సాధికార సంస్థ గుర్తించిన రైతుల నుండి మార్క్‌ఫెడ్ పంట ఉత్పత్తులను కొనుగోలుచేసి టిటిడికి అందిస్తుందన్నారు. తద్వారా ప్రకృతి వ్యవసాయం ప్రోత్సహించేందుకు దోహదపడుతుందన్నారు. గత ఏడాది మొదట విడతగా ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన 2500టన్నుల శనగలను కొనుగోలు చేశామన్నారు.. ఈఏడాది మరో 12 రకాల ఉత్పత్తులు కలిపి దాదాపు 16వేల టన్నులు సేకరించాలని టిటిడి బోర్డు నిర్ణయించిందన్నారు. రానున్న కాలంలో భక్తులకు అన్నప్రసాదాలు అందించేందుకు టిటిడికి అవసరమైన అన్ని వంటసరుకులను ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించనవే కొనుగోలుచేస్తామన్నారు. రైతుసాధికారసంస్థ ఛైర్మన్ విజయకుమార్ మాట్లాడుతూ టిటిడికి అవసరమైన ఉత్పత్తులను పండించేందుకు ప్రకృతి వ్యవసాయ రైతులను గుర్తించి, పంటకాలంలో ఎలాంటి రసాయన మందులు వాడకుండా పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల ధర కనీస మద్దతు ధరకంటే తక్కువగా ఉంటే 10శాతం అదనంగా టిటిడి చెల్లిస్తోందని, అదేవిధంగా మార్కెట్ ధర కనీస మద్దతు ధరకంటే ఎక్కువగా ఉంటే మార్కెట్ ధరపై 15శాతం అదనంగా చెల్లిస్తామని టిటిడి ఒప్పందం చేసుకుందన్నారు. మార్క్‌ఫెడ్ ఎండి ప్రద్యుమ్న మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ రైతులు దళారుల కారణంగా నష్టపోకుండా మార్క్‌ఫెడ్ పూర్తి పారదర్శకంగా వారి పంట ఉత్పత్తులను కొనుగోలుచేసి త్వరితగతిన వారి సొమ్ము చెల్లిస్తున్నట్లు తెలిపారు. అంతకుముందు వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన ప్రకృతి వ్యవసాయ రైతులు తమ అనుభవాలను, పండించిన పంటల ఉత్పత్తులను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో టిటిడి జెఇఒ సదాభార్గవి, రైతు సాధికారసంస్థ సిఇఒ రామారావు, టిటిడి మార్కెటింగ్ జిఎం సుబ్రహ్మణ్యం, సిఎస్ఎ రీజనల్ కౌన్సిల్ చంద్రకళ, ఐటిసి ల్యాబ్ శాస్త్రవేత్త డాక్టర్ కె.సత్యనారాయణమూర్తి, శ్వేత డైరెక్టర్ ప్రశాంతి, డిప్యూటీ ఇఒ పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

# నెరవేరిన విశాఖ వాసుల చిరకాల స్వప్నం



## సింహాచలం కొండవాలు ప్రాంత రక్షణ గోడ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన విశాఖ శ్రీశారదా పీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి

**విశాఖపట్నం, నవంబర్ 4, ప్రభాతవార్త:** విశాఖ వాసుల చిరకాల వాంఛ ఎట్టకేలకు నెరవేరింది. బృహత్తర కార్యక్రమానికి వైఎస్సార్‌సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, విజయసాయిరెడ్డి శ్రీకారం చుట్టారు. విశాఖపై తన ప్రేమను మరోమారు 'సాయన్న' చాటుకున్నట్లయింది. సింహాద్రి అప్పన్న భక్తులు చిరకాల స్వప్నంను విజయసాయిరెడ్డి సాకారం చేశారు. సింహాచలం పరిధిలోని కొండవాలు ప్రాంతం వెంకోజీపాలెం సమీపంలోని చిన గదిలి నుంచి జ్ఞానానంద ఆశ్రమం వరకు రూ.5 కోట్ల ఎంపీ నిధులతో నిర్మిస్తున్న 4.15 కిలోమీటర్ల మేర రక్షణ గోడ నిర్మాణానికి శుక్రవారం సాయంత్రం విశాఖ శ్రీశారదా పీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి శంకుస్థాపన చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు సింహాచలం భూముల పరిరక్షణకు, కొండవాలు ప్రాంతంలో రక్షణ గోడ నిర్మాణానికి శక్తి వంచన లేకుండా కృషిచేశారని పేర్కొన్నారు. సింహాద్రి అప్పన్న ఆశీస్సులు సీఎం జగన్‌కు తోడుగా వుంటాయన్నారు. ఇది భక్తుడి యొక్క విజయమని పేర్కొన్నారు. శంకుస్థాపనతో విశాఖ శ్రీశారదా పీఠం స్వప్నం కూడా పూర్తి కాబోతుందన్నారు. 575 ఎకరాలతో కూడిన సింహాచలం కొండవాలు ప్రాంతం ఆక్రమణలకు గురై పవిత్రత కోల్పోతుందని, పంచగ్రామాల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రతిపక్ష నాయుడిగా వున్నప్పుడు జగన్మోహన్‌రెడ్డికి చెప్పానని అన్నారు. ఆయన ఈ విషయం పరిష్కార బాధ్యత రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డికి అప్పగించారని వివరించారు. కొండచుట్టూ గోడ నిర్మించి, పంచగ్రామాల ప్రజల ప్రధాన సమస్య పరిష్కరించాలని భక్తులకు గిరిప్రదక్షిణ సౌకర్యం కల్పించాలని, దేవతా మూర్తుల విగ్రహాలు నెలకొల్పాలని విజయసాయిరెడ్డి సంకల్పించారన్నారు. ఈ కృషితో భాగమే ఈ రక్షణ గోడ నిర్మాణ శంకుస్థాపన అని వివరించారు. రక్షణ గోడ నిర్మాణం త్వరతగతిన పూర్తిచేస్తామని రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి అన్నారు. సభను ఉద్దేశించి మాట్లాడుతూ, తన ఎంపీ నిధుల నుంచి రూ.5 కోట్లు కేటాయించానని, అనకాపల్లి ఎంపీ సత్యవతి రూ.3 కోట్లు ఆమె ఎంపీ నిధుల నుంచి కేటాయించారన్నారు. సింహాచలం కొండవాలు రక్షణ గోడ పూర్తిస్థాయిలో నిర్మించేందుకు రూ.25 కోట్లు అవసరం వుంటోందన్నారు. గతంలో నిర్మించిన రక్షణ గోడకు మరమ్మతులు చేపట్టాలని, ప్రస్తుతం 4.15 కిలోమీటర్ల మేర నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. రక్షణ గోడ పూర్తిస్థాయిలో నిర్మాణానికి 15 కిలోమీటర్ల మేర నిర్మించాల్సి వుందన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వీఎంఆర్డీఏ నిర్మాణ పనులు చేపడుతుందన్నారు. నిర్మాణం పూర్తిచేయడానికి సీఎస్సార్ నిధులు సమకూర్చడం జరుగుతుందని ఆయన వివరించారు. టీటీడీ ఛైర్మన్, ఉమ్మడి విశాఖ జిల్లా వైఎస్సార్‌సీపీ ప్రాంతీయ సమన్వయకర్త వైవీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ, రక్షణ గోడ నిర్మాణానికి ఎంపీ ల్యాడ్స్ నుంచి నిధులు కేటాయించినందుకు విజయసాయిరెడ్డి, సత్యవతిలకు కృతజ్ఞతలు తెలిజేస్తున్నాని, దైవ కార్యక్రమంలో భాగస్వాములు కావడం సంతోషంగా ఉందని వివరించారు. రక్షణ గోడ నిర్మాణం త్వరితగతిన పూర్తిచేసేందుకు అవసరమైన నిధులు వివిధ కంపెనీల సీఎస్సార్ నిధుల నుంచి సమీకరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు, మంత్రి గుడివాడ అమర్‌నాథ్, ఎంపీలు సత్యవతి, మాధవి, వైఎస్సార్‌సీపీ విశాఖ జిల్లా అధ్యక్షులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు, ఎమ్మెల్సీలు వంశీకృష్ణ, వరుదు కళ్యాణి, ఎమ్మెల్యేలు అదీప్‌రాజు, శెట్టి ఫాల్గుణ, భాగ్యలక్ష్మి, జిల్లా కలెక్టర్ మల్లికార్జున, వీఎంఆర్‌డిఏ ఛైర్‌పర్సన్ అక్కరమాని విజయనిర్మల, ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త కెకె రాజు, బీజేపీ నేత విష్ణుకుమార్‌రాజు, మాజీ మంత్రి బాలరాజు, సింహాచలం దేవస్థానం ట్రస్టుబోర్డు సభ్యులు గంట్ల శ్రీనుబాబు, పలువురు నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## ప్రయాణీకుల సమక్షంలో డ్రా తీస్తున్న డిఎం, సిబ్బంది ఆర్‌టిసి లక్కీడ్రా విజేతలకు బహుమతులు

ఎ కొండూరు, నవంబరు 4, ప్రభాతవార్త: ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు ఎపిఎస్ఆర్‌టిసి డిపో మేనేజర్ ఎ.వేణు ఆర్టీసి లక్కీడ్రా విజేతలకు శుక్రవారం బహుమతులు అందచేశారు. ఈ సందర్భంగా డిఎం వేణు మాట్లాడుతూ సురక్షిత ప్రయాణానికి సకాలంలో గమ్యానికి చేరడానికి ఆర్టీసి బస్సుల వల్లే సాధ్యమని, ప్రతి ఒక్కరు ఆర్టీసి బస్సుల్లో ప్రయాణం చేసి సురక్షితంగా సకాలంలో గమ్యానికి చేరాలని కోరారు. ఈ సందర్భంగా తిరువూరు డిపో నుండి విజయవాడ, తిరువూరు డిపో నుండి తెలంగాణ రాష్ట్రం మదిర బస్సులకు సంబంధించి ప్రయాణీకుల టికెట్లను డ్రా తీశారు. తిరువూరు టు విజయవాడ రూట్‌లో బి.రామారావుకు, తిరువూరు టు మదిర రూట్‌లో కె.వినయ్‌కుమార్ అనే ప్రయాణీకులకు డ్రా ద్వారా బహుమతులు అందచేశారు. ప్రయాణీకుల సమక్షంలో డిపో మేనేజర్ వేణు ఈ డ్రా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎస్‌టిఐ ఆశాజ్యోతి ఆర్టీసి డిపో సిబ్బంది పాల్గొన్నారు.

## రాజగోపురానికి లైటెనింగ్ కండక్టర్ బహూకరణ నవయుగ కన్‌స్ట్రక్షన్స్ వితరణ



మెరుపు కడ్డీలను ఛైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులుకు అందిస్తున్న వెంకటరెడ్డి

**శ్రీకాళహస్తి,నవంబర్ 4 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తిలో నాడు శ్రీకృష్ణదేవరాయలు 1516లో నిర్మించిన రాజగోపురం 2010లో దేవాదాయశాఖ నిర్లక్ష్యంతో నిర్వహణ లేక కుప్పకూలింది.దానిని అప్పటిలో నవయుగకన్‌స్ట్రక్షన్స్ అధినేత సి.విశ్వేశ్వరరావు చొరవ చూపి సుమారు రూ.65కోట్లు వెచ్చించి కొత్త రాజగోపురాన్ని నిర్మించారు. దేశవ్యాప్తంగా ఉన్న అర్చకులను రప్పించి శాంతి హోమం నిర్వహించారు. అలాగే చుట్టూ వాకింగ్ ట్రాక్‌లు చక్కటి ఉద్యాన వనాన్ని ఏర్పాటు చేసారు. 2017లో భారీ ఎత్తున కుంభాభిషేకం జరిపించారు. తిరుపతి జిల్లాలోని తూర్పు ప్రాంతమైన శ్రీకాళహస్తి,సత్యవేడులలో ఈశాన్య రుతు పవనాలతో భారీ వర్షాలు కురుస్తాయి. ఈ నేపథ్యంలో ఉరుములు,మెరుపులు భయభ్రాంతుల్ని చేస్తాయి. పిడుగులు పడి మనుషులు,జంతువులు మృత్యువాత పడతాయి. ఈ నేపథ్యంలో నూతనంగా నిర్మించిన రాజగోపురానికి రక్షణ కోసం శుక్రవారం సి.విశ్వేశ్వరరావు లైటినింగ్ కండక్టర్‌ను పంపారు. ఇటీవల విశ్వేశ్వరరావును పలు భక్తులకు సంబంధించిన పథకాలనుఅమలును ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు కోరారు. అలాగే గోపురం పక్కన రోడ్డు నిర్మాణాన్ని అభ్యర్థించారు.అయితే మెరుపు తాకిడికి రాజగోపురానికి ఎలాంటి ప్రమాదానికి గురికాకుండా మెరుపు కడ్డీలు పంపారు.వాటిని వారిప్రతినిధి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులుకు అందించారు.వీటిని రాజగోపురంపై ఏర్పాటు చేసి రాజగోపురం,చుట్టుపక్కల రక్షణగా ఏర్పాటుచేసారు. ఎలాంటి పిడుగులు పడకుండా జాగ్రత్తలు తీసుకున్నారు.నవయుగ నిర్వాహకుల చొరవను ఛైర్మెన్ ప్రశంసించారు. కోరిన వెంటనే చర్యలు తీసుకోవటం వారి ధార్మికతకు నిదర్శనం అని అన్నారు.ఆలయ అభివృద్ధిలో తామూ భాగస్వాములు అవుతామని అలాగే మాస్టర్ ప్లాన్‌లో తమ వంతు సహకారం అందిస్తామని తెలియజేయటం ఎంతో ఆనందంగా ఉందని ఛైర్మెన్ అన్నారు. మెరుపు కడ్డిలను నవయుగ ప్రతినిధి వెంకటరెడ్డి తీసుకొచ్చారు.

# విద్య, ఉద్యోగాల కల్పనతో యూత్ ఐకాన్‌గా సిఎం: మంత్రి రోజా



**పుత్తూరు, నవంబరు 4 ప్రభాతవార్త :** విద్యార్థులకు ఒక్క చదువే కాకుండా స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా వివిధ వృత్తుల్లో శిక్షణ ఇప్పించి తర్వాత జాబ్ మేళాలు నిర్వహించి ఉద్యోగాలు కూడా ఇప్పిస్తూ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ఒక యూత్ ఐకాన్‌గా నిలిచారని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ఆర్.కె.రోజా అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఎస్ఆర్ఎస్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో జరిగిన మెగా జాబ్ మేళాలను ఆమె జ్యోతి వెలిగించి ప్రారంభించారు. రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఉద్యోగ కల్పన, పారిశ్రామికాభివృద్ధి సంస్థ, కాలేజీ స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రాల ఆధ్వర్యంలో ఈ జాబ్ మేళా జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సచివాలయాల్లో నిరుద్యోగ యువతకు రాష్ట్ర వ్యాప్తంగా 1,30,000 ఉద్యోగాలు కల్పించారని, త్వరలోనే పోలీస్ శాఖలో 6,500 ఉద్యోగాలు భర్తీ చేస్తామని తెలిపారు. చంద్రబాబునాయుడు పాలనలో యువతకు కొత్తగా ఉద్యోగాలు రాకపోగా, అప్పటికే వున్న ఉద్యోగాలు ఊడిపోయాయని పేర్కొన్నారు. అమ్మఒడి పథకం వల్ల రాష్ట్రంలో ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో డ్రాపౌట్లు తగ్గాయని తెలిపారు. నాడు - నేడు పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో ప్రైవేటు పాఠశాలల్లో కంటే ఎక్కువగా మౌలిక సదుపాయాలు కల్పించామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఉచిత యూనిఫారం, పుస్తకాలు, మధ్యాహ్న భోజన వసతి కల్పిస్తూ విద్యాభివృద్ధికి ముఖ్యమంత్రి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. జాబ్ మేళాలో స్థానికులకే 75 శాతం ఉద్యోగాలు ఇస్తారన్నారు. నగరి నియోజకవర్గంలో త్వరలోనే స్కిల్ హబ్ కేంద్రంగా ప్రభుత్వ డిగ్రీ కాలేజీని ఎంపిక చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న అన్ని సదుపాయలను సద్వినియోగం చేసుకుని విద్యార్థులంతా బాగా చదువుకుని తమ తల్లితండ్రులకు, గురువులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో జరిగిన జాబ్ మేళా విజయవంతమైందని ప్రిన్సిపల్ డాక్టర్ జి.శ్రీనివాసులు రెడ్డి తెలిపారు. ప్రతిష్టాత్మకమైన 14 కంపెనీలు మేళాలో పాల్గొన్నాయని, 138 విద్యార్థులు ఉద్యోగాలు పొందారని తెలిపారు. పదో తరగతి, ఇంటర్, డిగ్రీ, ఐటిఐ, పాలిటెక్నిక్, పిజి విద్యార్హతలున్న అభ్యర్థులు వివిధ రకాల ఉద్యోగాలకు ఎంపికయ్యారని, కనీస వేతనం రూ. 10,000 వేల నుంచి రూ. 30,000 వరకూ వీరి నైపుణ్యం బట్టి జీతం లభిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో మునిసిపల్ ఛైర్మన్ ఎ.హరి, వైస్‌ఛైర్మన్ డి.జయప్రకాష్ (చిట్టి), నింద్ర ఎంపిపి దీప జలంధరరాజు, నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా అధికారి గుణశేఖరరెడ్డి, కాలేజీ తెలుగు విభాగం అధ్యాపకులు, మీడియా ఇన్‌ఛార్జ్ డాక్టర్ మన్యం నరసింహులు తదితర అధ్యాపకులు, వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## వర్షాకాలంలో బస్సులను జాగ్రత్తగా నడపండి - డ్రైవర్లకు సూచనలిచ్చిన జిల్లా ప్రజా రవాణా అధికారి చెంగల్‌రెడ్డి

**తిరుపతి ప్రెస్‌క్లబ్,నవంబర్ 4 ప్రభాతవార్త:** ప్రస్తుతం వర్షాకాలం నడుస్తున్న కారణంగా బస్సులను రోడ్డుపై జాగ్రత్తగా నడపాలని ఏపిఎస్ఆర్టీసీ తిరుపతి జిల్లా ప్రజా రవాణా అధికారి తిమ్మాడి చెంగల్‌రెడ్డి డ్రైవర్లు,కండక్టర్లకు సూచించారు.శుక్రవారం స్థానిక జిల్లా ప్రజా రవాణా అధికారి కార్యాలయం నందు ప్రమాదాల నివారణ కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ముద్రించిన కరపత్రాలను ఆయన అధికారులతో కలిసి ఆవిష్కరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ వర్షం కురుస్తున్నప్పుడు రోడ్డు మీద ఉన్న చిన్న చిన్న గుంతలు కనపడకపోవడమే కాక రోడ్లు చిత్తడిగా ఉండటం వలన బస్సు జారిపోయే ప్రమాదం ఉన్నందున డ్రైవర్లు బస్సులను వేగంగా నడపరాదన్నారు.అలాగే రోడ్లపై,కాలువలపై,వంతెనలపై ప్రవాహం ఉన్నప్పుడు కండక్టర్ బస్సు దిగి ఏ ప్రమాదం లేదని నిర్ధారించుకున్న తరువాతే బస్సును ముందుకు నడపాలన్నారు.వర్షాకాలంలో వంతెనలు,మోరీలు బాగా నాని కూలిపోయే ప్రమాదం ఉన్నందున వాటిని దాటే ముందు వాటి స్థితి గతులను గమనించి డ్రైవరు బస్సును నడపాలని తెలిపారు.అదేవిధంగా తిరుమల ఘాట్ రోడ్డులో తిరుపతి తిరుమల మధ్య ప్రయాణ సమయం 28 నిమిషాలు,అలాగే తిరుపతికి వచ్చేటప్పుడు 40 నిమిషాలు తప్పక పాటించాలన్నారు.పై సూచనలు డ్రవర్లు పాటించి మన జిల్లాను రాష్ట్రంలోనే ప్రమాద రహిత జిల్లాగా నిలపాలని డ్రైవర్లు,కండక్టర్లను కోరారు.ఈ సమావేశంలో పర్సనల్ ఆఫీసర్ పార్థసారథి,సిఎస్ఐ చలపతి,పెద్ద సంఖ్యలో డ్రైవర్లు,కండక్టర్లు పాల్గొన్నారు.

# శ్రీవాణి ట్రస్టు ద్వారా 320 భజన మందిరాల నిర్మాణం :టిటిడి ఇఒ

**తిరుమల,నవంబర్ 4 ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవాణి ట్రస్ట్‌ద్వారా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో 320 భజనమందిరాలు నిర్మించనున్నట్లు టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి తెలిపారు. ఇందులో డిసెంబర్ ఆఖరుకు 84 పూర్తిఅవుతుందన్నారు. టిటిడి పరిపాలన భవనంలో శుక్రవారం సాయంత్రం సమరసత సేవా ఫౌండేషన్ ప్రతినిధులు, టిటిడి అధికారులతో ఇఒ సమీక్షించారు. సమరసత ఫౌండేషన్ నేతృత్వంలో రెండో విడత 111, మూడో విడతలో 209 భజనమందిరాల నిర్మాణ పనులపై ఆరాతీశారు. రెండో విడతకు సంబంధించి 84 భజన మందిరాల పనులు జరుగుతున్నాయని, మిగిలినవి డాక్యుమెంటేషన్ స్థితిలో ఉన్నాయన్నారు. మూడో విడతలో 209 భజనమందిరాల స్థల సేకరణ పనులు పూర్తిచేసి త్వరలోనే వాటి నిర్మాణ పనులు కూడా ప్రారంభించాలన్నారు. రెండో విడతలోపూర్తికానున్న 111 భజనమందిరాలకు విగ్రహాలను సిద్దం చేయాలని, వీటిలో అర్చకులుగా



పనిచేయబోయే వారికి శ్వేతలో అర్చక శిక్షణ ఇవ్వడానికి చర్యలు తీసుకోవాలన్నారు .ఈ సమావేశంలో జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం, సిఇ నాగేశ్వరరావు, సమరసత ఫౌండేషన్ అధ్యక్షుడు తాళ్ళూరి విష్ణు, కార్యదర్శి పాకాల త్రినాథ్, సంయుక్తకార్యదర్శి కోట సునీల్‌కుమార్, సింహపురి జోన్ సహకన్వీనర్ కె.రెడ్డప్పరావు, ప్రతినిధులు వెంకటేశ్వరరెడ్డి, ఆదిత్య పాల్గొన్నారు.

## ఆజాదికా అమృత్ మహోత్సవ్‌లో తిరుమల సహజశిలాతోరణం విశిష్టత

**తిరుమల,నవంబర్ 4ప్రభాతవార్తప్రతినిధి:** జియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా శిక్షణ సంస్థ దక్షిణ విభాగం ఆధ్వర్యంలో తిరుమల సహజశిలాతోరణం విశిష్టతని విద్యార్థులకు,ప్రజలకు తెలియజేసేలా శుక్రవారం అజాదికా అమృత్ మహోత్సవ్‌లో కార్యక్రమం నిర్వహించారు. సీనియర్ జియాలజిస్ట్ గంజి మల్లేష్ మాట్లాడుతూ 1851లో జిఎస్ఐ ఏర్పాటై 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా దేశంలోని 26 స్థలాలను నేషనల్ జియాలజికల్ మాన్యుమెంట్ ,జియో హెరిటేజ్ సైట్స్‌గా కేంద్రప్రభుత్వం గుర్తించింది. తెలుగుభాషలో



శిల అంటే రాయి, తోరణం అంటే రెండు నిలువు వరుసలు, వంపుని కలుపుతూ ఒక గుమ్మం వేసిన దండలా వంపు 8 మీటర్లు,వెడల్పు 3మీటర్లు ఉంది. సీనియర్ భూ విజ్ఞాన శాస్త్రవేత్త ,అధ్యాపకులు డాక్టర్ మల్లేష్ గంజి డాక్టర్ జేజి ఎస్‌ప్రసాద్, నిర్ధేశకులు కుమారి,అనామిక, డాక్టర్ అజయ్‌డే, శాస్త్రవేత్తలు,ఎస్వీఉన్నతపాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# నైట్ స్వీపింగ్‌ను పరిశీలించిన కమిషనర్ అనుపమ అంజలి

**తిరుపతి కార్పొరేషన్, నవంబర్ 4, ప్రభాతవార్త** ప్రఖ్యాత పుణ్యక్షేత్రం తిరుపతి నగరం శుభ్రత విషయంలో దేశంలో తిరుపతి నగరపాలక సంస్థ ఖ్యాతిని పెంచుతామని తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అనుపమ అంజలి అన్నారు. తిరుపతి నగరంలో జరుగుతున్న నైట్ స్వీపింగ్ పనులను రాత్రి సమయంలో ఆకస్మాత్తుగా పరిశీలించి కార్మికులకు తగు సూచనలు చేసారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ తిరుపతి నగరానికి దేశంలోనే ఒక ప్రత్యేక స్థానముందని తెలిపారు. నగర ప్రజలతో బాటు అనేక రాష్ట్రాల నుంచి స్వామి వారి దర్శనానికి వస్తున్న యాత్రీకులను దృష్టిలో వుంచుకుని తిరుపతి నగరాన్నిఅన్ని వేళలా పరిశుభ్రంగా వుంచుకోవాల్సిన బాధ్యత మనందరిపై వుందన్నారు. తిరుపతి నగరంలో పగలు శుభ్రతకు పని చేసే కార్మికులతో బాటు అదనంగా రాత్రుల నందు చెత్తను శుభ్రం చేసేందుకు ప్రత్యేకంగా 20 మంది కార్మికులకు, ఇద్దరు డ్రైవర్లను కొత్తగా పనుల్లోకి తీసుకోవడం జరిగిందని వివరిస్తూ, వీరికి సంవత్సరానికి



47.50 లక్షలు ఏజెన్సీ ద్వారా కౌన్సిల్ అనుమతితో తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కేటాయించడం జరిగిదని మిషనర్ అనుపమ తెలిపారు. ప్రతి రోజు రాత్రి 9.30 గంటల నుండి ఉదయం 4.30 గంటల వరకు 22 మంది కార్మికులు రోడ్లను శుభ్రపరచడం, డస్ట్ బీన్లను తీయడం చేస్తున్నారని, గత వారం రోజులుగా నగరంలోని అన్నమయ్య సర్కిల్ నుండి ఎం.ఆర్ పల్లె, సర్కిల్ వైపుగా వెస్ట్ చర్చ్ సర్కిల్ వరకు అదే విధంగా ఎన్టీఆర్ సర్కిల్ నుండి మెడికల్ కాలేజ్, వివేకానంద సర్కిల్ వరకు మున్సిపల్ కార్పొరేషన్ ఆరోగ్య విభాగం హెల్త్ ఆఫీసర్ డా. హరికృష్ణ నిర్వహణలో శానిటరీ సూపర్‌వైజర్ చెంచెయ్య పర్యవేక్షణలో 11 మంది కార్మికులు పని చేస్తున్నారని, అదే విధంగా మరో 11 మంది కార్మికులు శానిటరీ సూపర్‌వైజర్ సుమతీ పర్యవేక్షణలో ఆర్టీసీ బస్‌స్టాండ్ ముందర, రైల్వే స్టేషన్ ముందర, గ్రూపు థియేటర్స్, జయశ్యాం థియేటర్ రోడ్డు, ప్రాంతాల్లో శుభ్రం చేస్తున్నట్లు కమిషనర్ అనుపమ వివరించారు. అదే విధంగా రాత్రుల్లో షాపులు మూసే సమయాల్లో వారు చెత్తను డస్ట్ బిన్లకు ఒక నిర్ధేసిత సమయంలో తెచ్చేలాగా చూడాలన్నారు. స్వచ్ఛ సర్వేక్షన్‌లో దేశంలోనే తిరుపతి నగరం ప్రథమ స్థానంలో వుండేలాగా కృషి చేయాల్సిన బాధ్యత మనందరిపై వున్నదని కార్మికులను ఉద్దేశించి కమిషనర్ అనుపమ అంజలి అన్నారు.



## జనసేన అధినేత పవన్ కల్యాణ్‌పై రెక్కీ చేయించింది చంద్రబాబు మనుషులే.!

విజయవాడ,నవంబరు4,ప్రభాతవార్తప్రతినిధి: జనసేన అధినేత పవన్ కల్యాణ్‌పై రెక్కీ చేయించింది చంద్రబాబు మనుషులేనని ఏపీ రెడ్డి,కమ్మ,కాపు కార్పోరేషన్ల ఛైర్మన్లు ఆరోపించారు.పవన్ కల్యాణ్‌పై అధికార పార్టీ రెక్కీ నిర్వహించిందంటూ సామాజిక మాధ్యమాల్లో జరుగుతున్న తప్పుడు ప్రచారాన్ని వారు ఖండించారు.శుక్రవారం వారు మీడియాతో మాట్లాడుతూ పవన్ రెక్కీ జరిగి ఉంటే,అది చంద్రబాబు మనుషుల పనేనన్నారు.వంగవీటి రంగా హత్య వెనుక ఎవరున్నారో ప్రజలు ఆలోచించాలన్నారు.కోనసీమ,తిరుపతి ఘటనల వెనుక ఎవరున్నారో అందరికి తెలుసనని రెడ్డి కార్పోరేషన్ ఛైర్మన్ సత్యనారాయణరెడ్డి ఆరోపించారు.కోనసీమ, తిరుపతి ఘటనల వెనుక ఎవరున్నారో అందరికి తెలుసునన్నారు.అల్లర్ల వెనుక పవన్ కల్యాణ్ మనుషులున్నారన్నారు.కమ్మ కార్పోరేషన్ ఛైర్మన్ తుమ్మల చంద్రశేఖర్ మాట్లాడుతూ కులాల మధ్య చిచ్చుపెట్టాలని విజయ్, ఆదిత్యచౌదరి,.సాయికృష్ణచౌదరి రెక్కీ నిర్వహించారు.రెక్కీ నిర్వహించిన వారు చంద్రబాబుతో ఫోటోలు దిగారు.కులాల కుంపట్లతో పవన్‌ను చంద్రబాబు బలి పశువును చేస్తున్నారని ఆరోపించారు.కాపు కార్పోరేషన్ ఛైర్మన్ అడపా శేషు మాట్లాడుతూ పవన్ సభకు జనసమీకరణ చేసింది తెలుగుదేశం పార్టీ కాదా? అని ప్రశ్నించారు. కుట్ర పూరిత రాజకీయాలకు చంద్రబాబు కేరాఫ్ అడ్రస్ అన్నారు.రెడ్డి,కాపుల మధ్య గొడవలు పెట్టి చంద్రబాబు లబ్ధిపొందాలని చూస్తున్నారన్నారు. జనం అన్ని గమనిస్తూనే ఉన్నారన్నారు.చీఫ్ ట్రిక్స్ చేస్తే జనం పట్టించుకోరన్నారు.సీఎం జగన్ పాలనలో అభివృద్ధి,సంక్షేమం గురించి ఆలోచిస్తామే తప్ప కుట్రలు గురించి కాదన్నారు.కాపు సామాజికవర్గం మీద కుట్ర జరుగుతుందన్నారు.

## తెలంగాణ సంగీత దర్శకుడు దేవిశ్రీప్రసాద్‌పై సైబర్‌క్రైం పిఎస్‌లో కేసు నమోదు

**హైదరాబాద్, నవంబర్ 4, ప్రభాతవార్త:** ప్రముఖ తెలుగు చలనచిత్ర సంగీత దర్శకుడు దేవీశ్రీ ప్రసాద్‌పై సిటీ సైబర్‌క్రైం పోలీసు స్టేషన్‌లో కేసు నమోదయ్యింది. హరేరామ హరేకృష్ణ మంత్రాన్ని ఓ పరి అనే అల్బమ్‌లో ఐటెంసాంగ్‌గా చిత్రీకరించారని, ఇది హిందువుల మనోభావాలను దెబ్బతీసేదిగా వుందని కరాటే కల్యాణితోపాటు పలు హిందూ సంఘాలు సైబర్ క్రైం పోలీసు స్టేషన్‌లో నాలుగు రోజుల క్రితం ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. ఈ ఫిర్యాదు సందర్భంగా పిటిషన్‌దారులు కొన్ని ఆధారాలను పోలీసులకు అందజేశారు. పవిత్రమైన ఈ మంత్రాన్ని అశ్లీల దుస్తులు, నృత్యాలతో చిత్రీకరించి హిందువుల మనోభావాలను దెబ్బతీశారని వారు ఆరోపించారు. వెంటనే దేవీశ్రీ ప్రసాద్ రూపొందించిన అల్బంలో ఈ గీతాన్ని తొలగించాలని వారు కోరారు. కాగా దీనిపై సైబర్‌క్రైం పోలీసులు మాట్లా డుతూ ఈ కేసులో న్యాయనిపుణుల సలహా మేరకు ముందుకు వెళతామని తెలిపారు. దేవీశ్రీప్రసాద్ స్వీయ సంగీతదర్శకత్వంలో ఆయన నటించిన అల్బం ఇది. ఈ అల్బంలోని ఈ గీతం పలు భాషల్లో అక్టోబర్ నెలలో విడుదలయ్యింది.

# మోడీ, కెసిఆర్ ఇద్దరూ తోడుదొంగలే

## పిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు నిరంజన్

**హైదరాబాద్, నవంబరు 4, ప్రభాతవార్త:** ప్రధానమంత్రి నరేంద్రమోడి, సిఎం కెసిఆర్ ఇద్దరు తోడు దొంగలేనని, ఇద్దరు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశాని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు నిరంజన్ మండ్డిపడ్డారు. శుక్రవారం గాంధీ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. మునుగోడు ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్, బిజె పిలు ఓటర్లకు మందు, డబ్బులను పంచి ప్రజాస్వామ్యాన్ని అవమానపరిచారన్నారు. కొరినంత డబ్బిస్తే కానీ ఓటు వేయడానికి పోలింగ్ స్టేషన్‌కు రామనే స్థాయికి ఓటర్లను దిగజార్చాడానికి ఎవరు కారకులు అంటూ ప్రశ్నించారు. అందుకు కెసిఆర్, మోడి కారుకుల కారా? అన్నారు. మునుగోడు ఉప ఎన్నికల్లో డబ్బు పంపిణీని దేశ వ్యాప్తంగా జాతీయ ఛానల్లలో ప్రసారం కావడం చూసి సిఎం కెసిఆర్ సిగ్గుపడాలన్నారు. దేశంలో ప్రతిపక్షం లేకుండా మోడీ, రాష్ట్రంలో సిఎం కెసిఆర్‌లు చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి నామినేషన్ సమయంలో వెంబడి ఉండి ప్రతిపాదించిన పల్లె రవికుమార్‌ను టిఆర్ఎస్‌లోకి తీసుకోవడం, టిఆర్ఎస్ అభ్యర్థి నామినేషన్ సమయంలో ఉన్న బూర నర్సయ్యను బిజెపిలోకి లాక్కోవడం దీనికి నిదర్శనం అన్నారు. నియంతృత్వ ధోరణితో రాష్ట్రంలో ప్రజాస్వామ్యానికి గోరి కడుతున్న కెసిఆర్ అరుపులు మేక వన్నె పులి అరుపులు అని ప్రజలకు తెలుసునన్నారు. త్వరలోనే అటు మోడికి ఇటు కెసిఆర్‌కు ప్రజలు తగిన గుణపాఠాన్ని చెప్పి ప్రజాస్వామ్యాన్ని రక్షించుకుంటారన్నారు.

# మోడీ, అమిత్‌షా, నడ్డాలపై కేసులు నమోదు చేయాలి

## విడియోల ఆధారంగా ఆయా రాష్ట్రాల్లో హైకోర్టులు సుమోటోగా స్వీకరించాలి

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి సాంబశివరావు

**హైదరాబాద్, నవంబరు 4, ప్రభాతవార్త:** తెలంగాణలో నలుగురు ఎమ్మెల్యేల కొనుగోలుకు సంబంధించిన వ్యవహారంలో సీఎం కేసీఆర్ బైటపెట్టిన వీడియోల ఆధా రంగా ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్రం హోంమంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా, ఆర్గనైజింగ్ సెక్రటరీ బీఎల్ సంతోష్‌పై కేసులు నమోదు చేయాలని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. 8 రాష్ట్రాల్లో ప్రాజాస్వామిక ప్రభుత్వాలను కూల్చివేయడంలో తమ పాత్ర ఉన్నదని.. అలాగే ప్రధాని, కేంద్ర హోం మంత్రి పాత్ర ఉన్నదని వీడియోలో మఠాధిపతులు పదే పదే చెప్పడాన్ని కూనంనేని ప్రస్తావించారు. ఆ వీడియోల ఆధారంగా ఆయా రాష్ట్రాల్లో ప్రభుత్వాలను పడగొట్టడానికి జరిగిన కుట్రపై ఆయా రాష్ట్రాల హైకోర్టులు సుమోటోగా స్వీకరించి విచారణ చేపట్టాలని సాంబశివరావు విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే ఈ వీడియోలను సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి అన్ని రాష్ట్రాల హైకోర్టు ప్రధాన న్యాయమూర్తులకు పంపినట్టు సీఎం కేసీఆర్ చెప్పిన విషయాన్ని కూనంనేని గుర్తు చేశారు. ప్రజాస్వామ్యంలో పెద్దవారైనా, చిన్నవారైనా చట్టం ముందు అందరూ సమానమేనని న్యాయవ్యవస్థ సంకేతాలివ్వాలని కోరారు. తప్పుడు ఆరోపణలతో కవి వరవరరావు, ప్రొఫెసర్ సాయిబాబా, జర్నలిస్టు కప్పన్‌పై కేసులుపెట్టి జైళ్లలో వేశారని.. కానీ ప్రభుత్వాన్ని కూల్చేందుకు స్పష్టమైన ఆధారాలున్న ఎంఎల్‌ఏల కొనుగోలు వ్యవహారం వెనుక ఉన్న అందరిపై కేసులు పెట్టాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉన్నదని సాంబశివరావు అన్నారు. పార్టీ ఫిరాయింపు నిరోధక చట్టం దుర్వినియోగం అవుతుందని.. దానిని అధికారంలో ఉన్న వారు తమకు అనుకూలంగా మార్చుకుంటున్నారని మండిపడ్డారు.

### కేంద్ర స్కాలర్‌షిప్స్‌కు దరఖాస్తు గడువు పెంపు

# 30 వరకు అవకాశం

### ఇంటర్ బోర్డు కార్యదర్శి నవీన్ మిట్టల్

హైదరాబాద్, నవంబరు 4, ప్రభాతవార్త: కేంద్ర మావన వనరుల అభివృద్ధి శాఖ అధ్వర్యంలో సెంట్రల్ సెక్టార్ స్కాలర్‌షిప్ స్కీమ్ కింద ఇచ్చే నేషనల్ స్కాలర్‌షిప్‌కి దరఖాస్తు చేసుకోవడానికి ఈ నెల 30 వరకు అవకాశం కల్పించారు. పెంచిన దరఖాస్తు గడువును విద్యార్థులు ఉపయోగించుకోవాలని ఇంటర్ బోర్డు కార్యదర్శి నవీన్ మిత్తల్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫ్రెష్‌గా దరఖాస్తు చేసుకునే వారితోపాటు రెన్యూవల్ చేసుకునే విద్యార్థులు కూడా పెంచిన గడువును ఉపయోగించుకోవాలన్నారు. విద్యాసంస్థలో వెరిఫికేషన్‌ను డిసెంబర్ 15 వరకు పొడిగించినట్టు తెలిపారు. ప్రాథమికంగా ఎంపిక కాబడిన 54,458 మంది వివరాలు ఇంటర్ బోర్డు అధికారిక వెబ్‌సైట్‌లో ఉన్నట్టు నవీన్ మిత్తల్ ప్రకటనలో పేర్కొన్నారు.

### ఢిల్లీ లిక్కర్ స్కాం.. బోయినపల్లి అభిషేక్‌రావుకు

# బెయిలు ఇవ్వరాదు

## సిబిఐ కోర్టును కోరిన అధికారులు

**హైదరాబాద్, నవంబరు 4, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ లిక్కర్ స్కాంలో అరెస్టయిన హైదరాబాద్‌కు చెందిన రాబిన్ డిస్ట్రిబ్యూషన్ ఎల్ఎల్‌పి డై రక్టర్ బోయినపల్లి అభిషేక్‌రావుకు బెయిలు ఇవ్వవద్దని సిబిఐ అధికారులు ఢిల్లీలోని సిబిఐ కోర్టును కోరారు. అభిషేక్ రావు దాఖలు చేసిన బెయిలు పిటిషన్‌పై శుక్రవారం సిబిఐ కోర్టులో వాదనలు జరగగా ఈ సందర్భంగా సిబిఐ అధికారుల తరపున వారి న్యాయవాదులు వాదనలు వినిపించారు. ఈ కేసులో అభిషేక్ రావు కీలక నిందితుడ ని, ఇతనికి బెయిలు ఇస్తే సాక్షాలు, ఆధారాలు తారుమారు అవుతాయని వారు వాదించారు. నిందితుడు బాగా పలుకుబడి వున్న వ్యక్తిగా వారు కోర్టుకు వివరించారు. అభిషేక్ రావు దాఖలు చేసిన బెయిలు పిటిషన్‌ను కొట్టివేయాలని వారు కోరారు. ఢిల్లీ సర్కారు మద్యం విధానం రూపకల్పనలో కొన్ని కంపెనీలక ప్రయోజనం చేకూరే లా రాబిన్ డిస్ట్రిబ్యూషన్ ఎల్ఎల్‌పి వ్యవహరించిందని, దీని వెనుక అభిషేక్ రావు కీలక పాత్ర వహించాడని సిబిఐ తరపు న్యాయవాదులు సిబిఐ కోర్టుకు తెలిపారు. మ రోవైపు అభిషేక్ రావు తరపు న్యాయవాదులు కూడా తమ వాదనలు వినిపించారు. ఈ కేసులో అరెస్టయిన సమీర్ మహేంద్రుతో తమ క్లయింట్‌కు ఎలాంటి లావాదేవీ లు కానీ నగదు లావాదేవీలు కానీ లేవని వారు కోర్టుకు తెలిపారు. ఈ విషయంలో సిబిఐ చెబుతున్నదంతా అవాస్తవాలని, తమ క్లయింటును ఇరికించే కుట్రగా వారు పేర్కొన్నారు. ఇరువర్గాల వాదనలు విన్న సిబిఐ కోర్టు దీనిపై తదుపరి విచారణనరు ఈ నెల తొమ్మిదవ తేదీకి వాయిదా వేసింది. కాగా అభిషేక్ రావు తెలంగాణలోని అధికార పార్టీ నాయకులు కొందరికి సన్నిహితుడు కావడంతో ఈ ఉదంతం రాష్ట్రంలోనూ సంచలనం రేపడం తెలిసిందే.

# 15 నుంచి టెన్త్ ఒరిజినల్ మెమోలు జారీ!

**హైదరాబాద్, నవంబరు 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలో 10వ తరగతి వార్షిక పరీక్షలు రాసిన విద్యార్థులకు ఈ నెల 15 నుంచి ఒరిజినల్ మెమోలను జారీ చేయనున్నారు. ఇప్పటికే ఇందుకు సంబంధించిన ప్రింటింగ్ ప్రాసెస్‌ను ప్రారంభించిన ఎస్ఎస్‌సీ బోర్డు అధికారులు వారం లోపు పూర్తి చేయనునన్నట్టు తెలిసింది. ఈ నెల 12 వరకు పాఠశాలలకు ఒరిజినల్ మెమోలను పంపిణీ చేయనున్న అధికారులు.. ఈ నెల 15 నుంచి విద్యార్థులకు ఒరిజినల్ మెమోలను అందించడానికి చర్యలు తీసుకుంటున్నారు. వాస్తవానికి ఇప్పటికే విద్యార్థులకు ఒరిజినల్ మెమోలను ఇవ్వాల్సి ఉంటుంది. కానీ ప్రతి ఏడాది లాగా కాకుండా ఈ ఏడాది ఎస్ఎస్‌సీ వార్షిక పరీక్షలు జూన్ 1 నుంచి 10 వరకు నిర్వహించారు. ఆ తరువాత నిర్వహించాల్సిన అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలను ఆగస్టు 1 నుంచి 10 వరకు నిర్వహించి.. సెప్టెంబర్ 1న ఫలితాలను విడుదల చేశారు. ఫలితాలను విడుదల చేసి రెండు నెలలు దాటినా ఇప్పటి వరకు కూడా విద్యార్థులకు ఒరిజినల్ మెమోలను జారీ చేయలేదు. విద్యార్థులు ఇంటర్మీడియట్, పాలిటెక్నిక్, ఐటీఐ కాలేజీల్లో చేరడానికి షార్ట్ మెమోను అందుబాటులో ఉంచారు. దీంతో విద్యార్థులకు అడ్మిషన్లకు ఇబ్బందులు తలెత్తకపోయినప్పటికీ ఒరిజినల్ మెమోలు జారీలో కొంత ఆలస్యం అయిందని విద్యార్థి సంఘాలు, తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ప్రతి ఏడాది మార్చిలో వార్షిక పరీక్షలను నిర్వహించి.. మే నెలలో ఫలితాలను విడుదల చేయడం.. జూన్‌లో అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలను నిర్వహించి ఫలితాలను విడుదల చేసిన తరువాత ఆగస్టులో విద్యార్థులకు ఒరిజినల్ మెమోలను జారీ చేసే వారు. కానీ ఈ ఏడాది వార్షిక పరీక్షలే జూన్‌లో నిర్వహించారు. దీంతో అడ్వాన్స్‌డ్‌న సప్లిమెంటరీ పరీక్షలను ఆగస్టులో నిర్వహించినందున ఒరిజినల్ మెమోల జారీలో ఆలస్యం అయినట్టు అధికారులు చెబుతున్నారు. వాస్తవంగా ఒరిజినల్ మెమోల జారీ సమయంలో చాలా జాగ్రత్తలు తీసుకోవల్సి వస్తుందని అధికారులు చెబుతున్నారు. వార్షిక, అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు ముగిసిన అనంతరం విద్యార్థులు వారి కోరిక మేరకు వారి జవాబుపత్రాలను వారికే ఇవ్వడం.. అలాగే అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల్లో పాసైతే వారి మెమోలను అప్‌డేట్ చేయడం.. ఇంకా విద్యార్థుల పేరులో తప్పులు ఉండటం.. పుట్టిన తేదిలో తప్పులు ఇలాంటి వాటిని కూడా ఒరిజినల్ మెమో జారీ కంటే ముందుగానే చెక్ చేసుకునే అవకాశం కల్పిస్తున్నందున చాలా జాగ్రత్తలు పాటించి ఒరిజనల్ మెమోలను జారీ చేయాల్సి ఉంటుందని ఎస్ఎస్‌సీ బోర్డు అధికారులు చెబుతున్నారు. ఇన్ని జాగ్రత్తలు ఉండటంతోపాటు.. ఈ ఏడాది పరీక్షలు ఆలస్యంగా నిర్వహించిన నేపథ్యంలోనే ఒరిజినల్ మెమోల జారీలోనూ కొంత ఆలస్యం అవుతుందని చెబుతున్నారు. అయితే ఇప్పటికే ఒరిజినల్ మెమోల ప్రింటింగ్‌ను ప్రారంభించామని.. వారంలోపే ప్రింటింగ్ పూర్తి కానున్నట్టు అధికారులు చెబుతున్నారు. రాష్ట్రంలో జూన్ 1 నుంచి 10 వరకు జరిగిన టెన్త్ వార్షిక పరీక్షలకు 5,03,579 మంది హాజరైతే వారిలో 4,53,201 మంది పాసయ్యారు. ఇక ఆగస్టు 1 నుంచి 10 వరకు జరిగిన అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల్లో 38,477 మంది పాసయ్యారు. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 4,91,678 మందికి ఎస్ఎస్‌సీ బోర్డు ఒరిజినల్ మెమోలను జారీ చేయాల్సి ఉంది.

### వారంలో ప్రింటింగ్ పూర్తి

### 12వ తేదీకి నాటికి స్కూళ్లకు చేరనున్న మెమోలు

**టెన్త్ విద్యార్థులకు వెంటనే ఒరిజినల్ మెమోలు జారీ చేయాలి: సంతోష్‌కుమార్**

టెన్త్ వార్షిక పరీక్షలు రాసి పాసైన విద్యార్థులకు వెంటనే ఒరిజినల్ మెమోలను జారీ చేయాలని తెలంగాణ స్కూల్ టెక్నికల్ కాలేజెస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు అయినేని సంతోష్ కుమార్ డిమాండ్ చేశారు. ఎస్ఎస్‌సీ ఫలితాలు వచ్చి 4 నెలలు అవుతున్నా బోర్డు అధికారులు ఎందుకు జాప్యం చేస్తున్నారని ప్రశ్నించారు. ఉన్నత చదువులకు వెళ్లే వారికి సర్టిఫికెట్ వెరిఫికేషన్‌లో ఆయా విద్య సంస్థలు ఒరిజినల్ మెమోలను అడగడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కాబట్టి వెంటనే విద్యార్థులకు ఒరిజినల్ మెమోలను జారీ చేయాలని అధికారులను సంతోష్ కుమార్ డిమాండ్ చేశారు.

# ఆ ప్రదేశం ఎక్కడ?

## గెస్ చేయండి: మంత్రి కెటిఆర్ ట్వీట్

**హైదరాబాద్, నవంబరు 4, ప్రభాతవార్త:** రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కె.తారక రామారావు తన ట్విట్టర్ పేజిలో ఒక ఫొటోను షేర్ చేశారు. ఆ ప్రదేశం ఎక్కడ ఉందో గెస్ చేయగలరా? అంటూ అంటూ నెటిజన్లను ప్రశ్నించారు. ఆ ట్వీట్‌పై నెటిజన్ల నుంచి భారీగా స్పందన వచ్చింది. అది గండిపేట పార్కు అంటూ కొందరు ట్వీట్ చేయగా, ఇంకొందరేమో పక్కా తెలంగాణలో ఎక్కడో ఒక చోట ఉంది అంటూ సమాధానం ఇచ్చారు. చాలా మంది గండిపేట లేక్ పార్కు అంటూ సమాధానం ఇచ్చారు. ఈ ట్వీట్‌పై మంత్రి కెటిఆర్ సమాధానం ఇచ్చారు.

హైదరాబాద్ సమీపం లోని గండిపేట పార్కు అంటూ పేర్కొన్నారు. పర్యాటకులను కనువిందు చేసేలా గండిపేటలో 18 ఎకరాల విస్తీర్ణంలో హెచ్ఎండిఎ 35.6 కోట్లు వెచ్చింది సర్వాంగ సుందరంగా నందనవనాన్ని నిర్మించింది. ఈ పార్కును మంత్రి కెటిఆర్ గత కొద్ది రోజుల క్రితం ప్రారంభించారు. ఫ్లవర్ టెర్రాస్, ఫిక్‌నిక్ స్పెసెస్, ఓపెన్ ఎయిర్ థియేటర్, కిడ్స్ ప్లే ఏరియా, ఫుడ్ కోర్టులను ఏర్పాటు చేశారు. సందర్శకులను కట్టి పడేలా పార్కును నిర్మించారు.

# కాంట్రాక్ట్ లెక్చరర్ల క్రమబద్ధీకరణ ప్రక్రియను వేగవంతం చేయాలి

## ● విద్యామంత్రి సబితకు టిఎస్‌జిసిసిఎల్ఎ వినతి



**హైదరాబాద్, నవంబరు 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్, డిగ్రీ, పాలిటెక్నిక్ కళాశాలల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ లెక్చరర్స్ క్రమబద్ధీకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కళాశాలల కాంట్రాక్ట్ లెక్చరర్స్ అసోసియేషన్ (టీఎస్‌టీసీసీఎల్ఏ)-475 డిమాండ్ చేసింది. క్రమబద్ధీకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని అసోసియేషన్ నేతలు విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని శుక్రవారం కలిసి విజ్ఞప్తి చేశారు. మంత్రిని కలిసిన వారిలో అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ వి శ్రీనివాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కొప్పిశెట్టి సురేష్, నాయకులు కె శ్రీనివాస్, నగేష్, భాస్కర్, మూర్తి, రాజు, రాఘవేంద్ర, మదార్ తదితరులు ఉన్నారు. జీవో నంబర్ 16 ప్రకారం తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్‌ఉద్యోగులు, లెక్చరర్లను క్రమబద్ధీకరించడానికి ప్రభుత్వం సమాచారాన్ని సేకరించిందని.. ఈ నేపథ్యంలో ప్రభుత్వ కాలేజీల్లో పని చేస్తున్న కాంట్రాక్ట్ లెక్చరర్స్‌ను క్రమబద్ధీకరించడానికి గత 5 నెలల నుచి ప్రిన్సిపాల్స్ నుంచి కమీష్ణనర్ స్థాయి వరకు కాంట్రాక్ట్ లెక్చరర్స్ సమాచారాన్ని సేకరించారని నాయకులు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఇవన్నీ కూడా సచివాల యం స్థాయిలోనే ఉన్నాయని.. క్రమబద్ధీకరణ ప్రక్రియ ఆలస్యం అవుతుం డటంతో కాంట్రాక్ట్ లెక్చరర్ల కుటుంబాలు మానసిక ఆవేదనకు గురవుతున్నారని అన్నారు. కాంట్రాక్ట్ లెక్చరర్ల కుటుంబాల ఆవేదనను దృష్టిలోపెట్టుకొని క్రమబద్ధీకరణ ప్రక్రి యను వేగవంతం చేయాలని మంత్రిని కోరారు. ప్రభుత్వ కళాశాలల్లో పని చేస్తున్న కాంట్రాక్ట్ లెక్చరర్స్ అందరినీ క్రమబద్ధీకరిం చవలసిందిగా కోరినట్టు తెలిపారు. కాంట్రాక్ట్ లెక్చరర్ల క్రమబద్ధీకరణను వేగ వంతం చేయాలని కోరుతూ విద్యా శాఖ కార్యదర్శి వాకాటి కరుణ, ఇంటర్ విద్య కమిషనర్ నవీన్‌మిట్టల్‌కు కూడా వినతిపత్రం సమర్పించినట్టు తెలిపారు.

# మునుగోడు ఫలితంతో తగ్గనున్న కెసిఆర్ అహంకారం

### బిజెపి రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి తరుణ్‌చుగ్

**హైదరాబాద్, నవంబరు 4, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రజల విశ్వాసాన్ని సిఎం కెసిఆర్ కోల్పోయారని బిజెపి రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి తరుణ్‌చుగ్ మండిపడ్డారు. టిఆర్ఎస్ ఎమ్మెల్యేలకు ఎర వ్యవహారంలో బిజెపి నేతలపై సిఎం కెసిఆర్ చేసిన ఆరోపణల నేపథ్యంలో ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ కేసులో బిజెపికి ఎలాంటి సంబంధం లేదన్నారు. ఒక్క ఎమ్మెల్యేలను కూడా కొనుగోలు చేయాలని తాము చూడలేదన్నారు. కెసిఆర్ తన పార్టీ గురించి ఆందోళన చెందుతున్నారన్నారు. ఫాంహౌజ్‌లో సినిమా కథ అల్లారన్నారు. ఎమ్మెల్యేలకు ఎర వ్యవహారంలో బిజెపికి సంబంధం లేదని ఇప్పటికే తెలంగాణ పార్టీ అధ్యక్షులు బండి సంజయ్ యాదాద్రి ఆలయంలో ప్రమాణం చేశారన్నారు.

టిఆర్ఎస్ నేతలు నిజాయితీగా ఉంటే ఎందుకు ప్రమాణం చేయడం లేదని ప్రశ్నించారు. తన పార్టీ గురించి కలలోనూ కెసిఆర్ కంగారు పడుతున్నారన్నారు. టిఆర్ఎస్ ఎమ్మెల్యేలపై కెసిఆర్‌కు విశ్వాసం లేదన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వ పాపాలను ప్రజలు తప్పకుండా బదిలిస్తారన్నారు. రాష్ట్రంలో అరాచక పాలన సాగుతుందన్నారు. కెసిఆర్ అహంకారం మునుగోడు ఫలితంతో తగ్గుతుందన్నారు. మునుగోడు ఉప ఎన్నికల్లో బిజెపి కార్యకర్తలు కష్టపడి పనిచేశారని, వారికి ఆయన దన్యవాదాలు తెలిపారు. ప్రధాని మోడిపై సిఎం కెసిఆర్ తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. ప్రధాని కావాలంటూ కెసిఆర్ కలలు కంటున్నారని, అయితే ప్రజాస్వామ్య బద్దంగా ఎవరైనా ప్రధానమంత్రి కావోచ్చునన్నారు. ప్రధాని దేశాభివృద్ధికి అనేక చర్యలు తీసుకున్నారన్నారు. దేశ ప్రజల కోసం ఘర్‌ఘర్ పాని, ఉచిత విద్య, రైతులకు రైతు బీమా, నగదు బదలీ వంటి చర్యలు తీసుకున్నారన్నారు.

### కారులో వేరే మహిళతో ఉన్న సిఐను

# రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్న భార్య



ఇన్‌స్పెక్టర్ రాజు (ఫైల్)

### ● విధినిర్వహణలో ఉన్న పోలీసులపై దాడిచేసిన సిఐపై కేసు నమోదు

**హైదరాబాద్ (వనస్థలిపురం), నవంబరు 4, ప్రభాతవార్త:** మరో మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకున్న ఇన్‌స్పెక్టర్ రాజును రెడ్‌హ్యాండెడ్‌గా ఆయన భార్య పట్టుకు న్నారు. విధులు నిర్వహిస్తున్న పోలీసులపై దాడిచేసి గాయపర్చిన ఇన్‌స్పెక్టర్‌పై వనస్థలిపురం పోలీసులు కేసు నమోదు చేసారు. వివరాల్లోకి వెళితే.. హైదరాబాద్ సిటీ సౌత్‌జోన్ కంట్రోల్ విభాగంలో జి.రాజు (42) ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహి స్తున్నాడు. బిఎన్‌రెడ్డినగర్‌లో భార్య, పిల్లలతో నివాసముంటున్నాడు. మునుగోడు ఉపఎన్నికలకు బందోబస్తుకు వెళ్లిన ఇన్‌స్పెక్టర్ గురువారంరాత్రి ఇంటికి వచ్చి, వెంటనే తన కారులో బయటకువెళ్లాడు. అనుమానం వచ్చిన భార్యాపిల్లలు రాజు కారు అనుసరించారు. అర్ధరాత్రి సమయంలో రాజు కారు వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని సాగర్ కాంప్లెక్స్ సమీపంలోని చెట్ల పొదల్లో కనిపించింది. రాజు భార్య కారు వద్దకు వెళ్లి చూడగా కారులో ఉన్న భర్త మరో మహిళతో ఉన్నాడు. దీంతో రాజు కారు దిగివచ్చి వెళుతుండగా ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగింది. ఆ సమయంలో విధినిర్వహణలో ఉన్న బీట్‌కానిస్టేబుల్ రామకృష్ణ, హోంగార్డు నాగా ర్జునాయుడు అక్కడికి చేరకున్నారు. గొడవ ఏమిటని ప్రశ్నించగా నేను సిఐ రాజు నని, నన్నే ప్రశ్నిస్తారా? అంటూ వారిని దుర్భాషలాడుతూ దాడిచేసి గాయపర్చాడు. సమాచారాన్ని అందుకున్న పెట్రోలింగ్ పోలీసులు హెడ్‌కానిస్టేబుల్ వేణుగోపాల్ అక్కడికి వచ్చి వివరాలు కోరగా వారితోనూ సిఐ గొడవకు దిగాడు. మద్యం మత్తులో ఉన్న సిఐ రాజును పోలీసులు వనస్థలిపురం పోలీస్‌స్టేషన్‌కు తీసుకువచ్చారు. సిఐకి డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్ష చేస్తుండగా పోలీస్‌స్టేషన్‌లో సైతం పోలీసులపై గొడవకు దిగాడు. పోలీస్ కానిస్టేబుల్ రామకృష్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు వనస్థలిపురం పోలీసులు ఇన్‌స్పెక్టర్ రాజుపై కేసు నమోదుచేసి, వైద్యపరీక్షల నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నారు.

# కోమటిరెడ్డి షోకాజ్ నోటీసుపై కొనసాగుతున్న సందిగ్ధత

## సమాధానం ఇచ్చారని కొందరు.. లేదని మరికొందరు

**హైదరాబాద్, నవంబరు 4, ప్రభాతవార్త:** భువనగిరి ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి షోకాజ్ నోటీసుపై ఇంకా సందిగ్ధత కొనసాగుతుంది. షోకాజ్ నోటీసుకు సమాధానం ఇచ్చారంటూ కొందరు పేర్కొనగా, మరికొందరు షోకాజ్ నోటీసుకు సమాధానం ఇవ్వకపోవడంతో మరోసారి నోటీసలు జారీ చేశారని అంటున్నారు. సరైన సమయంలో నోటీసులకు సమాధానం ఇవ్వకపోవడంతో మరోసారి నోటీసులు ఇచ్చారని ప్రచారం జరుగుతుంది. మరోవైపు సమాధానం ఇచ్చారని పేర్కొంటున్నారు. కాంగ్రెస్ పార్టీలో నేను చాలా సీనియర్ నేతనని, అయితే నా సీనియారిటీ పార్టీలో సరైన ప్రాధాన్యత ఇవ్వడం లేదని భువనగిరి ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేర్కొన్నారు. ఏఐసిసి ఇచ్చిన షోకాజ్ నోటీసుకు ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సమాధానాన్ని సీల్డ్ కవర్‌లో పంపించినట్లు తెలిసింది. పార్టీ నియమ నింధనలు ఉల్లంఘించి బిజెపికి ఓటు వేయాలని మునుగోడు కాంగ్రెస్ నాయకులు ఫోన్ చేసి చెప్పడంపై ఏఐసిసి క్రమ శిక్షణ కమిటీ గత నెల 22 కోమటిరెడ్డి వెంకటరెడ్డికి షోకాజ్ నోటీసులను జారీ చేసింది. అయితే నవంబరు 1వ తేదీ వరకు గడువు ఇచ్చింది. అయితే షోకాజ్ నోటీ సుకు నవంబరు 1వ తేదీన సమాధానం ఇచ్చినట్లు తెలిసింది. సమాధానాన్ని సీల్డ్ కవర్‌లో పంపించినట్లు సమాచారం. అది ఫేక్ ఆడియో అని, ఆ వాయిస్ నాది కాదని, మార్ఫింగ్ చేశారన్నారు. పార్టీలో నేను చాలా సీనియర్‌ను ఎన్ఎస్‌యుఐ విద్యార్థి విభాగం నుంచి కాంగ్రెస్ పార్టీలో ఉన్నాను. గడిచిన 35 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి విధేయుడిగా పనిచేస్తున్నాని, అయితే పార్టీలో తనకు సరైన ప్రాధా న్యత ఇవ్వడం లేదని సమాధానం ఇచ్చినట్లు తెలిసింది.

# పవన్‌కల్యాణ్ ఇంటి వద్ద రెక్కీ వార్త

## ముగ్గురికి పోలీసుల తాఖీదుదు

**హైదరాబాద్, నవంబరు 4, ప్రభాతవార్త:** సినీనటుడు, జనసేన అధ్యక్షుడు పవన్‌కల్యాణ్ ఇంటి వద్ద గుర్తుతెలియనివ్యక్తులు రెక్కీ నిర్వహించారని వచ్చిన వార్తలపై పోలీసులు విచారణ చేపట్టారు. అయితే ఇదంతా అవాస్తవమని వారు తేల్చారు. మద్యం మత్తులో వున్న ఆదిత్యవిజయ్, వినోద్, సాయికృష్ణ అనే యువకులు కారులో వస్తూ పవన్‌కల్యాణ్ ఇంటివద్ద ఆగి బౌన్సర్లతో గొడవకు దిగారని పోలీసుల విచారణలో తేలింది. అంతకుమించి ఎలాంటి రెక్కీ జరగలేదని పోలీసులు తేల్చారు. ఈ క్రమంలో ముగ్గురు యువకులకు పోలీసులు తాఖీదులు జారీచేయడంతోపాటు పెట్టి కేసు నమోదు చేశారు. పవన్‌కల్యాణ్ ఇంటి వద్ద ఆగిన గుజరాత్ రిజిస్ట్రేషన్ కారు సాయికృష్ణదిగా తేలింది. మద్యం మత్తులోనే తాము గలాటా చేశామని వారు అంగీకరించారని పోలీసులు తెలిపారు.



కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి వినతిపత్రం ఇస్తున్న ఆర్.కృష్ణయ్య, గుజ్జ కృష్ణ, వరప్రసాద్ తదితరులు

# జనగణనలో కులగణన చేసేలా ప్రభుత్వంపై ఒత్తిడి పెంచండి

## చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించండి

### కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి ఎంపి ఆర్.కృష్ణయ్య వినతి

**హైదరాబాద్, నవంబరు 4, ప్రభాతవార్త:** త్వరలో కేంద్ర ప్రభుత్వం చేపట్టబోయే జనాభా గణనలో కులగణన చేపట్టాలని, పార్లమెంట్‌లో బిసి బిల్లు పెట్టి 50శాతం రిజర్వేషన్లు కల్పించాలని, అందుకు కేంద్రప్రభు త్వంపై ఒత్తిడి పెంచాలని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపి. అర్.కృష్ణయ్య కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిని కోరారు. ఈ మేరకు శుక్రవారంలో జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, ఓబిసి సంఘం అధ్యక్షులు అంగిరేకుల వరప్రసాద్ యాదవ్, జాతీయ నాయకులు చంద్ర శేఖర్‌లతో కూడిన ప్రతినిధి బృందంతో ఢిల్లీలోని కిషన్‌రెడ్డి కార్యాలయంలో ఆయన్ను మర్యాదపూర్వకంగా కలిసి 15 డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ పార్లమెంట్‌లో బిసి బిల్లు పెట్టాలని అలాగే బిసి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే కేంద్రప్రభుత్వశాఖలలో, ప్రభుత్వరంగ సంస్థలలో ఖాళీగా ఉన్న 16లక్షల ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలన్నారు. అలాగే పంచాయతీరాజ్ సంస్థలో బిసి రిజర్వేషన్లను 50శాతంకు పెంచాలని ఈరిజర్వేషన్లకు రాజ్యాంగ భద్రత కల్పిం చాలన్నారు. అంతేకాకుండా బిసిల విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లపై ఉన్న క్రిమిలేయర్ తొలగించాలన్నారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి స్పందిస్తూ త్వరలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో బిసిల డిమాండ్లపై చర్చలు జరుపుతామని హామీ ఇచ్చారని .. ఈ చర్చలకు బిసిసంఘాల కూడా రావాలని కోరినట్లు పేర్కొన్నారు. మంత్రిని కలిసిన వారిలో నాయకులు మోక్షిత్, ఓంప్రకాశ్ తదితరులు ఉన్నారు.

# రహస్య ఒప్పందాలు చేసుకున్న బిజెపి, టిఆర్ఎస్

## మాజీ ఎంపి మల్లు రవి

**హైదరాబాద్, నవంబరు 4, ప్రభాతవార్త:** కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని టిఆర్ ఎస్‌లు రెండు రహస్య ఒప్పందాలు చేసుకున్నాయని మాజీ ఎంపి మల్లు రవి మండిపడ్డారు. శుక్రవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా మల్లు రవి మాట్లాడుతూ రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్ర అక్టోబరు 23న తెలంగాణలో ప్రవేశించినప్పటి నుంచి ఇప్పటి వరకు విజయవంతంగా యాత్ర కొనసాగుతుందన్నారు. ప్రజలు పెద్దఎత్తున పాల్గొని నడుస్తున్నారన్నారు. భారత్ జోడో యాత్ర ఎందుకు చేయాల్సి వస్తుందో రాహుల్‌గాంధీ కార్నర్ మీటింగ్‌లో చెబుతున్నారన్నారు.

ప్రజాస్వామ్య, చట్ట బద్ధంగా జరగాల్సిన పాలన కాకుండా మోడి పాలన కొనసాగుతుందన్నారు. ప్రజల కోసం ఏర్పాటు చేసిన ఇడి, సిబిఐ, ఇన్‌కమ్‌టాక్స్ ప్రజలకు వ్యతిరేకంగా జరిగితే ఉపయో గించాలన్నారు. కానీ బిజెపి పార్టీ కోసంరాష్ట్రంలో ఉన్న టిఆర్ఎస్ పార్టీకి సొంత సంస్థల మాదిరిగా పనిచేస్తున్నాయన్నారు. ప్రశ్నిస్తే కేసులు పెట్టి వేదిస్తామంటూ భయపెట్టి పాలన సాగిస్తున్నాన్నారు. ఎనిమిది సంవత్సరాల టిఆర్ఎస్, బిజెపి రాజ్యాంగ బద్ద సమస్యలను వాల్ల వ్యక్తిగత ప్రయోజనాలకు ఉపయోగిస్తున్నారన్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రజాప్రతినిధులు ప్రజల కోసం పనిచేయకపోతే ప్రశ్నించే హక్కు రాజ్యాంగం కల్పించిందన్నారు. కాంగ్రెస్ పార్టీ రైట్ టూ ఇన్ఫర్‌మేషన్ యాక్టు తీసుకుని వచ్చి జవాబు దారి తనాన్ని పెంచిందన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్తలో ప్రజలే ప్రభుత్వానికి యజమానులు అన్నారు. బ్రిటీషు వాళ్లు ఎలా విభజించి పాలించారో అలాగే చేస్తున్నారన్నారు. సంపద కొంత మంది చేతుల్లో ఉంటుందన్నారు. కులాలు, మతాలు, ప్రాంతాల పేరుతో విభజన చేసి పాలన సాగిస్తున్నారన్నారు. అప్పుడు ఈస్ట్ ఇండియా కంపెనీ పేరుతో పాలన సాగితే ఇప్పుడు బిజేపి పేరుతో పాలన సాగుతుందన్నారు. ప్రజలకు ప్రశ్నించే హక్కు లేకుండా చేశారన్నారు. చట్ట ప్రకారం పాలనను పునరుద్ధరించాలని రాహుల్ యాత్ర జరుగుతుందన్నారు. కన్యకుమారి నుంచి కశ్మీర్ వరకు 3500 కిలోమీటర్లు నడుస్తున్నారన్నారు. స్వాతంత్ర్యాన్ని ప్రజలకు అందించేందుకు యాత్ర చేపడుతున్నాన్నారు. నవంబరు 7వ తేది వరకు తెలంగాణాలో యాత్ర కొనసాగుతుందన్నారు. దేశంలో నిరుద్యోగం పెరిగిందని, సంచుల్లో డబ్బులు, చేతుల్లో సరుకులుగా మారిందన్నారు. రైతు సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. ప్రభుత్వ సంస్థలను ప్రైవేటు పరం చేస్తున్నారన్నారు.

సమాజంలో అందరూ సమానంగా అభివృద్ధి చెందాలని రాహుల్‌గాంధీ పాదయాత్ర చేస్తున్నారన్నారు. ఈ పాదయాత్ర ద్వారా తెలంగాణ ప్రజల సమస్యలు, బాధలు జీవనోపాధి సంస్కృతి పూర్తిగా అర్థమవుతుందన్నారు. తెలంగాణ ఒక్క రాష్ట్రంలోనే సాయుధ పోరాటం వల్ల స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. మిగిలిన రాష్ట్రాలకు అహింస వల్ల వచ్చిందన్నారు. తెలంగాణ ఒక చైతన్యం కలిగిన రాష్ట్రం అన్నారు.


# 250 థియేటర్లలో ఎఎన్నార్ మూవీ 'ప్రతిబింబాలు'



రాజేశ్వర్ రాచర్ల సమర్పణలో విష్ణుప్రియ సినీ కంబైన్స్ పతాకంపై అక్కినేని నాగేశ్వరరావు, జయసుధ జంటగా కీ.శే కెఎస్ ప్రకాశ రావు దర్శకత్వంలోజాగర్లమూడిరాధాకృష్ణమూర్తి నిర్మించిన చిత్రం ప్రతిబింబాలు.. ఈసినిమా 40 సంవత్సరాల తర్వాత నిర్మాత జాగర్ల మూడి రాధాకృష్ణమూర్తి ఈచిత్రాన్ని మొదటిసారిగా 250 థియేటర్లలోవిడుదల చేస్తున్నారు.. ఈసందర భంగా మీడియా సమావేశం నిర్వహించారు.. నిర్మాత జాగర్లమూడి రాధాకృష్ణ మూర్తిమాట్లాడుతూ, ఇంతకుముందు నేను తీసిన సినిమాలు అన్నీ విజయం సాధించాయని, ఆ సినిమాలను చూసి నాగేశ్వరరావుగారు నన్ను పిలిచి నాతో సినిమా చెయ్యమని కాల్షీట్స్ ఇచ్చారన్నారు. 1982లో ఈసినిమాస్టార్ట్చేసి ఏకధాటిగా షూట్చేశామన్నారు. ఇందులో ఆయన డ్యూయల్ రోల్ పోషించారని, ఈ సినిమా కొంత షూట్ఉందనగా, వారికి హార్ట్ ఎటాక్ రావటంతో ఆయన అమెరికా వెళ్లారన్నారు.. దీంతోఆరోగ్యం బాగుండాలని షూటింగ్ను ఆపేశామన్నారు.. రెండేళ్ల తర్వాత వచ్చిన ఎఎన్ఆర్గారు షూటింగ్ పెట్టుకోమన్నారని,ఇంతా రెడీ చేసుకున్నాక ప్రెగ్నెంట్తో ఉన్న జయసుధగారు నేను డెలివరీ అయ్యేవరకు షూటింగ్ చేయనని అన్నారని , కాగా తను డెలివరీ అయిన తర్వాత ఇద్దరూ డేట్స్ ఇస్తే డైరెక్టర్ రాలేకపోయారన్నారు. ఆ తర్వాత నాగేశ్వరరావుగారే కల్పించుకుని కెఎస్ప్రకాష్గారి మిగిలిన సినిమాను డైరెక్టు చేయ మని చెప్పటంతో తన సపోర్ట్తో సినిమాను పూర్తిచేశా మ న్నారు.. ఆ తర్వాత ఫైనాన్స్ పరమైన ఇబ్బందితో ఆగి పోయిందన్నారు. అయితే ఈసినిమా రిలీజ్ కోసం 40 ఏళ్ల గా పడుతున్న ఆరాటం ఇంతా ఇంతా కాదన్నారు. ఈ టైంలో రాచర్ల రాజేశ్వర్రావు రిలీజ్ చేయటానికి ముందుకు వచ్చారని, వారికి ధన్యవాదాలు అన్నారు. కార్యక్రమం లో ఫిల్మ్ఛాంబర్ అధ్యక్షుడు బసిరెడ్డి , నిర్మాత రాచర్ల రాజేశ్వర్ర రావు, ప్రొడ్యూసర్ కౌన్సిల్ సెక్రటరీ ప్రసన్నకుమార్, ప్రముఖ నిర్మాత తుమ్మలపల్లి రామసత్యనారాయణ ప్రసం గించారు. ఈనెల 5న ఈచిత్రం విడుదల కానుంది.

# యశోద కమర్షియల్ ప్యాకేజ్ స్క్రిప్టు

స్టార్ హీరోయిన్ సమంత టైటిల్ పాత్రలోనటించిన తాజా చిత్రం 'యశోద'..శ్రీదేవి మూవీస్ పతాకంపై ప్రముఖ నిర్మాత శివలెంక కృష్ణ ప్రసాద్ నిర్మించారు.. హరి, హరీష్ దర్శకత్వం వహించారు. ఇందులో ఉన్నిముకుందన్ ఓ ప్రధానపాత్రలో నటించారు.. నవంబర్ 11న ప్రపంచ వ్యాప్తంగా తెలుగు,తమిళ,కన్నడ,మలయాళ, హిందీ భాషల్లో విడుదల కానుంది.. ఈసందర్భంగా ఉన్నిముకుందన్ మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే...





తెలుగులో మూడు సినిమాలు చేశాను.. ప్రతి సినిమాలో మంచిక్యారెక్టర్ ప్లేచేశా.. ఆ సినిమాలు కూడ హిట్ అయ్యాయి. ఇపుడు యశోదలో సమంతతో కలిసి నటించా.. ఆమె చాలా టాలెంటెడ్ యాక్టర్.. నటుడిగా నా విషయానికొస్తే. కథ ఎలా ఉంది..అందులో నా పాత్ర ఎంటి.. అని చూస్తాను.. ఆ పాత్రలో నేను ఎంత చేయగలను.. అనేది ఆలోచిస్తా... నటుడిగా కొత్తదనం చూపించటం కూడ ముఖ్యమే కదా.. యశోద షూటింగ్ వెరీ వెరీ ఎంగేజింగ్ ప్రాసెస్... మంచి సినిమా తీశాం.. ప్రేక్షకుల స్పందన తెలుసుకోవటం కోసం ఎదురుచూస్తున్నాను.. దర్శకులు ఈ కథ చెప్పినపుడు వెంటనే ఒకే చెప్పేశా.. ఈచిత్రంలో నా క్యారెక్టర్ గురించి ప్రస్తుతానికి చెప్ప లేను.. ఎందుకంటే మీరు సినిమా చూస్తేనే తెలుస్తుంది.. నేను వెంటనే ఒకే చెప్పటానికి కారణం కూడ కథే.. నా రోల్ గురించి ప్రస్తుతానికి సస్పెన్స్ లో ఉండని వ్వండి.. సమంత చాలా డెడికేటెడ్ అండ్ హార్డ్ వర్కింగ్ యాక్ట్రెస్... తన పాత్ర కోసం ఆవిడ చాలా ప్రిపేర్ అయ్యారు.. ఫైట్స్ బాగా చేశారు.. యాఓన్, ఎమోషనల్ సీన్స్ చేశారు. సెట్లో ఇతర ఆర్టిస్టులతో చక్కగామాట్లాడతారు.. ఒక సన్నివేశం చేసేటపుడు ఎలా చేస్తేబాగుంటుందని ఐడియాస్ డిస్కస్ చేసుకున్నాం.. మల యాళంలో వర్కింగ్ స్టైల్ కొంచెం డిఫరెంట్గా ఉంటుంది. నటుడిగా రిహార్సల్స్ ఇవ్వటానికి నేను కొంచెం ఆలోచిస్తా.. మలయాళ సినిమా సెట్లో ఇతర ఆర్టిస్టులకు సర్ప్రైజ్ ఇవ్వాలని చూస్తా.. ముందు ఏం చేస్తానో చెప్పను.. డైరెక్టు కెమెరా ముందు చేసి చూపిస్తా.. అపుడు వాళ్ల ఎక్స్ప్రెషన్స నాచురల్గా ఉంటాయి. మలయాళంలో కూడ మంచి స్పందన వచ్చింది.అన్ని భాషల ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వస్తోంది.. అందరినీ ఆకట్టుకునే కమర్షియల్ ప్యాకేజ్ స్క్రిప్టు ఇది.. థియే టర్లలో చూసి ఎంజాయ్ చేస్తారని ఆశిస్తున్నాను.. సరోగసీ..వ్యక్తిగత పరమైన అంశం... అది చట్ట ప్రకారం సరోగసీని ఆశ్రయించినపుడు ఎవరికీ ఎటువంటి సమస్య ఉండదు.. సరోగసీ అనేదిచెప్పటం సులభమే.. కానీ అదొక ఎమోషనల్ జర్నీ. ఈజీగా దానిపై కామెంట్ చేయకూడదు.. సైంటిఫిక్గా చూస్తే.. మిరాకిల్.. పురాణాల్లో మనం అటువంటి వాటిగురించి విన్నాం.. ప్రస్తుతం మలయాళంలో రెండు మూడు చేస్తున్నాను.. మాలికాపురం సినిమా పాన్ఇండియా కాన్సెప్ట్తో చేస్తున్నాం.. తెలుగులో కూడ దాన్ని విడుదల చేస్తున్నాం.

# సెలబ్రిటీస్...జాలీగా వెకేషన్ ట్రిప్



## మెగాపవర్స్టార్ దంపతులు సరదాగా ఎంజాయ్

మెగా పవర్స్టార్ రామ్చరణ్ తాజాగా శంకర్ దర్శకత్వంలో ఆర్సి 15 మూవీచేస్తున్న విషయం తెలిసిందే.. చరణ్ సరసన ఈ చిత్రంలో కియారా ఆద్వానీ నటిస్తోంది.. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్పై దిల్రాజు ఈ మూవీని భారీ పాన్ ఇండియా మూవీగా తీర్చిదిద్దుతున్నారు.. థమన్ సంగీతం అందిస్తున్నారు.. ఈమూవీ ఇప్పటికే చాలా వరకు షూటింగ్ పూర్తిచేసుకుంది.. రామ్ చరణ్, ఎన్టీఆర్ కలిసి తాజాగా ఆర్ఆర్ఆర్ మూవీ జపాన్లో విడుదలైన సంగతి తెలిసిందే.. ఈసంద ర్భంగా అక్కడ ప్రమోషన్స్ కోసం భార్య ఉపాసన తో కలిసి జపాన్ వెళ్లిన చరణ్ అనంతరం సౌత్ ఆఫ్రికాకు వెకేషన్ కోసం వెళ్లారు. అక్కడే భార్య ఉపాసనతో కలిసి సరదాగా ఎంజాయ్ చేసి ఇండియాకు విచ్చేశారు. కాగా చరణ్ అక్కడ పలు అందమైన ప్రదేశాలు చుట్టిన ఈ జంట కొన్ని ఫొటోలు దిగారు. అందులో రెండు బ్యూటిఫుల్ ఫొటోలను తన సోషల్మీడియా అకౌంట్స్లో పోస్ట్చేశారు.. ఈ జంట స్టైలిష్ దుస్తుల్లో కన్పించిన లుక్స్ ఆకట్టుకున్నాయి.. ప్రస్తుతం ఈ ఫొటోలు అంతర్జాలంలో వైరల్ అవుతున్నాయి.



## లండన్లో సూపర్స్టార్ ఫ్యామిలీ

సూపర్స్టార్ మహేష్బాబు తాజాగా త్రివిక్రమ్ దర్శకత్వంలో ఓ చిత్రం ఎస్ఎస్ఎంబి 28 చేస్తున్న సంగతి తెలిసిందే.. ఇప్పటికే తొలి షెడ్యూల్ను పూర్తిచేశారు.. కొద్దిరోజులు క్రితం తన ఫ్యామిలీతో కలిసి మహేష్ లండన్ వెకేషన్కు వెళ్లారు.. మూడు రోజుల క్రితం వెకేషన్ పూర్తిచేసుకున్న మహేష్ కుటుంబం తిరిగి ఇండియాకు చేరుకున్నారు. కాగా అతి త్వరలో త్రివిక్రమ్ సినిమా రెండోషెడ్యూల్ కూడ ప్రారంభం కానుంది.. మరోవైపు మహేష్కూడ రెడీ అవుతున్నారు. కాగా మహేష్తోపాటు ఆయన సతీమణి నమ్రత కూడ సోషల్మీడియాలో చాలా యాక్టివ్ అనే విషయం తెలిసిందే.. తన పర్సనల్, ఫ్యామిలీ లైఫ్ గురించి పలు సంగతులను ఫ్యాన్స్తో పంచుకుంటూ ఉంటారామె.. తాజాగా వారి ఫ్యామిలీ లండన్ ట్రిప్కు సంబంధించిన మెమొరబుల్ ఫొటోలను కలిపి ఒక పిక్గా తన ఇన్స్టాగ్రామ్ స్టోరీలోపోస్ట్ చేశారు.. ఆ ఫొటోల్లో మహేష్, నమ్రత, గౌతమ్, సితారతోపాటుఫ్యామిలీ ఫ్రెండ్స్ కూడా ఉన్నారు.. ప్రస్తుతం ఈఫొటోలను సూపర్స్టార్ ఫ్యాన్స్ సోషల్మీడియాలో లైక్ చేస్తూ షేర్ చేస్తున్నారు.

# గ్రేట్ కాంబినేషన్తో సెన్సేషనల్ ప్రాజెక్టు

ముగ్గురుప్రముఖ దర్శక నిర్మాతల కలయికలోకొత్త సినిమా రూపుదిద్దుకోనుంది.. పుష్పతోపాన్ ఇండియా స్థాయిలో ఖ్యాతి గడించిన తెలుగు దర్శకుడు సుకుమార్, సంచలనమైన చిత్రాలను రూపొందించటంలో పేరు తెచ్చుకుని కాశ్మీరీ ఫైల్ స తో దేశవ్యాప్తంగా పాపులర్ అయిన దర్శకుడు వివేక్ రంజన్అగ్నిహోత్రి, కాశ్మీర్ ఫైల్స్ కార్తికేయ2 వంటి సౌత్ బ్రేకింగ్ సినిమాలు నిర్మించిన అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ నిర్మాత అభిషేక్ అగర్వాల్ ..ఈముగ్గురు కలిసి పని చేయబోతున్నారు.. ముగ్గ రూ సమావేశమై ప్రాజెక్టు చర్చించారు. అయితే ఈసినిమాకు సంబం ధించిన ఎలాంటి వివరాల ను వారు వెల్లడించలేదు.. అయితే అత్యద్భుతమైన ఈ ముగ్గురు సహకారంతో రాబోతున్న చిత్రం ఎక్స యిటింగ్ ప్రాజెక్టు కానుంది.. అభిషేక్ అగర్వాల్, వివేక్ అగ్నిహోత్రితో కలిసి భారీ బ్లాక్ బస్టర్ ది కాశ్మీర్ ఫైల్స్ అందించారు. వీరిద్దరూ మరోరెండు ప్రాజెక్టుల్లో పనిచేయనున్నారు.ఈలోగా ఈ క్రేజీ ప్రాజెక్టును ప్రకటించారు.. సినిమాతో ఇండియాను ఏకం చేయటం వివరాలు త్వరలో ఊహించండి..సుకుమార్ ప్లస్ అభిషేక్ అగర్వాల్ ప్లస్ యువర్స్ ట్రూలీ అని ట్వీట్ చేసిన వివేక్ వారి సమావేశానికి సంబంధించిన ఫొటోలను పంచుకున్నారు. ఈసినిమాకు ఎవరు దర్శకత్వం వహిస్తారనేది తెలియాలంటే కొద్ది రోజులు వెయిట్ చేయాల్సిందే మరి.





# 'శబరి' విశాఖ షెడ్యూల్ కంప్లీట్

టాలీవుడ్ హ్యాపెనింగ్ లేడీ వరలక్ష్మీశరత్కుమార్ ప్రధానపాత్రలోతెరకెక్కుతున్న చిత్రం శబరి.. తాజాగా మూడో షెడ్యూల్ను పూర్తిచేసుకుంది.. విశాఖలోని ఆర్కే బీచ్, సిరిపుర్ జ ంక్షన్తో పాటు అరకు లాంటి అందమైన లొకేషన్లలో షూటింగ్ చేశారు. అక్కడ ప్రధాన తారాగణంపై యాక్షన్ సీక్వెన్సులను, ఒక పాటను, కొన్ని కీలకమైన సన్నివేశాలను చిత్రీకరించారు. నాలుగో షెడ్యూల్ ఈనెలలో హైదరాబాద్లో మొదలుకానుందని మేకర్స్ తెలిపారు. దీంతో చిత్రీ కరణ పూర్తవు తుందని, నవంబర్ చివరి వారంలో పోస్ట్ప్రొడక్షన్ పనులు మొదలవుతాయని తెలిపారు. దర్శ కుడు అనిల్కాట్జ్ మాట్లాడుతూ,వరలక్ష్మీశరత్కుమార్ గారు ఎంపిక చేసుకునే చిత్రాలు భిన్నంగా ఉంటాయని, మా శబరి కూడ అటువంటి భిన్నమైన చిత్రమే అన్నారు.. శబరి పాత్రను నిజ జీవితంలో కూడ ధైర్యంగా ఉండే వ్యక్తిచేస్తే బాగుంటుందని అనుకుంటున్న తరుణంలో వరలక్ష్మి శరత్కుమార్గారుఈ కథ ను వినటం, సినిమా చేయటానికి ఒప్పుకోవటం జరిగింద న్నారు.. స్వతంత్ర భావాలనున్న వ్యక్తిగా అమె నటించారన్నారు.. అన్నిహం గులు పూర్తిచేసుకుని ఈచిత్రాన్ని ప్రేక్షకుల వద్దకు తీసుకురాబోతున్నామని తెలిపారు.

# 'సీతారామపురంలో ఒక ప్రేమ జంట'



శ్రీ ధనలక్ష్మి మూవీస్ పతాకంపై బీసు చందర్గౌడ్ నిర్మిస్తున్న ప్రేమకథా చిత్రం సీతా రామ పురంలో ఒక ప్రేమ జంట.. ప్రపంచ వ్యాప్తంగా నవంబర్ 18న అత్యధిక థియేటర్లలో విడుదలకు సిద్ధమవుతోంది.. ఎం.విజయ్ బాబు దర్శకత్వంలో రణధీర్, నందినీ హీరో యిన్లుగా నటించిన ఈ భారీ బడ్జెట్ చిత్రం అన్ని కార్యక్రమా లను పూర్తి చేసుకుని ఈనెల 18న విడుదల కానుంది.. ఈసం దర్భంగా నిర్మాత మాట్లాడారు. విలేజ్ బ్యాక్డ్రాప్లో జరిగే భిన్నమైన ప్రేమకథ అన్నారు.. ఇప్పటి వరకు గ్రామీణ నేపథ్యం లో ఎన్నోప్రేమకథా చిత్రాలు వచ్చాయని, కానీ వాటికి మా చిత్రానికి ఎంతోడిఫరెన్స్ ఉందన్నారు.దర్శకుడు అద్భుతమైన ట్విస్టులతో సినిమాను ఇంట్రెస్టింగ్గా తెరకెక్కించారని అన్నారు.

# ఆలీ, పోసాని నియామకాల పట్ల

## తెలుగు చలనచిత్ర మండలి హర్షం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చలనచిత్ర, టీవీ మరియు థియేటర్ డెవలప్మెంట్ కార్పొరేషన్చైర్మన్గా ప్రముఖ సినీనటుడు, నిర్మాత పోసాని కృష్ణమురళి మరియు ప్రముఖ సినీనటుడు, ఎలక్ట్రానిక్ మీడియా చైర్మన్గా డాక్టర్ ఆలీ నియమితులైనందుకు తెలుగు చలనచిత్ర మండలి హర్షం వ్యక్తంచేసింది.. ఆంధ్రప్రదేశ్లో వారి సమర్ధ నాయకత్వం, పరిపాలనలో తెలుగు చలనచిత్ర పరిశ్రమ, ఎలక్ట్రానిక్ మీడియా ఆంధ్రప్రదేశ్లో అభివృద్ధి చెందుతాయని మరియు ఆయా రంగాల్లో తమ పదవుల్లో ఉన్నకాలంలో విజయం సాధించాలని కోరుకుంటున్నామని తెలుగు చలనచిత్ర మండలి పేర్కొంది. ఈ మేరకు తెలుగు చలన చిత్ర మండలి గౌరవ కార్యదర్శులు టి.ప్రసన్నకుమార్, మోహన్ వడ్లపట్ల ఒక పకటనలో హర్షం వ్యక్తం చేశారు.

## ఓటిటి ముచ్చట్లు

# స్టార్ కపుల్ మూవీ వచ్చేసింది...



బాలీవుడ్లో భారీ అంచనాల మధ్య విడుదలైన భారీ చిత్రాల్లో బ్రహ్మాస్త్ర కూడ ఉంది.. స్టార్ కపుల్ రణబీర్, ఆలియా జంటగా నటిం చారు.. ఈచిత్రానికి ఆయాన్ ముఖర్జీ దర్శ కత్వం వహించారు..ఈచిత్రంలో కింగ్ నాగార్జున, షారూక్ ఖాన్, అమితాబ్ వంటి స్టార్లు కన్పించారు. ఈచిత్రం ఇండియా వద్ద మంచి విఎఫ్ ఎక్స్ ఉన్న సినిమాగా పేరొం దింది.. ఈచిత్రం సుమారు రూ.560 కోట్లు వసూళ్లు రాబట్టుకుందనే విషయం విదితమే.. కాగా ఈచిత్రం ఇపుడు ఓటిటిలో స్ట్రీమింగ్కు వచ్చేసింది.. ఈసినిమాను డిస్నీప్లస్ హాట్స్టార్ కొనుగోలుచేసింది.. శుక్రవారం నుంచి ఈ భారీ చిత్రం హిందీ, తెలుగుతోపాటు ఇతర పాన్ఇండియా భాషల్లో అందుబాటులోకి వచ్చింది..

# ఫ్రీగా పొన్నియిన్ సెల్వన్




తమిళ పరిశ్రమ నుంచి చాలా కాలం తర్వాత వచ్చిన తాజా భారీ చిత్రం పొన్నియిన్ సెల్వన్.. లెజెం డరీ ఫిల్మ్మేకర్ మణిరత్నం తెర కెక్కించారు.. ఈచిత్రంలో విక్రమ్, కార్తీ, జయం రవి, ఐశ్వర్యరాయ్, త్రిష వంటి నటులతో భారీ మల్టీస్టారర్గా తెరకెక్కించారు.. మరి భారీ వసూళ్లతో తమిళనాట ఇండస్ట్రీ హిట్గా నిలిచింది. ఈచిత్రం ఇపుడుఓటిటిలోకి వచ్చింది.. ఈ చిత్రాన్ని ప్రముఖ ఓటిటి స్ట్రీమింగ్ ప్లాట్ఫామ్ అమెజాన్ ప్రైమ్ వీడియో సొంతం చేసుకుంది.. ఈచిత్రం తమిళ, తెలుగు సహా ఇతర భాషల్లో గత కొన్ని రోజులు క్రితం రెంటల్గా స్ట్రీమింగ్కు రాగా, శుక్రవారం నుంచి ఫ్రీగా స్ట్రీమింగ్కు అందుబాటులోకి వచ్చింది..



# వివి వినాయక్చే 'హలో మీరా' ట్రైలర్ రిలీజ్

సింగిల్ క్యారెక్టర్లో ఓ డిఫరెంట్మూవీ రూపొందించి తెలుగుప్రేక్షకులను, ఎంటర్టైన్ చేయాలనే సంకల్పంతో హలోమీరా.. సినిమాను దర్శకుడు కాకర్ల శ్రీనివాసు రూపొందిస్తున్నారు.. ప్రముఖ దర్శకుడు బాపుగారితో పలు సినిమాలకు సహదర్శకుడిగా పనిచేసిన అనుభవంతో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. తాజాగా ఈచిత్రం ట్రైలర్ను ప్రముఖ దర్శకుడు వివి వినాయక్ విడుదలచేశారు. ఈచిత్రం మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. ఎలాంటి భారీ తారాగణాన్ని ఎంచుకోకుండా ప్రయోగాత్మక కథతో ఈ మూవీని ప్లాన్చేశారని ట్రైలర్ ను చూస్తే తెలుస్తోంది.. పెళ్లి చేసుకోవాల్సిన అమ్మాయి రాత్రికి రాత్రి ఆ పెళ్లి కాదనుకుని కారులోహైదరాబాద్కు బయలు దేరటం, ఆ తర్వాత మీరా పరిస్థితి ఏంటి.. అనే కాన్సెప్ట్ ఈసినిమాకు మేజర్ అసెట్ కానుందని తెలి పారు. లూమియర్ సినిమా బ్యానర్పా జీవన్కాకర్ల సమర్పణలో రూపొందుతున్న మీరాగా గార్గేయి యల్లాప్రగడ నటించారు. త్వరలో ఈచిత్రాన్ని రిలీజ్ చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు.

# మాస్ అండ్ యాక్షన్ ...'గాలోడు'



సుడిగాలి సుధీర్ హీరోగా నటిస్తున్న పక్కామాస్ అండ్ యాక్షన్ ఎంటర్టైనర్ గాలోడు.. గెహ్నా సిప్పి హీరోయిన్గా నటి స్తున్న ఈ చిత్రానికి రాజ శేఖర్రెడ్డి పులిచర్ల దర్శకత్వం వహించారు.. ప్రకృతి సమ ర్పణలో సంస్కృతి ఫిలింస్ ఈచిత్రాన్ని నిర్మిస్తోంది.. టైటిల్ అనౌన్స్ చేసినప్పటి నుంచి ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొని ఉన్నాయి.. ఇప్పటికే విడుదలైన టీజర్, సాంగ్స్కు మంచి ఆదరణ వచ్చింది. తాజాగా గాలోడు ట్రైలర్ను విడుదల చేశారు. ఫస్ట్టైం సుధీర్ మాస్లుక్లోకన్పించారు. ఆయన చేసే యాక్షన్, ఎపి సోడ్స్ అదిరిపోయేలా ఉన్నాయి. ప్రముఖ సినిమాటోగ్రాఫర్ సి.రాంప్రసాద్ విజువల్స్ ఆకట్టు కున్నాయి.. ఈచిత్రం నవంబర్ 18న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది..



# సేవను మించిన తృప్తి ఏముంటుంది?

చిటి నవ్వులు.. ముద్దుమాటలు.. బుడిబుడి అడుగులతో తమ పిల్లల బాల్యం అందంగా సాగిపోవాలనే కోరుకుంటారు ఏ తల్లిదండ్రులైనా. కానీ వారిలో.. బుద్ధిమాంద్యం, మానసిక వైకల్యం వంటి సమస్యలున్నప్పుడు అది పిల్లలకే కాదు కన్నవాళ్ల సహనానికీ పరీక్షే. అలాంటప్పుడు ఈ సమస్యని ధైర్యంగా ఎలా ఎదుర్కోవాలో శిక్షణ ఇస్తూ 16 ఏళ్లుగా దేశవిదేశాల్లో వందల మందికి ఊరటనిచ్చారు డాక్టర్ స్వప్న.

మాది సంగారెడ్డి జిల్లాలోని జోగిపేట. మధ్యతరగతి కుటుంబం. నాన్న వెంకటేశం. అమ్మ శశికళ. నాన్న కోరికపై డిగ్రీలో ఫిజియోథెరపీలో చేరా. ఇంటర్న్‌షిప్‌లో భాగంగా స్వచ్ఛంద సంస్థలతోపాటు, ఆస్పత్రుల్లోనూ పనిచేశా. ఆ సమయంలో మానసిక సమస్యలతో ఇబ్బంది పడుతున్న అనేకమంది చిన్నారులను చూశా. నిజానికి ఆ పసివాళ్లకంటే వాళ్లకు సేవలు చేస్తే, వాళ్ల భవిష్యత్తు గురించి ఆలోచిస్తూ అమ్మానాన్నలే ఎక్కువ క్షోభ పడే వారు ఆ వేదన నుంచి వాళ్లకి ఉపశమనం అందించే మార్గం ఏదైనా ఉందాని ఆలోచించా. అప్పుడే 'ఎర్లీ ఇంటర్‌వెన్షన్' విధానం గురించి తెలిసింది. ఆసక్తిగా అనిపించడంతో దాన్లో పిజి చేశా. జాతీయ మానసిక ఆరోగ్య సంస్థ (ఎన్ఐఎంహెచ్)లో చిన్నారుల జన్యులోప సమస్యలపై అధ్యయనం చేసి పరిశోధన పత్రాన్ని సమర్పిస్తే అప్పటి రాష్ట్రపతి అబ్దుల్‌కలాం ప్రశంసించారు. వైద్యురాలిగా పనిచేస్తూనే పిల్లల మనోవిజ్ఞాన శాస్త్రం (చైల్డ్ సైకాలజీ)లో పట్టా తీసుకున్నా.

**తగిన సమయంలో గుర్తిస్తే..** ఆలస్యం చేయకుండా.. సమస్యని సరైన సమయంలో గుర్తిస్తే ఎలాంటి వ్యాధిపైనా తగ్గించవచ్చు అనేది నా నమ్మకం. ఈ మాటలు తక్కిన జబ్బులకి వర్తిస్తాయేమో కానీ మానసిక సమస్యలతో బాధపడే చిన్నారులకు కాదు. అసాధ్యం అన్నారు చాలామంది. కానీ నేను ఎర్లీ ఇంటర్‌వెన్షన్ విధానంలో పిల్లలకే కాదు. కుటుంబానికి ఊరట కలిగించవచ్చని నమ్మాను. పిల్లల్లో ఎదుగుదల లోపాలని గుర్తించిన వెంటనే వారికి స్పీచ్‌థెరపీ ఫిజియోథెరపీ, ఎమోషనల్ డెవలప్‌మెంట్ వంటివి అందిస్తాం. ఆవయవ లోపాలని గుర్తించి సరిచేస్తాం. ఈ పద్ధతిలో మొదట రెండేళ్ల పిల్లలకి చికిత్స చేసి విజయం సాధించాను. ప్రస్తుతం నెలల పిల్లలకూ దీన్ని అందుబాటులోకి తెచ్చాం. పిల్లలు నోరు తెరచి వాళ్ల సమస్యని చెప్పలేరు. అలాంటప్పుడు తల్లిదండ్రులే ఆ పాత్ర తీసుకోవాలి. వాళ్లు మాట్లాడ్డం ఆలస్యం చేసినా, వస్తువులు గుర్తించలేకపోతున్నా. నేర్చుకోవడంలో ఆలస్యం చేస్తున్నారనిపించినా వెంటనే గుర్తిస్తే దానికి వైద్యం ఒదించడం తేలిక. ప్రస్తుతం నెలల శిశువు నుంచి ఆరేళ్ల పిల్లలు వరకు ఈ వైద్యం అందించి వాళ్లని మామూలు స్థితికి తీసుకొచ్చేందుకు కృషిచేస్తున్నా. ఇలాంటి పిల్లలని ముందుగానే గుర్తించడంపై అవగాహన కార్యక్రమాలు చేస్తున్నాం. అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలు, ప్లే స్కూళ్లకు వెళ్లి టీచర్లకు, ఆయాలకు మానసిక ఎదుగుదల లేని పిల్లలను గుర్తించడం ఎలానో శిక్షణ ఇస్తాం. అలాంటి పిల్లల్ని నా దగ్గరకు పంపిస్తే నామ మాత్రపు రుసుముకే వైద్యం అందిస్తున్నా, ఆంధ్రప్రదేశ్, తెలంగాణాల్లోని స్వచ్ఛంద సంస్థల సహకారంతో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నా. 2006 నుంచి మా వారు షేర్ల శ్రీనివాసరావుతో కలిసి మల్కాజిగిరిలోని 'అభివృద్ధి చైల్డ్ రిహాబిలిటేషన్ కేంద్రం' నడిపిస్తున్నా. మేం వైద్యం చేసిన వారిలో ఎంతోమంది సాధారణ పిల్లలతో కలిసి బడికి వెళ్తున్నారు. దాంతో ఎపి, తెలంగాణాల నుంచి కాకుండా అమెరికా, కెనడా, యూకె, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ వంటి దేశాల్లో స్థిరపడ్డ ఎన్నారైలు సైతం వాళ్ల పిల్లలను తీసుకొచ్చి ఏడాదిపాటు ఇక్కడే ఉండి నయం అయ్యాక వెళ్తున్నారు. ఆర్థిక స్తోమత లేని, నడవలేని పిల్లలకు లయన్స్ క్లబ్ ద్వారా క్యాలిపర్స్, వీల్‌చైర్లు వంటివి ఉచితంగా ఉండేట్టు చేస్తున్నాం. సేవను మించిన తృప్తి ఏముంటుంది? అయినా సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రోహిణి చేతుల మీదుగా సత్కారం అందుకోవడం మరిచిపోలేని అనుభూతి.



# పని అలసట తప్పాలంటే!



వర్క్ బర్నవుట్.. ఈ మధ్య ఎక్కువగా వినిపిస్తోన్నమాట. పనిపై విరక్తి, సహ ఉద్యోగుల పట్ల విముఖత, విపరీతమైన అలసట. . దీని చిహ్నాల్లో కొన్ని. ఇల్లు, ఆఫీసు మధ్య నలిగిపోయే మనలో ఇదెక్కువగా కనిపిస్తోందట. ఫలితంగా కెరియర్‌ని వదులుకుంటున్న వారూ ఎందరో దీన్నుంచి తప్పించుకోవాలా? నిపుణుల సూచనలివిగో !

- సకాలంలో పని అవ్వాలన్న తొందర మనకు. విరామాలనీ పట్టించుకోకుండా చేసేస్తుంటాం. రోజులకొద్దీ అలాగే కొనసాగితే శరీరం ఎలా తట్టుకుంటుంది? ఆఫీసులో కొన్ని విషయాలు తెలియవు. పోనీ అర్థం చేసుకోవడానికి సమయం పడుతుంది. ఇదీ మానసిక అలసటకు దారితీస్తుందట. పక్కవాళ్లు వెక్కిరిస్తున్నారనో, ఏమనుకుంటున్నారో అన్న ఆలోచనలూ మెదడుపై భారం చూపుతాయి అంటున్నారు నిపుణులు. కాబట్టి పనిని భారం అనుకోవద్దు.
- పనన్నాక పొరపాట్లు మామూలే. పెద్దవైతే సరే! చిన్నవాటికీ తిడుతోంటే బాధనిపిస్తుంది కదూ. ఇంకోసారి ఎక్కడ పొరపాటు దొర్లుతుందో అన్న కంగారు. ఇదీ మెదడుకు భారంగా మారుతుందట. అలాకాక నెమ్మదిగా చెబితే మనమే ఇంకోసారి అలా జరకుండా జాగ్రత్త పడుతుంటాం కదా అనిపిస్తుంది. నిజానికి ఆ తీరు ఇంకా బాగా చేయాలి. తప్పులకు తావివ్వొద్దన్న ఆలోచనని ప్రేరేపిస్తుందట. మరి మీరూ ఇతరుల విషయంలో అలానే చేస్తున్నారా? లేకపోతే ఇప్పట్నుంచైనా అనుసరించండి. ఒక మంచి పని చేసినప్పుడు మనసుకుతెలియని ఆనందం. దాన్ని ఆఫీసులోనూ పాటించండి. సరిచేసుకునే వీలుంటే అవకాశమివ్వండి. ఇదీ సాయమే.
- ఆఫీసుకు సమయం మించి పోతుందని హడావుడి. తిరిగి ఇంటికి చేరాలనే హడావుడి. దీంతో అలసట మామూలే. ఆ సమయంలోనూ చిన్న వ్యాపకాలను పెట్టుకోండి. అంటే.. డెస్క్ మీద ఓ మొక్కను పెట్టుకొని అలసటగా అనిపించినప్పుడు దాని బాగోగులు చూసుకోవడం, స్నేహితులతో భోజనాన్ని నింపాదిగా ముగించడం, వీలుంటే చిన్న కునుకు.. అలాగన్న మాట. స్నేహితులు, ఇంట్లో వాళ్ల బాగోగులు చూసుకోవడానికి వెనుకాడం. దాన్ని అతి ముఖ్యమైందిగా భావిస్తాం. మీ గురించి మీరూ అంతే శ్రద్ధ చూపండి. స్వీయప్రేమకు మించిన ఒత్తిడి తగ్గించే కారకం మరోటి ఉండదు. ❑







# అందమైన మెడలో లక్ష్మీ కళ!


అమ్మాయిలకు అలంకరణ అంటే ఎంతిష్టమో చెప్పాలా. మరి వేడుకలు వస్తే మరింత ప్రత్యేకంగా కనిపించాలని కోరుకుంటారు కదా! అందుకే సంప్రదాయానికి కొత్తదనాన్ని చేర్చి తయారు చేసిన లక్ష్మీచోకర్‌లు ఆహార్యానికి మరింత అందాన్ని జోడిస్తున్నాయి. ముత్యాలూ, పచ్చలూ, పసిడి పూసలూ.. ఇకటేమిటి అన్నింటితో చక్కగా ఇమిడిపోయి అదరహో అనిపిస్తున్నాయం. ఈ చోకర్‌ని పెట్టుకుంటే దీపాల వెలుగుల మధ్య మెరిసిపోవడం ఖాయం ..













**చెలి చిట్కా**



సాంబ్రాణిలో వేపాకు పొడి కలిపి, ఇంట్లో పొగ వేస్తే దోమల బెడద తగ్గుతుంది.

**ఆరోగ్య భాగ్యం**

# పొలమారడం



డాక్టర్. కె.ఉమాదేవి, తిరుపతి

మనం ఏదైనా పదార్థాం తినేటప్పుడు పొరపాటున మన శ్వాసనాళంలోకి వెళ్లినపుడు దానిని బైటికి నెట్టివేయడానికి దగ్గుతూ, నానాతంటాలు పడుతుంటాం. దీన్నే చోకింగ్, పొలమారింత అని అంటాము. నెత్తిన, వీపు మీద తట్టడం, ఎవరో తల్చుకుంటున్నారిన నవ్వుతూ తేలికగా తీసుకోవడం చేస్తుంటాం. ఒక్కోసారి ఇది ఎమర్జెన్సీ లాంటిదే. ఇది ఏ వయస్సు లో వారికైనా వచ్చే అవకాశం ఉంది. ఇది 5 సంవత్సరాల లోపు పిల్లల్లో, 70 సంవత్సరాలు దాటిన వృద్ధుల్లో ఎక్కువగా కనిపిస్తుంది.

**కారణాలు:** పిల్లల ఆటపాటల్లో పడి చిన్నచిన్న వస్తువుల్ని నోటిలో పెట్టుకోవడం చేస్తుంటారు. చిన్న చిన్న గింజలు, బలపాలు, చాకెలెట్స్, చూయింగ్ గమ్స్, నాన్‌వెజ్ ముక్కలు, క్యారట్, పండ్లు, కూరగాయాలముక్కలు, రబ్బరు, పాప్‌కార్న్, నాణాలు, చెరుకు ముక్కలు, బాదం పప్పులు, బ్రెడ్, మసాలాలు వంటి ఆహారం తునకలు ఎక్కువగా శ్వాసనాళాలలోకి వెళ్ళి అడ్డుపడతాయి. మిల్క్ పౌడర్, పాలపొడి, చక్కెర, ఇడ్లీ వంటి పొడి పదార్థాల్ని నోటిలో వేసుకున్నప్పుడు గాలి పీల్చుకోవడానికి చేసే ప్రయత్నంలో శ్వాస నాళంలోకి పోయి తీవ్రంగా దగ్గడం, ఉక్కిరి, బిక్కిరి కావడం జరుగుతుంది. గబగబ తినడం, పుట్టుకతో వచ్చే అంగుటి లోపాలు టాన్సిల్స్, అడినాయిడ్స్ వాపు మాటి మాటికి జులుబు చేయడం, ముక్కు దిబ్బడ, ఆయాసం, నోటిద్వారా గాలిని పీల్చే వాళ్ళు, గురక తీసేవాళ్ళు, బలహీనంగా ఉన్నవారిలో, అసంకల్పిత చర్యలు సరిగా ఏమి చేయవు. పక్షవాతం రోగులు, పిల్లలు ఏడుస్తున్నా, ఇష్టం లేని ఆహారాన్ని బలవంతాన కొట్టి నోటిలో పెట్టడానికి ప్రయత్నిస్తారు. వాంతులు అవుతున్నా, స్పృహ తప్పి ఉన్నవారికి, నిద్రపోయేటప్పుడు పాలు త్రాగించినా, త్రాగుబోతులు, శ్వాసకోశ వ్యాధులతో బాధపడేవారిలో ఈ ప్రాబ్లమ్ ఎక్కువగా కన్పిస్తుంది.

**లక్షణాలు :** పొలమరింతలో శ్వాస తీసుకోవడం కష్టం అవుతుంది. ముఖం, కళ్ళు ఎర్రగా అవుతాయి. అన్య పదార్థాలు గొంతులో ఇరుక్కోవడం వల్ల బ్రెయిన్‌కి ఆక్సిజన్ అందక పెదవులు, మెడ, వ్రేళ్ళ కొసలికి ఆక్సిజన్ నిల్చిపోయి, నీలిరంగుగా మారి, స్పృహకోల్పోయి, శ్వాస నిల్చిపోయి మరణించవచ్చు.



మాట్లాడకలేపోవడం, గుర్‌గుర్‌మని శబ్దం చేయడం, గొంతు పట్టుకొని గింజుకోవడం ఉంటుంది. ❑

# తులసిలా బతుకుదాం..

ఓసారి ఆకులన్నీ సభ పెట్టుకున్నాయి. ముందుగా మామిడాకు మాట్లాడింది. నేను ప్రతి శుభానికి, శుభకార్యానికీ అవసరం. ఆధ్యాత్మిక కార్యక్రమాలన్నిటికీ నేనెంతో ముఖ్యం. దేవుడి విగ్రహాలను, పటాలను కూడా నేను లేకుండా పెట్టరు. అంతటి ఉత్కృష్టమైన జన్మ నాది అని మావిడాకు చెప్పింది. అయితే గుమ్మాలకీ ద్వారాలకీ తలకిందకు వ్రేలాడుతూ, మామిడాకు బ్రతుకు తల క్రిందులే అనే నిజాన్ని మావిడాకు మర్చిపోయింది. తర్వాత అరిటాకు మాట్లాడింది. ప్రసాదం నివేదన అరటి ఆకులోనే చేస్తారనీ, పూజలు, వ్రతాలలో అరిటాకుకి ఎంతో విలువ ఉంటుందని గొప్పగా చెప్పింది. పెళ్ళిళ్ళలో అరిటాకులలో భోజనాలు వడ్డించితే, ఆ భోజనాలకు సంప్రదాయ పద్ధతి భోజనాలనీ గొప్పగా చెబుతారనీ తలెగరేసింది. అరిటాకు. అయితే భోజనాలు, ప్రసాదం ఆరగించడాలు అయిపోయేక, తన బ్రతుకు ఎంగిలాకుల కుప్పే అనే విషయాన్ని అరిటాకు మర్చిపోయింది. తరువాత కరివేపాకు వంతు వచ్చింది. వంటలు సుగంధ భరితం అవ్వాలంటే కరివేపాకు ఎంతో అవసరం. కరివేపాకు లేకపోతే ఆ వంటకానికి సార్థకత రాదు. అంతటి ప్రాముఖ్యత కలదాన్ని నేనని కరివేపాకు అహం ప్రదర్శించింది. తింటున్నప్పుడు కరిపేపాకును తీసిపారేస్తారు అని మిగతా ఆకులు గొణుక్కున్నాయి. తర్వాత తమలపాకు మాట్లాడింది. తాంబూల సేవనం తమలపాకు లేనిదే జరగదు. మంచి సువాసనతో నోళ్ళనన్నింటినీ పండిస్తాను. అదంతా నా వలనే అని గొప్ప చెప్పుకుంది తమలపాకు, తాంబూల సేవనం తర్వాత, పిప్పిగా మిగిపోయిన నిన్ను, ఉమ్ముగా ఊసి పారేస్తారు. అదీ నీ స్థానం అని ఎగతాళి చేసాయి మిగతా ఆకులు. వినమ్రంగా కూచుని అంతా వింటున్న తుసాకుని తన గొప్పదనాన్ని చెప్పుకోమన్నాయి. ఆకులన్నీ. తులసాకు మాట్లాడలేనలని ఖరాఖండిగా చెప్పింది. మాట్లాడవలసిందే అని ఆకులు బలవంతం చేసాయి. చేసేదేమీ లేక వినమ్రంగా నిలుచుని ఇలా అంది తులసాకు. నేను చాలా చిన్న దానిని. నా తల్లి తులసి మొక్క కూడా చాలా చిన్నది. ఆకాకరంలోను, అన్నింటిలోను నేను చాలా చిన్నదానిని. నాకే ప్రత్యేకతా లేదు అని కూచుంది తులసాకు. తులసాకులో అహంకారం అహంభావం ఏమాత్రం కనిపించలేదు. అందుకే తులసాకు పవిత్రమైంది అయ్యింది. అమ్మ స్థానం పొందింది. 'తులసమ్మ'గా పిలవబడుతోంది. పూజ్యనీయురాలైంది. ప్రతినిత్యం అందరి చేతా పూజలు అందుకుంటోంది. ఆహాన్ని వదులుదాం, అహంభావాన్ని దూరం పెడదాం, తులసిలా బ్రతుకుదాం.



-రమాప్రసాద్ ఆదిభట్ల

ఆధ్యాత్మికం

# ఉసిరితో అందం

ఈ కాలంలో ఉసిరి కాయలు ఎక్కువ దొరుకుతాయి. ఇందులో విటమిన్ సితో పాటూ, ఇతర యాంటీఆక్సిడెంట్లూ.. మరెన్నో పోషకాలూ పుష్కలంగా దొరుకుతాయి. అందుకే ఉసిరి ఆరోగ్యానికే కాదు.. అదానికీ రక్షగా నిలుస్తోంది. అదెలాగో తెలుసుకుందాం..



- కాలుష్యం, పోషకాల లేమి.. వంటి కారణాలతో కొందరి ముఖంపై చిన్న వయసులోనే ముడతలు వచ్చేస్తాయి. ఇలాంటివారు టేబుల్ స్పూన్ ఉసిరి పొడిలో చెంచా పెరుగు, కోడిగుడ్డు తెల్లసొన కలిపి ఆ మిశ్రమంతో ముఖానికి ప్యాక్‌లా వేసుకోవాలి. ఇలా కనీసం రెండుమూడురోజులకోసారి చేస్తుంటే ముఖంపై ముడతలు తగ్గిపోతాయి.
- ఎండ, దుమ్ము ధూళి కారణంగా చర్మంపై టాన్ పడుతుంది నిర్జీవంగానూ మారుతుంది. ఇలాంటప్పుడు ఉసిరి రసంలో కాస్త తేనె కలిపి ముఖానికి రాసి పదినిమిషాలాగి గోరువెచ్చని నీళ్లతో శుభ్రం చేసుకోవాలి ఉసిరిలోని యాంటీ ఆక్సిడెంట్లు చర్మం గ్రంథల్ని శుభ్రపరుస్తాయి.
- . మొటిమలతో బాధపడుతున్నవారు ఉసిరిపొడిలో చెంచా పెసరపిండి, చెంచా నిమ్మరసం, కాసిని పాలు కలిపి మెత్తని పేస్ట్‌లా చేయాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి ప్యాక్‌లా వేసుకుని పావుగంటాగి గోరువెచ్చని నీళ్లతో శుభ్రం చేసుకోవాలి. ఉసిరిలోని యాంటీ ఆక్సిడెంట్లు చర్మ గ్రంథుల్ని శుభ్రపరుస్తాయి.
- మొటిమలతో బాధపడుతున్నవారు ఉసిరిపొడిలో చెంచా పెసరపిండి, చెంచా నిమ్మరసం, కాసిని పాలు కలిపి మెత్తని పేస్ట్‌లా చేయాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి ప్యాక్‌లా వేసుకుని పావుగంటాగి గోరువెచ్చని నీళ్లతో శుభ్రం చేసుకోవాలి. ఇలా రోజుకోసారి చేస్తుంటే మొటిమల సమస్య దూరమవుతుంది.
- మాడు పొడిబారడం, చుండ్రు సమస్యలున్నాయా? ఉసిరిపొడి మజ్జిగలో నానబెట్టి దానికి కోడి గుడ్డు తెల్లసొన, చెంచా బాదం నూనె జత చేసి ఆ మిశ్రమాన్ని తలకు పట్టించాలి. అరగంటాగి కఠిన రసాయనాలు లేని షాంపూతో తలస్నానం చేస్తే సరి. జుట్టు కుదుళ్లు ఆరోగ్యంగా మారుతాయి. ❑

# అంత అసహానం వద్దు

తల్లిదండ్రులుగా మనం ఎంత తీరిక లేకున్నా.. పిల్లల కోసం ఎంతోకొంత సమయం కేటాయించాలి. లేకపోతే అది వాళ్ల భావోద్వేగాలపై తీవ్ర ప్రభావం చూపిస్తుందని చెబుతున్నాయి పరిశోధనలు.

- ఆఫీసు పనులూ, ఇంటిపనులకు సంబంధించిన ఆందోళనలూ, చిర్రుబుర్రలూ.. ఏవైరా సరే వాటి ప్రభావం మీపై లేకుండా చూసుకోండి. ఎందుకంటే రోజులో మిగతా వేళల్లో కంటే ఉదయంపూటే మనం పిల్లలపై ఎక్కువగా చిరాకు చూపిస్తుంటామట. పనిని ప్రణాళికాబద్ధంగా చేయడమే కాదు. పిల్లలూ వారి పనులు వారు పూర్తి చేసుకునేలా చేస్తే ఈ అసహానాన్ని అదుపు చేసుకోగలరు.
- పెద్దలకే కాదు పిల్లలకూ మానసిక ఆందోళనలు ఉంటాయి. వాటిని అర్థం చేసుకోవడానికి ప్రయత్నించండి. చాలా మంది పిల్లలు తమ ప్రతికూల ఆలోచనల్ని మాటల్లో చెప్పలేరు. బదులుగా ఎప్పుడూ విచారంగా, ఒంటరిగా ఉండటానికి ఇష్టపడటం, తరచూ భయపడటం, ప్రతి దానికీ పేచీలు పెట్టడం వంటివి చేస్తుంటారు. అసలు సమస్యను అర్థం చేసుకోకుండా వారిని విసుక్కోవడం, లేదంటే పట్టించుకోకపోవం, చేయొద్దు. ముందు కాస్త సమయం కేటాయించి.. వారితో అనునయంగా మాట్లాడండి. ఏ ఇబ్బంది వచ్చినా మీతో చెప్పుకునే ధైర్యాన్నివ్వండి ఇది వారిలో ఆత్మ విశ్వాసాన్ని పెంచుతుంది. మీ ఒత్తిడిని తగ్గిస్తుంది.
- పిల్లలన్నాక అల్లరి చేయక మానరు. అలాగని మితిమీరి చేస్తుంటే అదుపు చేయల్సిందే. కొడితేనో, తిడతేనో వారు మాట వింటారు అనుకుంటే పొరపాటు. అల్లరి చేసే సమయాన్ని నియంత్రిస్తూ.. వారిని వివిధ పనుల్లో నిమగ్నమయ్యేలా చేయండి. కొత్తకొత్త హాబీలను అల వాటు చేసుకునేలా ప్రోత్సమించండి. క్రమంగా మీ మాట వింటారు.



# ఐర్లాండ్‌పై న్యూజిలాండ్ విజయం



## 35 పరుగుల తేడాతో ఐరిష్‌జట్టు ఓటమి

**పెర్త్:** టి20 ప్రపంచకప్‌లో సెమీస్‌చేరిన తొలిజట్టుగా న్యూజిలాండ్ రికార్డు సృష్టించింది. ఐర్లాండ్‌పై 35 పరుగుల తేడాతో గెలిచిన కివీస్ ఖాతాలో ఏడు పాయింట్లుచేరగా మెరుగైన రన్‌రేట్‌సాయంతో ఆజట్టు టాప్‌ఫోర్‌లోకిఎంట్రీ ఇచ్చింది. ఐర్లాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో ముందు బ్యాటింగ్‌చేసిన న్యూజిలాండ్ 20 ఓవర్లలో ఆరువికెట్లనష్టానికి 185 పరుగులుచేసింది. బదులుగా ఐరిష్ జట్టు 150 పరుగులకే పరిమితమైంది. ఐర్లాండ్ బౌలర్లలో జాషువా లిటిల్ హ్యాట్రిక్ సాధించాడు. ఇక సెమీస్‌కు న్యూజిలాండ్‌తోపాటు ఇంగ్లండ్, ఆస్ట్రేలియాలు కూడా ఏడుపాయింట్లు సాధించే వీలుంది.

మెరుగైన రన్‌రేట్ ఉన్న కివీస్ సెమీస్ బెర్త్‌ను ఖరారుచేసింది. ఐర్లాండ్‌తోజరిగిన మ్యాచ్‌లో టాస్ ఓడి ముందు బ్యాటింగ్‌చేసిన న్యూజిలాండ్ 20 ఓవర్లలో ఆరువికెట్లనష్టానికి 185 పరుగులుచేస్తే ఐర్లాండ్ 170 పరుగులుమాత్రమేచేసింది. లక్ష్య ఛేదనను ఐర్లాండ్ ధాటిగా ఆరంభించింది. ఓపెనర్లు పాల్ స్టిర్లింగ్ 27 బంతుల్లో 37 పరుగులుచేస్తే ఆండ్రూ బాల్బిర్నీ 25 బంతుల్లో 30 పరుగులుచేసి తొలివికెట్‌కు 8.1 ఓవర్లలోనే 68 పరుగులు సాధించారు. ఆరుపరుగుల వ్యవధిలోనే మూడు వికెట్లు నష్టపోయిన ఐరిష్ టీమ్ లక్ష్యఛేదనలో వెనుకబడింది. న్యూజిలాండ్‌బౌలర్లు క్రమం తప్ప కుండా వికెట్లు తీయడంతో ఐర్లాండ్ 20 ఓవర్లలో తొమ్మిది వికెట్లనష్టానికి 150 పరుగులుచేసింది. కివీస్ బౌలర్లలో ఫెర్గ్యుసన్ మూడు వికెట్లు తీయగా టిమ్‌సౌథీ, మిచేల్ శాంట్నర్, ఐష్‌సోధీ తలో రెండు వికెట్లుతీసారు. అంతకుముందు టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన కివీస్‌కు ఓపెనర్లు శుభారంభం ఇచ్చారు. ఫిన్ అలెన్ 18 బంతుల్లో 32, కాన్వే 33 బంతుల్లో 28 పరుగులుచేసి తొలి వికెట్‌కు 5.5 ఓవర్లలో 52పరుగులు జోడించారు. మూడో స్థానంలో బరిలోకి దిగిన కేన్‌విలియమ్సన్ 35 బంతుల్లో 61 పరుగులతో అర్ధశతకం సాధించగా డారెల్‌మిచెల్ 21 బంతుల్లో 31గా రాణించాడు. ఐరిస్ బౌలర్ జాషువా జూనియర్ హ్యాట్రిక్ వికెట్లు తీసాడు.

వరుసబంతుల్లో విలియమ్సన్ నీషమ్, శాంట్నర్‌ను పెవిలియన్‌కు పంపించాడు. చివరి రెండు ఓవర్లలో 12పరుగులుమాత్రమేచేసినప్పటికీ కివీస్‌జట్టు 20 ఓవర్లలో ఆరువికెట్లనష్టానికి 185 పరుగులు చేసింది. అర్ధసెంచరీతో న్యూజిలాండ్ విజయంలో కీలకపాత్రపోషించిన కెప్టెన్ కేన్ విలియమ్సన్‌కు ప్లేయర్ ఆఫ్‌దిమ్యాచ్ అవార్డు లభించింది. గ్రూప్2నుంచి రెండో సెమీస్ బెర్త్‌కోసం ఇంగ్లండ్, ఆస్ట్రేలియాలు పోటీపడుతున్నాయి. ఇంగ్లండ్ తన చివరిమ్యాచ్‌లో శ్రీలంకతో తలపడనుండగా ఆస్ట్రేలియా ఆఫ్ఘనిస్తాన్‌ను ఢీకొడుతుంది. మెరుగైన రన్‌రేట్ ఉండటంతో శ్రీలంకపై విజయంసాధిస్తే ఇంగ్లండ్ సెమీస్‌చేరే ఛాన్స్ ఎక్కువ ఉంది.

## ఐసిసి రూల్స్ తెలుసుకోని పాక్ బ్యాటర్ నవాజ్



**అడిలైడ్:** టి20 ప్రపంచకప్‌లో దక్షిణాఫ్రికాతో జరిగిన మ్యాచ్‌లో పాకిస్తాన్ బ్యాటర్ మహ్మద్‌నవాజ్ ఐసిసి నిబంధనలు తెలియకపోవడంతో ఔట్ అయి పెవిలియన్‌చేరాడు. ఇన్నింగ్స్ 13వ ఓవర్‌వేసిన సంసీ చివరి బంతికి నవాజ్ వికెట్లముందు దొరక బుచ్చుకున్నాడు. ఎల్బీకోసం అప్పీల్‌చేయగా అంపైర్ ఔటిచ్చాడు. బంతి బ్యాట్ ఎడ్జ్‌ను తాకిన తర్వాత ప్యాడ్లను తాకింది. క్రీజ్‌వదిలి రన్‌కోసం ప్రయత్నించిన నవాజ్‌ను అదేబంతికి సఫారీ ఫీల్డర్లు రనౌట్‌చేసారు. దీనితో తాను రనౌట్ అయ్యానని భావించిన నవాజ్ బ్యాట్ ఎడ్జ్‌తాకినా కూడా రివ్యూకోరకుండానే మైదానాన్ని వీడాడు. ఐసిసి రూల్స్‌ప్రకారం అంపైర్ ఔట్ ఇచ్చాక బంతి డెడ్‌బాల్ అవుతుంది. అప్పుడే పరుగుతీయడం, రనౌట్‌చేయడం లాంటివి కుదరదు. కానీ నిబంధనలు తెలియకపోవడంతో నవాజ్‌మాత్రం పెవిలియన్‌చేరాడు. దీనితో పాకిస్థాన్ 95 పరుగులవద్ద ఐదో వికెట్ కోల్పోయింది. తర్వాత వచ్చిన షాదాబ్‌ఖాన్ దూకుడుగా ఆడి 20 బంతుల్లో అర్ధసెంచరీ చేయబట్టి సరిపోయింది. ఆతడు కూడా త్వరగా ఔట్ అయి ఉండుంటే పాక్‌పరిస్థితిమరోలా ఉండేది. గతంలోకూడా ఇలాగేజరిగింది. 2015 ప్రపంచకప్‌లో ఆస్ట్రేలియా, ఇంగ్లండ్ మధ్యజరిగిన మ్యాచ్‌లో ఇంగ్లీష్ బ్యాటర్ జేమ్స్ టేలర్ ఎల్బీగా ఔటయినట్లు అంపైర్ అలీమ్‌దార్‌ప్రకటించాడు. అంపైర్ నిర్ణయం ప్రకటిచేలోపే టేలర్ ఆండర్సన్‌రన్‌కోసం ప్రయత్నించగా ఆండర్సన్‌ను మ్యాక్స్‌వెల్ రనౌట్‌చేసాడు. కానీ బంతిని వికెట్లను తాకేలోపే అంపైర్ వేలుపైకెత్తాడు. టేలర్ డిఆర్ఎస్‌కోరగా నాటౌట్ అని తేలింది. అయితే అంపైర్లు ఆండర్సన్ రనౌట్ ప్రకటించారు. ఆతర్వాత రనౌట్ తప్పిదమేనని ఐసిసి అంగీకరించింది.

## ఓటమికి బాధ్యత వహిస్తూ కెప్టెన్సీ వదిలేస్తున్నా

### అఫ్ఘానిస్థాన్ కెప్టెన్ మహ్మద్ నబీ

**అడిలైడ్:** టి20 ప్రపంచకప్‌లో ఆఫ్ఘనిస్తాన్ ఓటమికి నైతిక బాధ్యత వహిస్తూ ఆజట్టు కెప్టెన్సీ పదవినుంచి మహ్మద్‌నబీ తప్పుకున్నాడు. శుక్రవారం తన ట్విట్టర్‌ఖాతాలో నబీ స్వయంగా ప్రకటించాడు. మా టి20 ప్రపంచకప్ ప్రయాణం నేటితోముగిసింది. ప్రపంచకప్‌లో మాకు వచ్చిన ఫలితాలు మాకుకానీ, మా మద్దతుదారులకుకానీ నచ్చలేదు. ఓటమికి బాధ్యత వహిస్తూ కెప్టెన్సీ బాధ్యతలనుంచి తప్పుకుంటున్నానని ప్రకటించాడు. ఏడాదికాలంగా మా జట్టు సన్నద్ధత కెప్టెన్ కోరుకునేస్థాయి లేదా పెద్ద టోర్నమెంట్‌కు అవసర మైన స్థాయిలో లేదు. కొన్ని పర్యటనల్లో జట్టుమేనేజ్‌మెంట్, సెలక్షన్‌కమిటీ నేను ఒకే ట్రాక్‌లో లేమని, ఇది జట్టు సమన్వయంపై ప్రభావంచూపించిం దని, అందుకే కెప్టెన్ పదవినుంచి తప్పుకోడంలో ఇదే సరైన సమయమని భావించినట్లు చెప్పాడు. ఇదే విషయం మేనేజ్‌మెంట్‌కు చెప్పానన్నాడు. కెప్టెన్‌గా తప్పుకున్నా ఒక క్రికెటర్‌గా కొనసాగుతానని, ఇన్నాళ్లు కెప్టెన్‌గా మద్దతిచ్చిన జట్టు సహచరులతోపాటుప్రతి ఒక్కరికి ధన్యవాదాలని నబీ తెలిపాడు. నబీ కెప్టెన్‌గా ఎంపికయ్యాక ఆఫ్ఘనిస్థాన్ గోల్డెన్‌డేస్‌చూసింది.





## కంగారూలకు వణుకుపుట్టించిన అఫ్ఘాన్

### చివరికి నాలుగు పరుగులతో తప్పని ఓటమి

**అడిలైడ్:** టి20 ప్రపంచకప్‌లో మరో ఆసక్తికరమైన పోరు నమోదయింది. పసికూన ఆఫ్ఘనిస్థాన్ పటిష్టజట్టు ఆస్ట్రేలియాకుచెమటలు పట్టించింది. చివరి బంతివరకూ మ్యాచ్ ఉత్కంఠగా కొనసాగింది. చివరికి నాలుగుపరుగుల తేడాతో అఫ్ఘాన్ ఓటమి పాలయింది. అయితే ఆ జట్టు పోరాటస్ఫూర్తికి క్రికెట్‌ఫ్యాన్స్ ఫిదా అయింది. రషీద్‌ఖాన్ కంగారూలకు మ్యాచ్‌చివరిలో కంగారుపుట్టించాడు. ఆస్ట్రేలియా ఓడిపోయి ఉంటే సెమీస్ అవకాశాలుకూడా కష్టం అయ్యేది. గ్రూప్‌వన్‌లో ఏడుపాయింట్లతో కివీస్‌జట్టు టాప్‌లో ఉంది. ఆస్ట్రేలియా, ఇంగ్లండ్‌లు వరుసగా రెండుమూడుప్లేస్‌లలో ఉన్నాయి. సెమీస్‌బెర్త్‌కోసం ఇంగ్లండ్, ఆసీస్‌మధ్యనే గట్టిపోటీ ఉంది. ఈమ్యాచ్‌లో ఆఫ్ఘనిస్తాన్ బ్యాటింగ్, బౌలింగ్‌లలో రాణించింది. బంతులు సంధించి ఆసీస్‌ను 168 పరుగులకే కట్టడిచేసింది.క్రమం తప్పకుండా వికెట్లు తీసింది. ఆదిలోనే కీలకవికెట్లు కోల్పోయిన ఆసీస్ చివరిలో మాక్స్‌వెల్ దూకుడుగా ఆడటంతో 54పరుగులుచేసాడు. కీలక సమయంలోరాణించి ఆసీస్‌కు విజయం అందించిన మాక్స్‌వెల్ ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా నిలిచాడు. మాక్స్‌వెల్‌తోపాటు మిచెల్‌మార్ష్ 45 పరుగులుచేసాడు. వార్నర్ 25 పరుగులు, స్టొయినిస్ 25పరుగులు చేసాడు. దీనితోఆసీస్‌జట్టు 20 ఓవర్లకు ఎనిమిది వికెట్ల నష్టానికి 168 పరుగులు చేసింది. ఆఫ్ఘన్ బౌలర్లలో నవీన్ ఉల్‌హక్ మూడు వికెట్లు ఫారూఖీ రెండు వికెట్లు ముజీబ్ రషీద్‌ఖాన్‌లు తలో వికెట్‌తీసారు. 169 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన అఫ్ఘాన్ దూకుడు చూపించింది. స్పిన్నర్ ఆడమ్ జంపా ఒకేఓవర్లలో రెండు వికెట్లుతీసి అఫ్ఘాన్ పతనం శాసించాడు. అక్కడినుంచి మలుపులుతిరిగింది. ఆశలువదిలేసిన దశలో రషీద్‌ఖాన్ రెచ్చిపోయి మలుపు తిప్పాడు. చివరిలో సిక్సర్లతో విరుచుకుపడి కంగారూలకు వణుకుపుట్టించాడు. చివరి ఓవర్‌లో ఆరు బంతులకు 21 పరుగులు కావాల్సినదశలోనూ తొలి బంతికే సిక్స్ మరొక ఫోర్‌బాది ఆసీస్‌కు చెమటలు పట్టించాడు. చివరికి ఆ ఓవర్‌లో 16 పరుగులేరావడంతో నాలుగుపరుగుల తేడాతో అఫ్ఘాన్ ఓటమి పాలైంది. నాలుగు సిక్సర్లు మూడుఫోర్లతో 23 బంతుల్లోనే 48 పరుగులుచేసాడు. టి20ల్లో ఇదే రషీద్‌కు అత్యధిక స్కోరు. గుల్బదిన్ నయీబ్ 39 పరుగులుచేసాడు. గుర్బాజ్ 30 పరుగులు, జద్రాన్ 26 పరుగులుచేసారు. ఆసీస్ బౌలర్లలో జంపా రెండు, హేజిల్‌వుడ్ రెండు, కేన్‌రిచర్డ్‌సన్ ఒక వికెట్‌తీసారు.


## తుదితీర్పు వచ్చేవరకూ సందీప్‌కు తప్పని నిషేధం



**ఖాట్మండు:** నేపాల్‌స్టార్‌క్రికెటర్ సందీప్ లమిచానే మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడ్డాడని ఆరోపణలు వచ్చినసంగతి తెలిసిందే. విదేశాల్లో ఉన్న సందీప్ లమిచానేను ఇంటర్‌పోల్ సహాయంతో స్వదేశానికి రప్పించిన నేపాల్‌పోలీసులు ఆతడిని అదుపులోకి తీసుకున్నారు. అప్పటినుంచి పోలీసులు అదుపులో ఉన్న సందీప్‌పై విచారణ కొనసాగుతోంది. తాజాగా ఈకేసులో తుదితీర్పు వచ్చే వరకూ లమిచానే జ్యుడిషియల్‌కస్టడీ కొనసాగుతుందని ఖాట్మండు జిల్లాకోర్టు స్పష్టంచేసింది. సందీప్ తనపై అత్యాచారానికి పాల్పడి నట్లు గత ఆగస్టులో 17 ఏళ్ల బాలిక పోలీసులకు ఫిర్యాదుచేసింది. కేసునమోదుచేసిన పోలీసులు దర్యాప్తుచేసారు. విచారణచేసిన న్యాయస్థానం సెప్టెంబరు 8న సందీప్‌కు అరెస్టువారంట్‌జారీచేసింది. సందీప్ కరేబియన్లఈగ్‌లో ఆడుతూ జమైకాలో ఉన్నాడు. దాంతోపోలీసులు లీగ్‌నిర్వాహకులకు సమాచారం ఇవ్వడంతో ఆతడిని టోర్నీనుంచి తప్పించారు.

# ఫ్లిప్‌కార్ట్, అమెజాన్ నో రిటర్నులు

**ముంబై, నవంబరు 4:** అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ ఈ రెండూ దేశంలోనే రెండు అగ్రగామి ఇ-కామర్స్ సంస్థలుగా నిలిచాయి. అంతేకాకుండా మరో బలమైన సంస్థ అన్నదే లేకుండా, ఈ రెండూ పోటాపోటీగా భారత్ వినియోగదారులను ఆకట్టుకుంటున్నాయి. వీటిల్లో ఏదైనా ఉత్పత్తి కొనుగోలు చేసి, డెలివరీ అయిన తర్వాత నచ్చకపోతే రిటర్న్ చేస్తాం. చెల్లించిన డబ్బు వాపసు వస్తుంది. డెలివరీ అయిన ఉత్పత్తి నాణ్యత నాసిరకంగా ఉంటే, డ్యామేజ్ అయితే చెప్పిందొకటి, పంపింది మరొకటి అయితే ఇలా ఎన్నో కారణాలతో కస్ట మర్లు వాటిని రిటర్న్ చేయవచ్చు. ఈ సౌకర్యం వల్లే కోట్లాది మంది భారతీయులు ఈ ప్లాట్‌ఫామ్‌లలో షాపింగ్‌కు అలవాటుపడ్డారు. కానీ ఇకపై ఈ సౌలభ్యం ఉండదని గుర్తుపెట్టుకోవాలి. సరైన కారణం లేకుండా రిటర్న్ చేస్తే మీ అకౌంట్ బ్లాక్ అయిపోతుంది. సరైన కారణాలున్నా, ఎక్కువ రిటర్నులు వచ్చినా అంతే. దీనికి ఈ సంస్థలు చెబుతున్న కారణం ఒక్కటే. రిటర్నుల కారణంగా తాము భారీగా నష్టపోతున్నామని. ఈ సంస్థలు గతంలో మాదిరి భారీ డిస్కౌంట్స్ ఏమీ ఇవ్వడం లేదు. అయినా కానీ, నష్టాలను సాకుగా చూపిస్తూ భారత్‌మార్కెట్లో పరోక్ష లాభాలు పెంచుకునేందుకు స్ట్రాటజీ 2.0 లేదా తదుపరి వ్యాపార వ్యూహానికి తెరతీశాయని చెప్పుకోవాల్సి ఉంటుంది.



## సెలూన్ బిజినెస్‌లోకి రిలయన్స్ రిటైల్ !

**న్యూఢిల్లీ, నవంబరు 4:** ఇప్పటికే అనేక రంగాల్లో విస్తరించిన రిలయన్స్ రిటైల్ సంస్థ తాజాగా సెలూన్ వ్యాపారంలోకి అడుగుపెట్టాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. దీనికోసం ప్రముఖ సెలూన్ అండ్ స్పా బ్రాండ్ నేచురల్స్ 49శాతం వాటాను కొనేందుకు కంపెనీ చర్చలు జరుపుతోంది. నేచురల్స్ సెలూన్ మాతృ సంస్థ గ్రూప్ ఇండియాలో 49శాతం వాటాను కొనుగోలు చేయడం ద్వారా ఈ రంగంలోకి ప్రవేశించాలని కంపెనీ ఆశిస్తున్నట్లు ఎగ్జిక్యూటివ్ ఒకరు తెలిపారు. దీనివల్ల ఇప్పటికే ఈ విభాగంలో ఉన్న హిందుస్థాన్ యూనిలీవర్‌కు చెందిన లాక్మేతో పాటు గీతాంజలి వంటి ఇతర బ్రాండ్లతో రిలయన్స్ రిటైల్ పోటీ పడనుంది. కరోనా మహమ్మారి సమయంలో స్పా వ్యాపారం అత్యంత దారుణంగా దెబ్బతిన్నదని గ్రూమ్స్ ఇండియా సెలూన్ అండ్



స్పా సిఇఒ ఆర్థిక సాయం కోసం ప్రభుత్వాన్ని కోరారు. ప్రస్తుతానికి చర్చలు ప్రారంభదశలో ఉన్నాయి. కరోనా వల్ల అనేక వ్యాపారులు ఎక్కువ ప్రభావితమయ్యాయి. సెలూన్ పరిశ్రమ అత్యంత దారుణంగా దెబ్బ తిన్నది. గత ఏడు నెలల్లో వ్యాపారాలు పుంజు కుంది. అయితే వాటా విక్రయానికి కరోనా ప్రభావం కారణం కాదని నేచురల్స్ సిఇఒ సికె కుమార్‌వేల్ అన్నారు. ప్రస్తుతం నేచురల్స్‌కు దేశవ్యాప్తంగా 700 ఔట్‌లెట్లు ఉన్నాయి.

## వాణిజ్యం

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, నవంబరు 4:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం లాభాల్లో ముగిసాయి. ఉదయం ఊగిసలాట మధ్య ప్రారంభమైన సూచీలుచివరి అరగంట వరకు నష్టాల్లో ట్రేడయ్యాయి. కనిష్టాల వద్ద ఆఖర్లో లభించిన కొనుగోళ్ల మద్దతుతో లాభాల్లోకి మళ్లాయి. ఉదయం సెన్సెక్స్ 60,698.27 పాయింట్ల వద్ద ప్రారంభమై చివరికి 113.95 పాయింట్లు లాభపడి 60,950.36 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 64.45 పాయింట్ల లాభంతో 18,117.15 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.82.44 వద్ద నిలిచింది. బజాజ్ ఫిన్‌సర్వ్, అల్ట్రాటెక్ సిమెంట్స్, టాటా స్టీల్, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఏసియన్‌పెయింట్స్, బజాజ్ ఫైనాన్స్ వంటి షేర్లు పుంజుకున్నాయి. డాక్టర్ రెడ్డీస్, ఇన్ఫోసిస్, హిందుస్థాన్ యూనిలీవర్, ఎన్‌టిపిసి, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.



# ట్విట్టర్ సేవలకు బ్రేక్


## వాణిజ్యం

**వాషింగ్టన్, నవంబరు 4:** ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ చేతికి వచ్చిన తర్వాత ప్రముఖ సోషల్ మీడియా ప్లాట్‌ఫాం ట్విట్టర్ రోజూ వార్తల్లో నిలుస్తోంది. మస్క్ అనూహ్య నిర్ణ యాలు ఆ సంస్థ ఉద్యోగులను ఉక్కిరిబిక్కిరి చేస్తుండగా, ఇప్పుడు ట్విట్టర్ యూజర్లు కూడా ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. తాజాగా ట్విట్టర్ సర్వర్ డౌన్ అయింది. తమ ట్విట్టర్ ఖాతాలను ఓపెన్ చేయడంలో సమస్యలను ఎదుర్కొంటున్నట్లు వినియోగదారులు చెబుతున్నారు. మొబైల్ యాప్ వాడే వినియోగదారులకు పెద్దగా ఇబ్బందిలేకున్నా, వెబ్ వినియోగదారులు మాత్రం సమస్యలు ఎదుర్కొన్నారు. వెబ్‌లో మాత్రం సర్వర్ డౌన్ అయింది. ఎర్రర్ మేసేజ్ వచ్చింది. డౌన్‌డిటెక్టర్ ప్రకారం, 94 శాతం మంది వినియోగదారులు ట్విట్టర్ వెబ్‌తో సమస్యలను నివేదించారు. 6శాతం మంది మొబైల్ యాప్‌తో కొన్ని సమస్యలను ఎదుర్కొన్నారు. సమస్యను గుర్తించిన వెంటనే ట్విట్టర్ దాన్ని పరిష్కరించింది. అయితే ట్విట్టర్ సాంకేతిక సమస్యకు కారణాలు తెలియాల్సి ఉంది. ఇటీవల వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్ సేవలకు కూడా ఇలానే అంతరాయం ఏర్పడడంతో వినియోగదారులు ఇబ్బందిపడ్డారు. ఇక టెస్లా సిఇఒ ఎలాన్‌మస్క్ ట్విట్టర్‌ను కొనుగోలు చేసిన తర్వాత ఆ సంస్థలో కీలక మార్పులు జరుగుతున్నాయి. ఇప్పుడు ట్విట్టర్ సేవలకు అంతరాయం ఏర్పడడం చర్చనీయాంశమైంది. ఇప్పటికే కీలక అధికారులను తొలగించిన మస్క్, ఇంకో 3700 మంది సిబ్బందిని తొలగిస్తారన్న వార్తలు వస్తున్నాయి. ఉద్యోగుల తొలగింపుతో పాటు, వర్క్ ఫ్రమ్ హోమ్ విధానాన్ని పూర్తిగా ఎత్తివేసే పనిలో ఉన్నట్లు తెలుస్తోంది.




# మేదాంతా ఐపిఒ అదుర్స్

**ముంబై, నవంబరు 4:** మేదాంతా బ్రాండ్‌తో ఆసుపత్రులను నడుపుతున్న గ్లోబల్ హెల్త్ కంపెనీ భారత్ స్టాక్ మార్కెట్లోకి ఐపిఒ ద్వారా ఎంట్రీ ఇచ్చింది. దీనికి ఇన్వెస్టర్ల నుంచి భారీగాస్పందన లభిస్తోంది. మొదటి రోజే షేర్ల కోసం పెట్టుబడిదారులు ఎక్కువగా ఆసక్తి చూపారు. ఇష్యూ మొదటిరోజే ఈ ఆసుపత్రి చైన్ ఐపిఒ షేర్లు ఏకంగా 26శాతం ఓవర్‌సబ్‌స్క్రిప్షన్‌తో మంచి స్పందనను అందుకుంది. ఈ ఇష్యూ ఇన్వెస్టర్ల కోసం ఈ నెల 7 వరకు తెరచి ఉంటుంది. తాజాగా ఇష్యూ ద్వారా కంపెనీ 500 కోట్ల రూపాయలను సమీకరిస్తోంది. 5,07,61,000 ఈక్విటీ షేర్లు విక్రయానికి ఆఫర్ చేయబడుతోంది.




మేదాంతా ఐపిఒ షేర్ ధర రూ.319-336గా నిర్ణయించబడింది. యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి రూ.662 కోట్లు సమీకరించినట్లు కంపెనీ తెలిపింది. ఐపిఒ ద్వారా కంపెనీ మొత్తం రూ.2,206 కోట్లను ఆర్జిస్తుందని తెలుస్తోంది. అయితే దీని ద్వారా వచ్చేఆదాయాన్ని కంపెనీ రుణాల చెల్లింపుల కోసం వినియోగించనున్నట్లు తెలుస్తోంది.

## భారత్‌లోనే మరిన్ని ఐఫోన్‌ల తయారీ

**బెంగళూరు, నవంబరు 4:** భారత్‌లో ఐఫోన్-14 తయారీని మరో కంపెనీ కూడా చేపట్టింది. తైవాన్‌కు చెందిన పెగాట్రాన్‌కు కూడా తాజాగా ఆపిల్ ఈ కాంట్రాక్టును అప్పగించింది. ఫాక్స్‌కాన్ కంపెనీ తమ అనుబంధ సంస్థ ఆధ్వర్యంలో ఇప్పటికే చెన్నైలోని యూనిట్‌లో ఐఫోన్-14ను అసెంబుల్ చేస్తున్న విషయం విదితమే. ప్రపంచంలోనే అతిపెద్ద ఐఫోన్ తయారీ కేంద్రం చైనాలో ఉంది. దీన్ని ఫాక్స్‌కాన్ నిర్వహిస్తోంది. అయితే కరోనా కట్టడి నిమిత్తం అక్కడి ప్రభుత్వం ఈ యూనిట్ చుట్టూ కఠిన ఆంక్షలు విధించింది. దీంతో ఐఫోన్ల సరఫరాలో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఇది ప్రపంచవ్యాప్తంగా ఐఫోన్ విక్రయాలపై ప్రభావం చూపే అవకాశం ఉందని ఆపిల్ ఆందోళన చెందుతోంది. గతంలోనూ చైనాలో లాక్‌డౌన్ల వల్ల ఐఫోన్ సరఫరాలో ఇబ్బందులు తలెత్తిన ఘటనలు ఉన్నాయి. మరోవైపు ఇప్పటికే అమెరికా-చైనా మధ్య నెలకొన్న వాణిజ్య యుద్ధమూ ఆపిల్‌కు ఇబ్బందికర పరిణామాల్ని తెచ్చిపెట్టింది. దీంతో ఆపిల్ తమ తయారీని ఇతర దేశాలకూ మళ్లించే యోచనలో ఉంది. అందులో భాగంగా భారత్‌లో తయారీని పెంచింది. తాజా లాక్‌డౌన్‌తో దాన్ని మరింత విస్తృతం చేసింది.



## కర్ణాటకతో ఎబిసి క్లీన్‌టెక్ ఒప్పందం

**ముంబై, నవంబరు 4:** దేశంలో సుప్రసిద్ధ పునరుత్పాదక విద్యుత్ సంస్థలలో ఒకటైన యాక్సిస్ ఎనర్జీ గ్రూప్‌లో భాగమైన ఎబిసి క్లీన్‌టెక్ ప్రైవేట్ లిమిటెడ్ శుక్రవారం తాము కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వంతో ఓ అవగాహన ఒప్పందం చేసుకున్నామని వెల్లడించింది. ఇన్వెస్ట్ కర్ణాటక 2022లో భాగంగా చేసుకున్న ఈ ఎంఒయులో భాగంగా సంవత్సరానికి 0.2 మిలియన్ టన్నుల హైడ్రోజన్ ఉత్పత్తి కేంద్రంతో పాటుగా 5 గిగావాట్ పునరుత్పాదక విద్యుత్ ప్రాజెక్టులతో మిళితమై సంవత్సరానికి ఒక మిలియన్ టన్నుల గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తి చేయబోతున్న ప్రాజెక్ట్ నిర్మాణం కోసం దాదాపు 50వేల కోట్ల రూపాయలను పెట్టుబడి పెట్టనున్నట్లు తెలిపింది. ఈ తయారీ కేంద్రాల ద్వారా రాబోయే పదేళ్లలో 5వేల మందికి ఉపాధి లభించనుంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.